రెడ్డి సామాజిక, చారిత్రక కథనాల సమాహారం

# రెడ్డి జాగృతి

అక్షరంగా మొలకెత్తిన ప్రతీ సిరాచుక్క ఒక కరవాలం

సంపుటి : 05 సంచిక : 06 డిసెంబర్ - 2021 పేజీలు : 68





## KOLANU VENKATESHWAR REDDY

**Honorable President**

**REDDY JAGRUTHI**

RBN Founder



## BUTTEMGARI MADHAVA REDDY

**Founder President**

**REDDY JAGRUTHI**

Contact : 9533099999

## REDDY JAGRUTHI FOUNDER MEMBERS



**KOTTAM MADHUSUDHAN REDDY**
Contact : 9000465027



**AKULA THIRUMAL REDDY**
Contact : 9000619911



**YEDLA UPPAL REDDY**
Contact : 9640663366



**YEDDANDI MADHUSUDHAN REDDY**
Contact : 9603059594



**NEERUDU DAYAKAR REDDY**
Contact :9494549806



**VENNAM RAJITHA REDDY**
Karimnagar - Mahila Inhcarge



**KOTHA VIDHYA REDDY**
Contact : 9121865877



**KANDADI RAJI REDDY**
Contact : 9052011115



**MENDU SRIKANTH REDDY**
Contact : 9490906777



**KETHI REDDY SATHISH REDDY**
Contact : 7799855055

## REDDY JAGRUTHI DISTRICT INCHARGE



**RAGURAM SHIVANADH REDDY**
YOUTH WING PRESIDENT
Contact : 8897355599



**MEKA SOMI REDDY**
YADADRI- BHUVANAGIRI DISTRICT ICHARGE
Contact : 8008935749



**PAKALA GOVARDHAN REDDY**
PEDDAPALLI IN CHARGE
Contact : 9550258666



**PUSULURU SUDHAKAR REDDY**
JOGULAMBA- GADWAL DISTRICT INCHARGE
Contact : 7997179133



**RAVULA RAM REDDY**
JANGAON INCHARGE
Contact : 9908658099



**SURAKANTI NARSI REDDY**
SURYAPET INCHARGE
Contact : 7013663381



**SARASAANI SURENDER REDDY**
MAHABUBABAD INCHARGE
Contact : 8309495781



**GADE SAIDI REDDY**
NALOGNDA DISTRICT INCHARGE
Contact : 8008299187



**KUKUTAM VASANTH REDDY**
SANGAREDDY DISTRICT INCHARGE
Contact : 9618247111



**NAREDDY NARASIMHA REDDY**
KHAMMAM DISTRICT INCHARGE

# రెడ్డి జాగృతి

రెడ్ల ఆత్మగౌరవ పత్రిక

సంపుటి : 05 సంచిక : 06 డిసెంబర్ - 2021



**గౌరవ సంపాదకులు**

బుట్టెంగారి మాధవ రెడ్డి

సెల్ : 95330 99999

**సంపాదకులు**

గుర్రం పాపి రెడ్డి

**ఎడిటోరియల్ బోర్డ్**

కొట్టం మధుసూదన్ రెడ్డి

సెల్ : 90004 65027

ఆకుల తిరుమల్ రెడ్డి

సెల్ : 90006 19911

నిరుడు దయాకర్ రెడ్డి

సెల్ : 94945 49806


## రెడ్డి బంధువులకు విన్నపం

మన రెడ్ల అభివృద్ధికి దోహదమయ్యే ప్రతి అంశాన్ని సృజిస్తూ...మీ ఇంట అడుగుపెట్టిన రెడ్డి జాగృతి మానస పుత్రిక మన రెడ్డి జాగృతి. మీకు చేరువ అవుతున్న రెడ్డి తేజం పత్రిక చందాదారులుగా చేరండి. చేర్పించండి. రెడ్ల ఐఖ్యతను చాటుకుందాం.

1 సంవత్సరం - రూ. 400/-

3 సంవత్సరాలు - రూ. 1000/-

**మరింత సమాచారం కోసం సంప్రదించండి.**

ఫోన్ : 9533099999 వాట్సాప్ : 9290906777

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు :

**REDDY JAGRUTHI SEVA SANGAM**

A/C No : 0439104000126090,

IFSC Code : IBKL0000439


Printed, Published & Owned By : **SWAPNA**

Printed at GRR Printers, Plot No.267, Near Community Hall, Huda Sai Nagar - Vanastalipuram, Rangareddy Dist-70.

TS Published at H.No.4-57, Torror -Village, Abdullapurmet (Mandal), Hayath Nagar, Rangareddy ( Dist.) -501511.


## విషయసూచిక


1. సంపాదకీయ వ్యాసం 04
2. తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం 05
3. మల్లెమాల సుందర రామి రెడ్డి 07
4. .జిట్టా బాలకృష్ణా రెడ్డి (కవర్‌పేజీ కథనం) 08
5. కట్టా - మీతా శేఖర్ రెడ్డి జన్మదినోత్సవం 09
6. యువ తెలంగాణ రాణి రుద్రమ రెడ్డి 11
7. మన రెడ్ల చరిత్ర 12
8. దీనజన బతుకుల్లో ఆశాకిరణం - బద్దం ఎల్లా రెడ్డి 17
9. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి 21
10. సోషల్ మీడియా మార్కెటింగ్ గైడ్ సిరిస్ 24
11. ఎమ్మెల్సీ విజయరథ సారథులు 26
12. కవి రచయిత, నటుడు చల్లా 23
13. జగన్మోహనుడికి జన్మదిన శుభాయాంక్షలు 39
14. కొండవీడు కోట అభివృద్ధి 48
15. ఈ సమస్యలే నన్ను చదివించాయ్ 50
16. సాయుధ పోరాటంలో రెడ్లు 53
17. ఈ సమస్యలే చదివించాయ్ 50
18. కోవిడ్ - ఒమిక్రాన్ వేరియంట్ 59
19. రెడ్ల పాలనలో దోమల కొండ సంస్థానం 62


....ఇంకా మరెన్నో...కథనాలు


Send your Emails to Us

**E-mail : reddyjagruthieditor2021@gmail.com**



డిటిపి, సబ్ ఎడిటింగ్

నల్లా సాయి రెడ్డి

Contact No : 9160205677

# ప్రశ్నించడం అంటే ఇది...తూ...మీ బతుకులు చెడ...!

గంటలు గంటలు ఉపన్యాసాలు...మీకు ఏ అన్యాయం జరగనీయం...మీవైపు ప్రశ్నించడానికి మేమున్నాం...ప్రతి ఇంటికి వస్తారు..మూతి.. ము– అయినా సరే...తుడిచిపోవడానికి సిద్దంగా ఉంటారు ముఖంపైన ప్లాస్టిక్ నవ్వులు పులుముకొని...ఇదంతా మీకు ఓటేసేవరకే అని మాకు తెలుసు...ఒక్కసారి ఓటేసాక బొడిమల్లన్న అవుతామని తెలుసి కూడా మీ మాయమాటలకు మొగ్గిపోతాము...మీ ముందు బఫూన్లమై తిరుగుతుంటాం...

గంటలు గంటల ఉపన్యాసాలు, పేజీలు పేజీలు డైలాగులు, వ్యవస్థను మేమే ఉద్ధరిస్తామనే ఊదరగొట్టే ఉపన్యాసాలు...రంగు రంగుల పార్టీ మ్యానిఫెస్టోలు... చూసి మెరుపు కలలు కంటూనే ఉంటాం.. ఆ కల చెదిరే లోపు మత్తులోనే, పచ్చనోట్ల మధ్యలోనో మా భావజాలాన్ని చుట్టచుట్టేసి... పార్టీ జండాలు ఎత్తి తిరుగుతాం...సిగ్గు శరం లేకుండా...మళ్లీ ఎన్నికల వరకు మమ్ముల్ని కన్నెత్తి చూడరు... పార్టీ మ్యానిఫెస్టోలు మీ వెబ్‌సైట్లలో మాయం అవుతాయి..మమ్ముల్ని చూసినప్పుడల్లా...మీ మాటలు నమ్మే ఎర్రి గొర్రెల్ల కనిపిస్తామేమో... నోరుపారేసుకునే నాయకులకు..

ప్రశ్నించడానికే పార్టీ అని సినిమా డైలాగులు దంజిన సదరు నాయకుడు... రహస్యంగా ప్రశ్నించాడేమో... మూసుక్కుర్చున్నాడు..అదికారపక్షం, ప్రతిపక్షం కాదు..వాళ్ళంతా మిత్రపక్షమే...ప్రశ్నించడం అంటే ఏంటో తెలుసా... ప్రశ్నించడం అంటే ఇదీ........!

ఒక పార్లమెంట్ సభ్యుడు ఆల్ పార్టీస్ మీటింగ్ జరుగుతుండగా ఇలా బట్టలిప్పి, ఒంటిమీద కట్ డ్రాయర్ తో ప్రధానిని తలంటేశాడు!

''నన్ను నగ్నంగా చూడడానికి నువ్వు సిగ్గుపడొచ్చు! కానీ, రిజర్వేషన్స్ వల్ల ప్రతిభా వంతులకు ఉద్యోగాలు లేక దేశం పురోగతి సాదించలేక పోతే రాబోవు రోజులల్లో అందరి పరిస్థితే ఇలాగె అవుతుంది అని ప్రధానిని కడిగి విడిచి పెట్టాడు!

అది కమిట్మెంట్ అంటే! తనపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ప్రధాన సమస్యను దేశం మొత్తం దృష్టికి తెచ్చేందుకు తనవ్యక్తిగతమానాభిమానాలను కూడా త్యాగం చేసాడు!


మన భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన నుండి ఇప్పటివరకు ఏ ఒక్కరు కూడా అగ్రవర్ణ పేదల తరఫున ఇప్పటి వరకు ఇలాంటి నిరసన ఏ ఒక్కరు కూడా తిరుప లేరు పనికిమాలిన వెధవలు పార్లమెంట్ కు వెళ్తారు.



# తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం – కొండా వెంకట రెడ్డి

**కొండా వెంకట రంగారెడ్డి డిసెంబరు 12, 1890 స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తొలితరం రాజకీయ నాయకుడు. ఇతని పేరు మీదుగానే రంగారెడ్డి జిల్లాకు ఆ పేరు వచ్చింది. 1959 నుండి 1962 వరకు దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈయన ఉప ముఖ్యమంత్రిగా పనిచేశాడు. రంగారెడ్డి, నీలం సంజీవరెడ్డి మంత్రివర్గములో కూడా మంత్రి పదవి నిర్వహించాడు.**

రంగారెడ్డి ప్రస్తుత రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రం లోని మొయినాబాదు మండలం, పెద్దమంగళారం గ్రామంలో 1890, డిసెంబరు 12 న జన్మించాడు.



రంగారెడ్డి ఆంధ్రమహాసభ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని మహబూబ్ నగర్ జిల్లా షాద్‌నగర్లో జరిగిన ఐదవ ఆంధ్రమహాసభకు అధ్యక్షత వహించాడు. ఈయన నిజాం శాసనసభలో, హైదరాబాదు రాష్ట్ర శాసనసభలోనూ, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ప్రాతినిధ్యం వహించాడు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన మర్రి చెన్నారెడ్డి ఈయన మేనల్లుడు.

కేవీ రంగారెడ్డి పూర్తి పేరు కొండా వెంకట రంగారెడ్డి. ఇతను రంగారెడ్డి జిల్లా చేవెళ్ల తాలుకాలోని పెద్ద మంగళారంలో 1890 డిసెంబరు 12న కొండా చెన్నారెడ్డి, బుచ్చమ్మ దంపతులకు జన్మించారు.

ఉన్నత విద్యను అభ్యసించారు. కేవీ రంగారెడ్డి మనస్సు ఎప్పుడూ అనాధరణకు గురైన స్త్రీల దుర్గతిపైన, దళితుల, పేదల ఆర్థిక దుస్థితిపైన ఉండేది. దీన్ని ఎలాగైనా రూపుమాపాలని అనుకునేవారు.

స్త్రీ తన భర్త చనిపోగానే ఎలాంటి ఆస్తి లేకుండా నిరాధరణకు గురయ్యేది. అలాగే నిమ్న జాతుల వారు కూడా నిరాధరణకు గురయ్యేవారు. జాగీరుదారులకు, పేద రైతులక మధ్య వివాదాలు వచ్చినపుడు పేదల పక్షాన నిలిచేవారు. పేదల పక్షాన ఉచితంగా వాదించేవారు. నిజాం వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా పోరాడి జైలుకు కూడా వెళ్లాడు. చాలా వరకు పేదలకు ఉచితంగా పనులు చేసి పెట్టేవారు.

విద్యార్థి దశలో తాను ఎదుర్కొన్న కష్టాలను పేద విద్యార్థులెవరూ ఎదుర్కొనకూడదనే ఉద్దేశంతో రెడ్డి హాస్టల్ కట్టించారు. బాలుర పాఠశాల, ఆంధ్రసరస్వతి, బాలికల పాఠశాల, రెడ్డి బాలికల హాస్టల్, ఆంధ్ర విద్యాలయం మొదలైన వాటిని కట్టించారు.

హైదరాబాద్‌లో అనేక సాంఘిక, సాంస్కృతిక సేవాసంస్థల ఆవిర్భావంలో ప్రధాన పాత్ర పోషించారు. 1940 వరకు జిల్లా కోర్టు, హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. 1943లో జరిగిన ఏడవ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు. అంతేకాదు సాహిత్యాభివృద్ధి కోసం1943లో ఆవిర్భవించిన ఆంధ్ర సారస్వత పరిషత్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు.

శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయం, శ్రీవేమన భాషా నిలయం స్థాపనకు తోడ్పడ్డారు. హింధీ ప్రచార సభకు, గోలకొండ పత్రికకు, రయ్యత్ పత్రికకు చేయూత నందించారు. నిజాం సంస్థానం భారత్‌లో విలీనం అయిన తర్వాత బూర్గుల మంత్రి వర్గంలో రెవెన్యూ, ఎక్సైజ్, కస్టమ్స్ తదితర శాఖలను నిర్వహించారు.

నాటి ముఖ్యమంత్రి బూర్గులను ఏ కారణం లేకుండానే ముఖ్యమంత్రిగా రాజీనామా చేయాలని కోరినపుడు ఆ నిర్ణయాన్ని కేవీ తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాకుండా మేం మళ్లీ బూర్గులనే సీఎంగా ఎన్నుకుంటే మేరేం చేస్తారని నిలదీసిన ధీరుడు.

1956లో ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత కూడా నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గంలో హెూం శాఖ, రెవెన్యూ శాఖలను నిర్వహించారు. 1960లో నీలం సంజీవ రెడ్డి అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా వెళ్లగా ఇక్కడ ముఖ్యమంత్రి పదవిని దామోదరం సంజీవయ్యను వరించింది. ఆయన కాలంలో రంగారెడ్డి ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు.

1936లో ఆయన శాసనసభకు ఎన్నిక కావడంతో ప్రజలకు సేవ చేసే అవకాశం కలిగింది. సభలో 24 శాసనాలను, కొన్ని సవరణలు ప్రవేశపెట్టారు.

అందులో స్త్రీలకు వారసత్వపు హక్కు కలిగజేయడం, వర్ణాంతర వివాహం చేసుకుంటే వారి సంతానం సక్రమ సంతానమని నిరూపణ, బాల్య వివాహ వ్యవస్థ నిర్మూలన, అస్పృశ్యతా నివారణ, జాగీర్ల రద్దు, ఉద్యోగాల నియామకానికి పబ్లిక్ సర్వీసు కమిషన్ ఏర్పాటును తన రెండేళ్ల పదవి కాలంలో చేయగలిగారు.

తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం ఆయన. ఏనాడు ఏ విషయంలోనూ రాజీపడని మనస్తత్వం కొండాది. తెలంగాణ కోసం నెహ్రూతో సైతం ఢీకొనడానికి వెనుకాడలేదు.

పదవీ త్యాగానికి వెన్ను చూపలేదు. చేయాలనుకున్నది ఎన్ని అడ్డకుంలేదురైనా చేశేవాడు. సంస్థానంలో మహారాష్ట్రులకు వ్యతిరేకంగా కాంగ్రెస్‌ను పెట్టినా, తెలంగాణ ప్రాంతం నుంచే ముఖ్యమంత్రిని ఎంపిక చేసియించినా, విశాలాంధ్రకు వ్యతిరేకత వ్యక్తం చేసినా అన్ని సదరు అదరక బెదరక చేసేవారు.

1950లోనే ఆయన తెలంగాణ వాదం వినిపించారు. నిజాం పాలన, ఆ తర్వాత మిలిటరీ గవర్నర్ పాలన, వెల్లోడి పాలనలో మహారాష్ట్రులదే పైచేయి ఉండటాన్ని ఆయన నిరసించారు. దీన్ని నిరసిస్తూ హైదరాబాద్‌లో ఒక బహిరంగ సభ కూడా పెట్టారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బూర్గులను నిలిపి గెలిపించింది కూడా ఈయనే.

1970, జూలై 24 న రంగారెడ్డి మరణించాడు. ఈయన స్మృత్యర్థం 1978, ఆగస్టు 15న హైదరాబాదు జిల్లాను విభజించి నూతనంగా ఏర్పడిన జిల్లాకు రంగారెడ్డి జిల్లా అని పేరుపెట్టారు.

కేవీ రంగారెడ్డి పూర్తి పేరు కొండా వెంకట రంగారెడ్డి. ఈయన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల తాలుకాలోని పెద్ద మంగళారంలో 1890 డిసెంబర్ 12న కొండా చెన్నారెడ్డి, బుచ్చమ్మ దంపతులకు జన్మించారు. ఉన్నత విద్యను అభ్యసించారు.

కేవీ రంగారెడ్డి మనస్సు ఎప్పుడూ అనాధరణకు గురైన స్త్రీల దుర్గతిపైన, దళితుల, పేదల ఆర్థిక దుస్థితిపైన ఉండేది. దీన్ని ఎలాగైనా రూపుమాపాలని అనుకునేవారు. స్త్రీ తన భర్త చనిపోగానే ఎలాంటి ఆస్తి లేకుండా నిరాధరణకు గురయ్యేది. అలాగే నిమ్న జాతుల వారు కూడా నిరాధరణకు గురయ్యేవారు. జాగీరుదారులకు, పేద రైతులక మధ్య వివాదాలు వచ్చినపుడు పేదల పక్షాన నిలిచేవారు. పేదల పక్షాన ఉచితంగా వాదించేవారు. ❇

కవి, రచయిత, నిర్మాత

# మల్లెమాల సుందర రామి రెడ్డి గారి స్మృతికి నివాళి

మల్లెమాల అనే పేరు... ఇప్పుడు వినగానే చాలామందికి జబర్దస్త్ ప్రోగ్రాం గుర్తుకు రావచ్చు. అయితే ఇది ఎవరి పేరో తెలుసా మీకు! మల్లెమాల ప్రముఖ తెలుగు రచయిత మరియు సినీ నిర్మాత. ఎంఎస్ రెడ్డి పూర్తి పేరు మల్లెమాల సుందర రామిరెడ్డి . ఆయన ఇంటిపేరు 'మల్లెమాల'ను కలం పేరుగా మార్చుకొని దాదాపు 5,000 వేలకు పైగా కవితలు, సినీ గేయాలు రచించి "సహజ కవి"గా ప్రశంసలందుకున్నారు.

మల్లెమాల (ఆగష్టు 15, 1924 – డిసెంబర్ 11, 2011) తెలుగు రచయిత, సినీ నిర్మాత. ఎంఎస్ రెడ్డి పూర్తి పేరు మల్లెమాల సుందర రామిరెడ్డి .

జీవిత విశేషాలు :

1924, ఆగస్టు 15 న నెల్లూరు జిల్లా వెంకటగిరి మండలం అలిమిలి లో ఆయన జన్మించారు. మద్రాసులో మొదట ఫోటో స్టుడియో తో వీరి జీవితాన్ని ప్రారంభించారు. ఈయన చెన్నై లో సినిమా థియేటర్ నిర్మించిన తొలి తెలుగు సినీ నిర్మాత.

నిర్మాతగా ఆయన తొలి చిత్రం భార్య. శ్రీకృష్ణ విజయం, కోడెనాగు, ఏకలవ్య, పల్నాటి సింహం, అమ్మోరు, ముత్యాల పల్లకి, అంజి, తలంబ్రాలు, అంకుశం, ఆహుతి, అరుంధతి లాంటి చిత్రాలు నిర్మాతగా ఎంఎస్ రెడ్డికి మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. మొత్తం బాలలతో తీసిన రామాయణం సినిమా జూనియర్



ఎన్టీఆర్‌ను బాల నటుడిగా తెరమీదకు తీసుకుని వచ్చింది. అంకుశం చిత్రంలో ఆయన ముఖ్యమంత్రిగా నటించాడు.

వీరు స్థాపించిన శబ్దాలయ థియేటర్స్ సినీ డబ్బింబ్, రికార్డింగ్ లో అత్యున్నత సాంకేతిక విలువలు కలిగినదిగా సినీ వర్గాలు చెబుతారు.

ఒక కవిగా రచించిన గొప్ప పద్యం

రసపిపాస లేని రాలుగాయల మధ్య
చెప్పు కవిత యెంత గొప్పదయిన
కోళ్ల సంతలోన కోహినూరు వజ్రమే,
మహిత వినయ శీల మల్లెమాల.

మరణం :

హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని ఆయన స్వగృహంలో 2011, డిసెంబర్ 11 న కన్నుమూశారు. ఆయన తనయుడు శ్యామ్ ప్రసాద్ రెడ్డి కూడా చిత్రనిర్మాత.

రచనలు :

వీరు రచించిన 'మల్లెమాల రామాయణం' ఒక విశిష్టమైన స్థాయిలో నిలిపింది. వీరు రచించిన స్వీయచరిత్ర "ఇది నా కథ" ఎందరో సినీ ప్రముఖులని విమర్శించిన నిర్మొహమాటపు రచనగా పేర్కొనవచ్చును.

అవార్డులు :

1998 : భారత జాతీయ చలనచిత్ర పురస్కారాలు – రామాయణం.

2005 : రఘుపతి వెంకయ్య పురస్కారం

కవర్ పేజీ కథనం

# యువ తెలంగాణ రథసారథి

# జిట్టా బాలకృష్ణా రెడ్డి

**జిట్టా బాలకృష్ణ రెడ్డి భువనగిరి నియోజకవర్గ ప్రజలకు పరిచయం అక్కరలేని పేరు. ప్రత్యేక తెలంగాణా ఉద్యమం జోరుగా ఉన్న రోజుల్లో యువతలో స్ఫూర్తి నింపారు. ఉద్యమమే ఊపిరిగా ప్రాణాలకు తెగించి పోరాటం చేశారు. లాఠీ దెబ్బలు, నిరాహార దీక్షలు, జైలు శిక్షలు ఇలా ఎన్నిటినో ఎదుర్కొన్నారు. ఎదురొడ్డి నిలిచారు.**

తెలంగాణ సాధనకోసం అలుపెరుగని పోరాటం చేసి ప్రజల కల సహకారం కావడంలో తన వంతు పాత్ర పోషించారు. రాష్ట్రం సిద్ధించిన తర్వాత కూడా ప్రజలతో మమేకం కావాలని, ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చి నవ తెలంగాణా నిర్మాణంలో పాలు పంచుకోవాలని భావించారు. చిట్టా బాలకృష్ణ రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలకు రావడం ద్వారా తెలంగాణా అభివృద్ధిలో భాగం కావాలనుకున్నారు.

ఆలోచనతోనే రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. 2009 లోనే టీఆరెస్ తరుపున భువనగిరి ఎమ్మెల్యే గా పోటీ చేయాలనుకున్నారు. జిట్టా బాలకృష్ణ రెడ్డి కానీ పొత్తులో భాగంగా సీటు తెలుగుదేశం పార్టీ కి కేటాయించాల్సి వచ్చింది. కానీ ఉద్యమ సమయంలో తనకు దక్కిన ప్రజాదరణ టీఆరెస్ పార్టీ . నియోజకవర్గంలో స్థాపించి పెంచి పోషించిన వ్యక్తిగా నియోజకవర్గ ప్రజలతో ఉన్న సత్సంబంధాలు ఆయనను ఎన్నికల బరిలో నిలిచే లా చేశాయి.

తన అనుచర వర్గం సూచనల మేరకు ఇండిపెండెంట్ గా ఎన్నికల బరిలో దిగారు. నియోజకవర్గ స్థాయిలో ఆయనకు ఉన్న ప్రాధాన్యత పట్టుతో విజయం సాధించ గలరు అని విశ్వసించారు. కానీ ఎన్నికల గుర్తు కన్ఫ్యూజ్ వల్ల తనకు పడాల్సిన ఓట్లు ఎంపీ అభ్యర్థికి పడడంతో కొద్ది తేడాతో గెలుపు దూరం అయింది. చాలా స్వల్ప ఓట్లతో చిట్టా విజయానికి దూరం కావాల్సి వచ్చింది. కానీ ఎన్నికల ఫలితంతో ఆయన నిరుత్సాహ పడలేదు సరికదా రెట్టించిన ఉత్సాహంతో పని చేశారు.

ప్రజలకు మరింత చేరువ అయ్యారు. అంతెందుకు జనం కూడా ప్రేమ గాయని పలకరిస్తూ మా ఓట్లు మీకే వేశాం. మీరే మా ఎమ్మెల్యే అని అంటారు దటీజ్ చిట్టా బాలకృష్ణ ఉద్యమంలో భాగమై ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న జిట్టా బాలకృష్ణ రెడ్డి ఫలితాలతో సంబంధం లేకుండా రాజకీయాల్లో కొనసాగాలని నిర్ణయించుకున్న రు.

నియోజకవర్గ ప్రజల్లో ఆయనకు మంచి ప్రాధాన్యత ఫోన్ తో పాటు అప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఆయన యువ తెలంగాణ జేసీ పేరుతో ఎన్నో సభలు

(తరువాత 29వ పేజీలో...)

# "కట్టా" – మీరా "శేఖర్ రెడ్డి" జన్మదినోత్సవం

కట్టా శేఖర్ రెడ్డి జర్నలిస్ట్, రచయిత, నమస్తే తెలంగాణ పత్రిక ఎడిటర్. కట్టా శేఖర్ రెడ్డి అంతకు ముందు ఉదయం, ఆంధ్రజ్యోతి, వార్త పత్రికల్లో పని చేశాడు. ఆయన మహా టివి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ గా కూడా పని చేశాడు.

నమస్తే తెలంగాణ పత్రికలో 2010 లో చేరి, 2014 నుంచి పత్రిక సంపాదకులుగా పని చేస్తున్నాడు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నాడు. కట్టా-మీరా రచనల ద్వారా ఎన్నో వ్యాసాలను రాశాడు. 10 ఫిబ్రవరి 2020న రాష్ట్ర సమాచారహక్కు చట్టం కమిషనర్ గా నియమితులయ్యాడు.



## జననం

కట్టా శేఖర్‌రెడ్డి నల్లగొండ జిల్లా, మాడుగులపల్లి మండలంలోని మర్రిగూడెం గ్రామంలో కట్టా మల్లారెడ్డి, జానకమ్మ దంపతులకు 1961 డిసెంబర్ 5న జన్మించాడు.

## విద్యాభ్యాసం

కట్టా శేఖర్‌రెడ్డి మాడ్గులపల్లిలోనే పదోతరగతి వరకు చదువుకున్నాడు. నల్లగొండలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్, ఎన్జీ కాలేజీలో డిగ్రీ, నాగార్జునసాగర్‌లోని ప్రభుత్వ కాలేజీలో బీఈడీ పూర్తి చేశాడు.

తిరుపతి శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీలో తత్వశాస్త్రంలో ఎంఏ, లెనినిస్ట్ విద్యా తాత్వికతపై ఎంఫిల్ పూర్తిచేశాడు. 1985లో శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ హ్యూమానిటీస్ కాలేజీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా, సెనేట్ సభ్యుడిగా పని చేసాడు.

## వృత్తి జీవితం

1987లో ఉదయం దినపత్రికలో సబ్ ఎడిటర్‌గా ఆయన జర్నలిస్టుగా ప్రస్థానం మొదలు పెట్టాడు. 1989లో ఆంధ్రజ్యోతి పత్రికలో చేరి పదేండ్లకుపైగా వివిధ హోదాల్లో పని చేసాడు. అనంతరం రీడిఫ్.కామ్, వార్త పత్రికల్లో పనిచేసాడు.

2002లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వెలుగు ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్‌గా విధులు నిర్వహించాడు .

2002 అక్టోబరు 15న ఆంధ్రజ్యోతి పునఃప్రారంభం అయిన తరువాత ఆంధ్రజ్యోతి జర్నలిజం కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆరేండ్లపాటు పనిచేశాడు.

అనంతరం రెండేండ్ల పాటు మహాటీవీలో ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వహించాడు. 2010లో నమస్తే తెలంగాణ దినపత్రిక లో వ్యవస్థాపక సీఈవోగా వ్యవహరించాడు. 2014 నుంచి నమస్తే తెలంగాణ ఎడిటర్‌గా కొనసాగుతూ 2020లో స్వచ్ఛంద పదవి విరమణ చేశాడు.

అనంతరం ఆయనను 10 ఫిబ్రవరి 2020న తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. 25 ఫిబ్రవరి 2020 న ఆర్టీఐ కమిషనర్‌గా భాధ్యతలు చేపట్టాడు.

రాజకీయాల కోసం, అధికారం కోసం అవసరమైతే నాయకులు దేశభక్తులుగా మారుతారని ఎక్కడో ఒక నానుడి చదివినట్లు గుర్తు. చాలా సందర్భాల్లో ఇది రుజువవుతూ ఉంటుంది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ఇప్పుడు ఇటువంటి ఒరవడి ఒకటి నడుస్తూ ఉన్నది. నిన్నమొన్నటి ఎన్నికల్లో ప్రజలతో తిరస్కరించబడిన నాయకులు, పార్టీలు దేశభక్తి జెండా కప్పుకోవడానికి పడుతున్న తాపత్రయం చూస్తుం టే, వారి దేశభక్తి గీతాలు వింటుం టే ఆశ్చర్యం కలుగుతున్నది.

రెండు రోజుల కిందట శ్రీనివాస్ అనే మిత్రుడు ఒక మెయిలు పంపా రు. రాజకీయాల్లో చాపకింద నీరులా వేగంగా జరుగుతున్న మార్పులను గమనిస్తున్నారా? తెలంగాణకు ముంచుకొస్తున్న ప్రమాదం అర్థమవుతున్నదా? అన్నది ఆ మెయిలు సారాంశం.

మనం గెలువలేకపోతే, గెలిచిన పార్టీలు మనవి కావాలి. ఎక్కడైనా మనమే ఉండాలి. ఏ పార్టీ అయినా మనదే కావాలి. మనకు పార్టీలు, జెండాలు ముఖ్యం కానేకాదు. మన ప్రయోజనాలు ముఖ్యం. మన ఆధిపత్యం కాపాడుకోవడం చాలా అవసరం.

మనలను మనం రక్షించుకోవడం ఇంకా ఎక్కువ అవసరం. బీజేపీలో చేరండి. కాంగ్రెస్‌లో చేరండి. ఎక్కడ ఉన్నా మనదే పైచేయిగా ఉండాలి అన్నట్టుగా చంద్రబాబు నాయుడు ఆడుతున్న నాటకం గుర్తించారా అని ఆ మిత్రుడు ప్రశ్నించారు.

ఈ కోణం అందరూ గమనిస్తున్న దే. అసెంబ్లీ ఎన్నికలకు ముం దు కాంగ్రెస్‌ను, యూపీఏను కబ్జా చేసి తెలంగాణపై పెత్త నం చేయాలని సర్వశక్తులూ ఒడ్డిన చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్‌లో ఓడిపోయిన తర్వాత ఆడుతున్న కొత్త రాజకీయ చదరంగం అత్యంత ప్రమాదకరమైందని ఆ మిత్రుడు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ మిత్రుని ఆందోళన నిజమే. ఎన్నికలు పూర్తయిన వెంటనే చంద్రబాబు తనకు అత్యంత సన్నిహితులు, తన రాజకీయ వ్యాపారానికి పెట్టుబడిదారులూ అనదగిన ప్రముఖ నాయకులను బీజేపీలోకి సాగనంపారు.

అప్పటిదాకా బీజేపీని ఆంధ్రకు బద్ధ శత్రువుగా చిత్రీకరించిన చంద్రబాబు, ఆయన మనుషులు అకస్మాత్తుగా బీజేపీకి బంధువులుగా మారిపోయారు. అందరూ చంద్రబాబుకు చెప్పే చేరుతున్నారు.

కొందరు నాయకులు కన్నతల్లి వంటి పార్టీని వీడటం బాధగా ఉందంటూనే కొత్త జెండాలు చేతబడుతున్నారు. ఇంతకాలం చంద్రబాబును మోస్తూ బీజేపీని ఏకిపారేసిన పచ్చమీడియా కూడా ఇప్పుడు నరేంద్ర మోదీ, అమిత్‌షాల ధైర్యసాహసాలను వేనోళ్ల కీర్తిస్తున్నది. చంద్రబాబు దగ్గరి మనుషులు ముందుగా బీజేపీలో చేరిపోతున్నారు.

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ నుంచి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి నుంచి తనకు పెద్ద ఆపదలేవీ రాకుండా చూసుకోవడం కోసం చంద్రబాబునాయుడు ఈ ఎత్తు వేశారని అం దరూ అనుకుంటున్న విషయమే.

చంద్రబాబు తెలంగాణలో కూడా అదే పాచిక ప్రయోగిస్తున్నారు. తనకు నమ్మకమైన మనుషులుగా ఉన్న నాయకులను, తన సామాజిక వర్గానికి చెందిన నాయకులను ముందుగా బీజేపీలోకి పంపుతున్నారు. కలమట మోహనరావు ముందుగా బీజేపీ జెండా ఎత్తుకున్నారు. అత్యంత గడ్డు పరిస్థితుల్లో కూడా బాబును అంటిపెట్టుకున్న రేవూరి ప్రకాశరెడ్డి, తెలంగాణ ఉద్యమం అంత తీవ్రంగా నడుస్తున్న కాలంలో కూడా చలించకుండా

**( తరువాత భాగం 35 వ, పేజీలో )**

# యువ తెలంగాణ రాణిరుద్రమ రెడ్డి

తెలంగాణ రాజకీయాల్లోకి సీనియర్ టివి యాంకరమ్మ రాణి రుద్రమ రెడ్డి. గతంలో ఒకసారి ఆమె క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చినట్లే వచ్చి మళ్లీ వెనకడుగు వేశారు. కానీ ఈసారి పక్కా వ్యూహంతో రాణి తిరిగి రాజకీయాలు చేసేందుకు స్కెచ్ వేశారు. తెలంగాణ పాలిటిక్స్ లోకి దిగేందుకు ఉవ్విళ్లూరుతున్న రాణి రుద్రమ రెడ్డి ఏ పార్టీలో చేరతారు?



యాంకర్ రాణి రుద్రమ రెడ్డి టివి న్యూస్ చూసే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ జనాలకే కాదు ఆంధ్రా జనాలకు కూడా తెలిసిన మనిషి. తెలంగాణ ఉద్యమ కాలంలో రాణి రుద్రమ టిన్యూస్ సంస్థలో పనిచేశారు.

తెలంగాణ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించడంలో రాణి రుద్రమ తనవంతు పాత్ర పోశించారు. టిన్యూస్ లో తెలంగాణ ఏర్పాటు కోసం చర్చలు, స్పెషల్ స్టోరీలతో ఉద్యమానికి ఊపిరిలూదారు. అంతకుముందు రాణి రుద్రమ ఈటీవీ, సాక్షి, ఎబిఎన్ ఆంధ్రజ్యోతి టీవీ చానెళ్లలో పనిచేశారు.

తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో 2010లో తెలంగాణ భవన్ లో టిన్యూస్ ప్రారంభమైంది. ఆ సంస్థలో రాణి అసోసియేట్ ఎడిటర్ గా పనిచేశారు. అయితే అనతికాలంలోనే టిన్యూస్ సంస్థ పాపులర్ కావడంలో రాణిరుద్రమ శక్తివంచనలేకుండా పనిచేశారు. అయితే ఆమె తదనంతర కాలంలో టిన్యూస్ వదిలేసి డైరెక్ట్ గా క్రియాశీల రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు.

వైసిపి అధినేత జగన్ ఆలోచన మేరకు అప్పుడు తెలంగాణలోని 5 జిల్లాలకు ఇన్చార్జిగా ఉన్న జిట్టా బాలక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి పార్టీలో చేరారు. 2014 ఎన్నికల్లో వరంగల్ జిల్లాలోని నర్సంపేట నుంచి వైసిపి క్యాండెట్ గా బరిలోకి దిగేందుకు ప్లాన్ చేసుకున్నారు. ఆమేరకు జగన్ నుంచి హామీ లభించడమే కాదు టికెట్ల కూడా అనౌన్స్ చేశారు. నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించారు.

కానీ అనూహ్యంగా రాష్ట్ర విభజన జరిగి పోయింది. విభజనకు ముందు వైఎస్సార్ సిపి తెలంగాణ ఇస్తే తమకు అభ్యంతరం లేదని ప్రకటించినా.. తర్వాత కట్టర్ సమైక్యవాదం తీసుకుంది. అంతిమంగా తెలంగాణలో దుకాణం మూసేందుకు నిర్ణయం తీసుకుంది. దీంతో తెలంగాణలో కీలక నేతలుగా ఉన్న కొండా దంపతులు, కేకే మహేందర్ రెడ్డి, జిట్టా బాలక్రిష్ణారెడ్డి లాంటి నేతలంతా వైసిపికి గుడ్ బై చెప్పారు.

ఆ సమయంలోనే వరంగల్ జిల్లా కేంద్రంలో తాను వైసిపిని వీడుతున్నట్లు రాణి ప్రకటించారు. రాజీనామా లేఖను జగన్ కు పంపించేశారు.

**( తరువాత భాగం 20వ, పేజీలో )**

# మన రెడ్డి చరిత్ర

సేకరణ: నల్లా సాయి రెడ్డి

**(4వ, భాగము)**

రెడ్డి రాజుల యుగంలో ప్రసిద్ధుడైన కుమార గిరి రెడ్డికి కర్పూర వసంతరాయలు అనే బిరుదు ఉంది. ఆ నేపథ్యంతో మల్లంపల్లి సోమ శేఖర శర్మ అందించిన వివరాలను ఆధారంగా సి.నా.రె కమనీయ కల్పనా గేయ ప్రబంధం కర్పూర వసంతరాయలు.

కాకతీయ రాజ్య పతనానంతరం దానిని ఆశ్రయించుకొని ఉన్న సామంతులు, సేనా నాయకులు స్వతంత్ర రాజ్యాలను స్థాపించుకున్నారు. వాటిలో కమ్మ, రెడ్డి, వెలమ రాజ్యాలు ముఖ్యమైనవి.

అదే రాజ్యంలో సమాంతరంగా విజయనగర సామ్రాజ్యం ఏర్పడింది. రెడ్డి రాజులు ప్రధానంగా అద్దంకి, కొండవీడు, రాజమహేంద్రవరం, కందుకూరు ప్రాంతాలలో క్రీ.శ 1324 నుంచి సుమారుగా 1425 వరకు రాజ్యాన్ని ఏలారు.

ప్రస్తుతం కర్నూలు జిల్లా నుంచి విశాఖపట్నం వరకు, దక్షిణాన నెల్లూరు వరకు విస్తరించి ఉండేది. కొండవీడు కృష్ణా జిల్లాలో ప్రసిద్ధమైన దుర్గం. శత్రు దుర్భేద్యమైన కోట, వీరి వాస్తు నైపుణ్యానికి నిదర్శనం.

రాజులు నాట్య కళ ఆరాధన, పోషకులు. కాకతీయ రాజ్యంలో చివరివాడైన ప్రతాప రుద్రుడి దగ్గర కోమటి ప్రోలయ రెడ్డి సేనానిగా ఉండి, తర్వాత రెడ్డి రాజ్యాన్ని స్థాపించి, అద్దంకిని రాజధానిగా 1324 లో స్థాపించాడు.

తర్వాత వాడు ప్రోలయ వేమారెడ్డి. పరాక్రమానికి పతాకం లాంటి వాడు. కవి పండితులను పోషించి ప్రశంసించి సన్మానించేవాడు. ఒంగోలు దగ్గర చదలవాడకి చెందిన ఎర్రా ప్రగడ ఈయన ఆస్థాన కవి. 1350 వరకు ప్రోలయ వేమారెడ్డి పాలించాడు. తర్వాత వాడు అనపోతా రెడ్డి. 16 సంవత్సరాలు పాలనలో బ్రాహ్మణులకు దానాలు, చాలా శాసనాలు వేయించాడు. తర్వాత అతని కుమారుడు ప్రస్తుత నాయకుడు కుమారగిరి రెడ్డి.

మొత్తం మీద రెడ్డి రాజుల కాలంలో సామాన్య జనులు దొమ్మరి సానుల ప్రదర్శనలని, వీధి భాగోతాలని చూసి ఆనందించడం పరిపాటి. సాతానులు, ఏక తారలని చేతిలో పట్టుకొని శ్రావ్యంగా పాటలు పాడుతూ ప్రతిరోజూ గ్రామాల్లో యాచిస్తూ జీవించేవారు.

ప్రాచీన కవులు జక్కుల పురంధ్రీకులని వర్ణించిన కామేశ్వరీ దేవతని కొలిచిన జౌలవ జాతి వారు ఉండేవారు. కోలాటం, చిరతలను మ్రోగిస్తూ చిందులు తొక్కుతూ పాడే గుండ్లి ఆడే కుండలాకర నృత్యం ఈ కాలం నాటివే ఇప్పుడు ఇవి తెలంగాణలో బతుకమ్మ, బొడ్డెమ్మ పాటల్లా కనిపిస్తున్నాయి.

కొండవీటి రెడ్డిరాజులలో చివరిరాజు కుమార గిరి రెడ్డి. క్రీ.శ. 1386 –1402 వరకు ఆంధ్రదేశాన్ని పరిపాలించిన రసిక ప్రభువు. ఇతడే ధర్మ వేముడు. కవుల కవిత్వానికి మెచ్చి పారితోషికాలు ఇచ్చేవాడు. కుమారగిరికి వసంత రాయలని, కర్పూర వసంత రాయలని రెండు బిరుదులు.

కుమార గిరి స్వయంగా పండితుడు. సంగీత నాట్య శాస్త్రాల్లో ప్రవీణుడు. వసంత రాజీయం అనే నాట్య శాస్త్ర గ్రంథం రాసినట్లు కాటమ వేమారెడ్డి రచించిన శాకుంతల వ్యాఖ్య ఆధారం.

కావ్య ప్రస్థానం :–

కర్పూర వసంత రాయలు కావ్యం ఐదు ఆశ్వాసాలతో అలరారుతుంది. ఒకటవ ఆశ్వాసం మదనోత్సవంతో (రత్నావళి నాటకంలాగ ప్రారంభమౌతుంది) ఆరంభమౌతుంది. ఉద్యాన వనంలో మదనుడి పూజ, లకుమా అనే నాట్య కత్తె నృత్య ప్రదర్శన ఉంటాయి. లకుమను రాయలు ప్రత్యేకంగా ఆహ్వానించి కంఠహారాన్ని బహూకరిస్తాడు.

రెండో ఆశ్వాసంలో లకుమ వసంతరాయలు ఒకరికొకరు ప్రేమలో పడటం, ఆమెని చూడాలని వసంతరాయలు ఆమెకు రాజ నర్తకిగా పదవిని ఇస్తాడు. లకుమ సంతోషం మహారాణికి సంతాపమౌతుంది.

మూడో ఆశ్వాసంలో లకుమ, రాయలు తీర్థ యాత్రలు చేస్తారు. ఆమె నాట్య కళలో రాయలు అనుభవించిన ఆనందహేల ఒక వైపు, అంతఃపురంలో మహారాణికి పీడ కలలు ఇంకో వైపు.

నాలుగో ఆశ్వాసంలో లకుమ కోసం విలాస మందిరాన్ని నిర్మించడం, కాటయ వేముడి దండయాత్ర, లకుమ నాట్యానికి పరవశించిన రాయలు వసంత రాజీయం అనే నాట్య శాస్త్రాన్ని రాయడం, రాచకార్యాల నుంచి ఆమెను బహిష్కరించమని కాటయవేముడు అభ్యర్థించడం.

ఐదో ఆశ్వాసంలో కాటయ వేముడు అభ్యర్థన పై కుమారగిరి సభకు రావడం, లకుమ కాలుబెణికిందని అక్కడి నుంచి వెళ్ళడం, ప్రజలు గుసగుస లాడుకోవడం, మహా రాజ్ఞి బాధతో లకుమ మందిరానికి స్వయంగా వెళ్లింది.

వ్యక్తి గత స్వార్థం కోసం కాక దేశ స్వార్థం కోసం రాయలు పై ఉన్న ప్రేమను త్యాగం చేయమని అభ్యర్థిస్తుంది. దాంతో రాయల్లో కర్తవ్య దీక్ష ఆరంభమైనట్లు సి.నా.రె. ప్రకటిస్తారు.

కావ్యారంభం :-

రాజు రావాలంటే వంది మాగదుల జయ జయ ధ్వానాలు అనివార్యం. అక్కడి నుంచి ఆరంభమౌతుంది కావ్య రచన. సంస్కృత సమాస భూయిష్టంగా రచన చేయడం రత్నావళి నాటకాన్ని మరిపిస్తున్నట్లు అనిపిస్తుంది. 'జయము జయము' అంటూనే భూభారాన్ని మోసే ఆదిశేషుడితో పోల్చడం ఈయన పాండిత్యానికి, శక్తి తత్వానికి సూచన. పరిపంథి అనే పదానికి శత్రువు, తెరువాటి దొంగ(దారిదోపిడి దొంగ) అని అర్థాలు.

దోర్బలకంది అంటే గొప్పదైన బలంలో సముద్రుడంతటి వాడు అని అర్థం. మంథనం అంటే కవ్వం. మంధరం కవ్వపు కొండ, మందారమనే కల్ప వృక్షం అని అర్థాలు.

శత్రువు సముద్రుడంతటి వాడైనా, వాడిని ఎదిరించగలిగిన మందారమనే కల్ప వృక్షం లాంటివాడు అనడంలో కుమారగిరి బాహుబలానికి సూచన. కావ్య కళామృతాన్ని తయారుచేయడంలో కవి గారి ప్రతిభ కనిపిస్తున్నాయి.

సంపూర్ణ చంద్ర మూర్తిత్వానికి మధ్యలో ఏదో జరిగింది అనే ఒక ఉత్కంఠకు దారి తీస్తుంది. అదే పట్టపు రాణి లకుమ దగ్గరకి వెళ్ళి కుమారగిరిని త్యాగం చేయమని అడగడం. అప్పుడే సంపూర్ణ చంద్ర మూర్తిత్వాన్ని కుమార గిరి పొందుతాడు. కావ్య నాయకత్వాన్ని, దేశ రక్షణ బాధ్యతను నిర్వహించగలడు అనే సూచనలను గమనించాలి. దేవతలకు సమానమైన మందార కల్ప వృక్షం లాంటివాడు, చందన వాసనలిచ్చే మంచుపర్వతం లాంటి వాడు, పరిహాసానికి, మాటకారితనానికి సంస్కృతం.

**తరువాతి వచ్చే సంచికలో...**

# రామప్ప దేవాలయం – రెడ్డి గుడి

కాకతీయ సామంతరాజుల్లో రేచర్లరెడ్డి రాజులు ఒకరు. వీరి చరిత్ర గణనీయమైనది. రేచర్ల బ్రహ్మారెడ్డి / బమ్మిరెడ్డి వంశ మూలపురుషుడు. రేచర్లరెడ్లల్లో రుద్రారెడ్డి సుప్రసిద్ధుడు. వీరు ప్రపంచప్రసిద్ధి గాంచిన రామప్పదేవాలయం నిర్మాత.

కాకతీయ గణపతిదేవుడు పట్టాభిశిక్తుడు కావడంలో యాదవరాజులను ఓడించడంలో సేనానిగా కీలకపాత్ర వహించాడు. రుద్రసేనానిగా రుద్రయ్యగా చరిత్రలో పేర్కొనబడ్డాడు. వీరికి ముగ్గురు కుమారులు

1 లోక సేనాని 2. పెద్ద గణపతిరెడ్డి 3.నాలుగో కాటసేనాని. వీరిలో పెద్దగణపతిరెడ్డి ఘణపురం సామంతుడు. వీరి ఆధ్వర్యంలో గణపేశ్వరాలయంతో పాటు వివిధ ఆలయాలను నిర్మించబడ్డాయి.. వాటిలో ఒకటి రెడ్డిగుడి. నాగలింగేశ్వరుడుగా శివదేవుడు ప్రతిష్టించబడ్డాడు.

## రెడ్డిగుడి దేవాలయ నిర్మాణం :

13 వ శతాబ్దపు ప్రాచీన శైవ దేవాలయంగా నమోదు చేయబడిన రెడ్డిగుడి వరంగల్ నుండి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఘన్‌పూర్ గ్రామంలో ఉన్నది. చారిత్రాత్మకమైన ఈ శివాలయం స్థానికంగా "రెడ్డి గుడి" గా పిలువబడుతున్నది.

గణపతిరెడ్డి నిర్మించాడు కాబట్టి పూర్వం నుండి కూడా "రెడ్డి గుడి"గా వ్యవహరించబడుతున్నదిగా అభిప్రాయపడ్తున్నారు..

ఓరుగంటికి 40 మైళ్ళ దూరమున "రామప్ప గుడులు" కలవు. వాటిని క్రీ.శ. 1162 లో రుద్రసేనాని అను రెడ్డి సామంతుడు కట్టించెను.

ఆ గుళ్ళలోని విగ్రహములు, స్తంభాలపై శిల్పములు, ముఖ్యముగా దేవాలయ మంటపముపై కోణములందు నాలుగుదిశలందు నిలిపిన పెద్ద నల్లరాతి నాట్యకత్తెల విగ్రహాలు అతి సుందరములు.

ఆ విగ్రహాలపై సొమ్ముల అలంకరణములు, వాటి త్రిభంగీ నాట్య భంగిమము శిల్పకారులనే మోహింపజేసినట్లున్నది. అందుచేతనే శిల్పులు ఆ సుందరాంగులకు తుష్టిపూర్తిగా ప్రసాధన క్రియలను సమకూర్చి అందు రెంటిని నగ్నత్వంగా తీర్చిదిద్ది ఆనందించినారు.

దేవాలయములోని స్తంభాలపై నాట్య భంగిమములు మృదంగాది వాద్యములవారి రేఖలు చిత్రింపబడినవి. ఆ కాలములో జాయసేనానియను నతడు ఒక సంస్కృత నాట్య శాస్త్రమును వ్రాసెను. అది తంజావూరి లిఖిత పుస్తకాలలో నున్నది.

కాని, దానిని ముద్రించుట కెవ్వారును పూనుకొనరయిరి. జాయప గ్రంథమునకు ఉదాహరణ వాఙ్మయముము లాస్తంభాలపై నాట్యముచేస్తున్న సుందరీమణులే యని యందురు ఆ శాస్త్రాన్ని ఆ విగ్రహాలను వ్యాఖ్యతో ముద్రించిన ఎంత బాగుండునోకదా!





## ఆలయ ప్రత్యేకతలు

ఈ దేవాలయం ఎన్నో యుద్ధాలకు, దాడులకు, ప్రకృతి వైపరీత్యాలకు తట్టుకొని నిలబడింది. దేవాలయ ప్రాంగణంలో చిన్న కట్టడాలను నిర్లక్ష్యంగా వదలి వేయడం వలన అవి కొన్ని ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నాయి.

కొంత మంది ఇక్కడున్న నీళ్ళపై తేలే ఇటుకలను తీసుకొని వెళ్ళిపోవడం ప్రారంభించారు.

అప్పటినుంచి భారతీయ పురాతత్వ పర్యవేక్షక శాఖ దీన్ని ఇపుడు తమ ఆధీనంలోకి తీసుకొని పరిరక్షిస్తుంది. ప్రధాన ద్వారం దగ్గర ప్రాకారం కూడా శిథిలమై ఉంది. కాబట్టి ఇప్పుడు పడమర వైపు ఉన్న చిన్న ద్వారం ద్వారానే ప్రవేశం ఉంది. మహాశివరాత్రి ఉత్సవాలు మూడు రోజులపాటు జరుపుతారు.

## శిల్ప కళా చాతుర్యం

రామప్పగుడి ఆలయ నిర్మాణంలోని చిత్ర కౌశలం, శిల్ప నైపుణ్యం వర్ణించనలవికానిది. ఈ కాకతీయ శిల్పచాతుర్యమంతా, ఇన్నేళ్ళు గడిచినా, ఈ నాటికి చూపరులకు అమితానందాన్ని కలిగిస్తూంది.

నాట్య శాస్త్రమంతా మూర్తీ భవించి, స్థంబాలమీదా, కప్పులమీదా, కనబడుతుంది. రామప్ప గుడిలోని విగ్రహాలు, స్థంబాలపై ఉన్న శిల్పాలు ముఖ్యంగా దేవాలయ మంటపంపై కోణాల్లో నాలుగు పక్కలా పెద్ద నల్లారాతి నాట్య కత్తెల విగ్రహాలు అతి సుందరమైనవి.

ఆ విగ్రహాల సొమ్ముల అలంకరణాలు, వాటి త్రిభంగీ నాట్య భంగిమలూ శిల్పకారుల్నే సమ్మోహితుల్ని చేస్తున్నాయి.

దేవాలయం లోని స్థంబాలపై నాట్య భంగిమలు మృదంగాది వాద్యముల వారి రేఖలు చిత్రించబడి ఉన్నాయి. జాయన సేనాని రచించిన నృత్తరత్నావళిలో ఉదహరించిన నాట్యశిల్పమంతా రామప్ప గుడిలో తొణికిసలాడుతూ ఉంది. ❈

# శ్రీ రమణ మహర్షి జయంతి

ఒక భారతీయ ఋషి. బాల్య నామం వెంకట్రామన్ అయ్యర్, ఇతను తమిళనాడు తిరుచ్చుళిలో ఒక హిందూ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు.

16 సంవత్సరాల వయస్సులో మోక్షజ్ఞానం పొంది తిరువణ్ణామలైలోని అరుణాచల పర్వతాలపై స్థిరపడ్డాడు. బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిననూ మోక్షజ్ఞానం పొందిన తరువాత తనను "అతియాశ్రమి"గా ప్రకటించుకున్నాడు.


రమణ మహర్షి బోధనలలో ప్రధానమైంది "మౌనం" లేదా "మౌనముద్ర". ఇతను చాలా తక్కువగా ప్రసంగించేవాడు. తన మౌనంతో సందేశం పొందలేని వారికి మాత్రమే మాటల ద్వారా మార్గం చూపేవాడు. ఇతని బోధనలలో విశ్వజనీయమైన ఆత్మజ్ఞానం ప్రధానాంశంగా వుండేది.

ఎవరైనా ఉపదేశించమని కోరితే, "స్వీయ శోధన" ఉత్తమమని, ఇది సూటి మార్గమని తద్వారా మోక్షం సులభ సాధ్యమని బోధించేవాడు. అతని అనుభవం అద్వైతం, జ్ఞానయోగాలతో ముడిపడి ఉన్నా కూడా అడిగినవారి మనస్థితిని బట్టి వారికి భక్తి మార్గాలని బోధించేవాడు. రమణ మహర్షిని గూర్చిన ఒక వాసాన్ని ప్రసిద్ధ ఫ్రెంచ్ రచయిత సోమర్ సెట్ మామ్ రాసాడు.

పూర్వాశ్రమంలో రమణ మహర్షి అందరు పిల్లల లాగే సాధారణంగా ఉండేవాడు. అపారమైన దేహదారుఢ్యం కలిగి ఉండేవాడు. బాల్యంలో చదువు మీద ఆసక్తి చూపించేవాడు కాదు. ❈

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మర్రి చెన్నా రెడ్డి

**మర్రి చెన్నారెడ్డి రెండు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, భారత జాతీయ కాంగ్రేసు పార్టీకి చెందిన రాజకీయ నాయకుడు. ఇతను ఉత్తర ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాలకు గవర్నరుగా కూడా పనిచేశాడు.**



## జననం

చెన్నారెడ్డి జనవరి 13, 1919న ప్రస్తుత వికారాబాదు జిల్లా, వికారాబాదు తాలూకాలోని మార్పల్లి మండలం లోని సిరిపురం గ్రామములో జన్మించాడు. ఇతని తండ్రి మర్రి లక్ష్మారెడ్డి.

చెన్నారెడ్డి 1941లో ఎం.బి.బి.ఎస్ డిగ్రీ పొందాడు. తర్వాతి రోజులో వరంగల్ లోని గాంధీ ఆసుపత్రిలో డాక్టర్ గా పని చేశాడు తర్వాత రోజుల్లో ఆంధ్ర యువజన సమితి, విద్యార్థి కాంగ్రెసును స్థాపించాడు.

ఇవే కాక అనేక విద్యార్థి, యువత, విద్యా, అక్షరాస్యత, సాంస్కృతిక సంస్థలలో చురుకుగా పాల్గొనేవాడు. ఇతను ఒక వారపత్రికకు రెండు సంవత్సరాల పాటు సంపాదకత్వము వహించాడు. అంతే కాక అనేక పత్రికలలో వ్యాసాలు కూడా ప్రచురించాడు. చెన్నారెడ్డి అప్పటి హైదరాబాదు రాష్ట్రములోని స్వాతంత్ర్యోద్యమములో పాల్గొన్నాడు.

1942లో ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. 1978 లో కాంగ్రెస్ చీలిక సమయం లో మర్రి చెన్నారెడ్డి శ్రీమతి ఇందిరాగాంధీ వర్గం లో చేరి అప్పటి సమైఖ్య ఇందిరా కాంగ్రెస్ అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కు నాయకత్వ సారథ్యం వహించి సుమారు 175 నియోజక వర్గాలలో విజయం చేకూర్చి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టినారు.

## రాజకీయ జీవితం

గాంధీజీ పిలుపు మేరకు 1935లో ఆంధ్రమహాసభలో పాల్గొన్నారు. అది ఆయన రాజకీయ అరంగేట్రం. కార్యకర్తగా, సమావేశకర్తగా, ఖాదీ ప్రచారకుడుగా, గాంధేయుడుగా, విద్యార్థి నాయకుడుగా, ఆంధ్ర విద్యార్థి కాంగ్రెస్ వ్యవస్థాపకుడుగా అనేక స్థాయిల్లో పనిచేసి అనుభవాన్ని సంపాదించారు. 1938లో జైలు శిక్షను అనుభవించారు.

స్వాతంత్ర్య సమరయోధుడు 1985 లో డాక్టరు చెన్నారెడ్డిగారు ఆంధ్ర మహాసభ సమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్ర మహాసభ అంటే, హైదరాబాదు స్టేట్ కాంగ్రేసు అవతరించక పూర్వం ఉన్న రూపమది.

నిజాం ఏలుబడిలో కాంగ్రేసు పేరుతో ఒక సంస్థను స్థాపించడానికి సాహసం లేని కారణంచేత ఆరీటి నాయకులు ఆంధ్ర మహా సభల పేరుతో పివ మహా సభలు జరిపి, నైజాం కు వ్యతిరేకంగా ప్రజలను ఉత్తేజపర్చి, వారిలో స్వాతంత్ర్య కాంక్షను రగిచ్చేవారు.

1946 లో జరిగిన రాష్ట్ర స్టేట్ కాంగ్రెసు మహాసభకు శ్రీ చెన్నారెడ్డిగారు ఆహ్వాన సంఘ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. చివరకు ఈ స్టేట్ కాంగ్రెసు అధ్వర్యాన్నే

**( తరువాత భాగం 32 వ, పేజీలో )**

# దీనజన బతుకుల్లో ఆశాకిరణం – బద్దం ఎల్లా రెడ్డి

నిజాం నిరంకుశత్వాన్ని నిరసించిన అగ్ని కణం... దోపిడీ రాజ్యాన్ని వ్యతిరేకించిన అఖండ చైతన్యం... దీనజనుల బతుకుల్లో ఆశా జ్యోతులు వెలిగించిన ప్రచండ తేజం...మట్టి మనుషుల్ని మేల్కొల్పిన మహా సంగ్రామం... జాతి గర్వసున్న ధీటైన వ్యక్తిత్వం.. అరుణ పతాకం... బద్దం ఎల్లారెడ్డి !



## జననం

పూర్వ కరీంనగర్ సిరిసిల్ల తాలూకా, ప్రస్తుత రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపెల్లికి చెందిన మధ్య తరగతి రైతు, పోలీస్ పటేల్ బద్దం హన్మంతరెడ్డి. మంచితనానికి సహనానికి వీరు మారు పేరు. వీరి భార్య లక్ష్మమ్మ. లచ్చవ్వగా పిలవబడేది. ఈ దంపతుల రెండో సంతానంగా బద్దం ఎల్లారెడ్డి 1906 లో జన్మించారు.

## బాల్యం – విద్యాభ్యాసం

బద్దం ఎల్లారెడ్డి జన్మించే నాటికే ఏడవ నిజాం ప్రభువు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలనకు వచ్చాడు. రాజ్యంలో తెలుగు ప్రజల పరిస్థితి దయనీయంగానే ఉంది. అటువంటి పరిస్థితుల్లో సైతం హన్మంతరెడ్డికి తన పిల్లలను చదివించాలని కోరిక.

ఈ క్రమంలో ఎల్లారెడ్డి ప్రాథమిక విద్య గాలెపల్లి ఖాన్గి బడిలో కొనసాగింది. తర్వాత మాధ్యమిక విద్య కరీంనగర్ సిరిసిల్లాలో కొనసాగింది.

ఉన్నత విద్య హైదరాబాద్ వివేకవర్ధని పాఠశాలలో కొనసాగింది.

## కాకినాడ సత్యాగ్రహం – అరెస్టు

తెలంగాణలో పరిస్థితులు నిజాం కనుసైగలతో కొనసాగుతుంటే, భారతదేశంలో స్వాతంత్ర్య పోరాటం జరుగుతున్నది. ఇందులో భాగంగా 1930 లో ఉప్పు సత్యాగ్రహం మొదలయ్యింది. తెలంగాణ ప్రాంతంలో ఉన్న యువత భారత స్వాతంత్ర్య సమరం పట్ల ఆకర్షితులు అయ్యారు.

తమ ప్రాంతం కూడా భారతదేశంలో విలీనం కావాలనే తపన ఆ యువతలో మొదటినుండి ఉన్నది. 24 ఏండ్ల వయసులో ఉన్న ఎల్లారెడ్డి దేశభక్తుల వరుసలో ఉన్నాడు.

ఉప్పుసత్యాగ్రహంలో కార్యాచరణలో భాగంగా కాకినాడ సముద్ర తీరంలో సత్యాగ్రహం ఆరంభం అయ్యింది. తెలంగాణ విద్యార్థులు కూడా ఈ కాకినాడ శిబిరానికి బయలుదేరారు. వారిలో రావి నారాయణ రెడ్డితో పాటుగా బద్దం ఎల్లారెడ్డి కూడా ఉన్నారు.

బ్రిటిష్ ప్రభుత్వం సత్యాగ్రహులను ఎక్కడి వాళ్ళను అక్కడ అరెస్టు చేస్తున్నది. అప్పటికే జైళ్లు మొత్తం సత్యాగ్రహులతో నిండిపోగా, అరెస్టు చేస్తున్న వాళ్ళను దూర ప్రాంతాలకు తీసుకెళ్ళి వదిలి పెడుతున్నారు. అట్లా బద్దం ఎల్లారెడ్డి కూడా అరెస్టు చేయబడి, మద్రాసు రాష్ట్రం తిరుచానపల్లి ప్రాంతంలో వదిలేయబడ్డాడు. అయినప్పటికీ ఎల్లారెడ్డి భయపడలేదు. తనకు తోడుగా మరికొందరిని జమ చేసుకున్నాడు.

ఒక చిన్న సమూహంగా ఏర్పడ్డాడు. స్వాతంత్ర్యం ఆవశ్యకత, బ్రిటిష్ దురాగతాలు, విదేశీ వస్తు బహిష్కరణ

వంటి అంశాల పట్ల ప్రజలకు అవగాహన కలిగిస్తూ తన ప్రయాణం మొదలెట్టాడు.

భీమవరం దగ్గర పోలీసులు ఎల్లారెడ్డిని అరెస్టు చేశారు. కోర్టు వీరికి ఏడు నెలల కారాగార శిక్ష విధించింది.

## గాంధేయవాదిగా

ఎల్లారెడ్డిని పోలీసులు ఒక్క జైలుకు పరిమితం చేయలేదు. తరుచూ క్యాంపు జైళ్లకు మార్చారు. ఈ క్రమంలో తిరుచానాపల్లి, బళ్ళారి, రాజమండ్రి, జైళ్లలో గడిపాడు. అక్కడ చాలా మంది నాయకులతో ఎల్లారెడ్డికి పరిచయాలు ఏర్పడ్డాయి. వారి పరిచయం ఎల్లారెడ్డిలో దేశభక్తిని మరింత ఇనుమడింపజేసింది. ఇక్కడే పరిపూర్ణ గాంధేయ వాదిగా మారిపోయాడు.

'సత్యాగ్రహం – జైలు ' ఈ రెండు పరిస్థితుల్లో 1930–31 సంవత్సరాలు ఎల్లారెడ్డి జీవితాన్ని పూర్తిగా మార్చేశాయి. జైలు నుండి బయటకు వచ్చాక గాంధీ అహింసా సిద్ధాంతం అనుసరిస్తూ, ఖద్దరు వస్త్రాలు ధరించడం మొదలెట్టాడు.

అదే సిద్ధాంతాలతో తిరిగి గాలిపెల్లి వచ్చాడు. గ్రామంలో మునుపటి ఎల్లారెడ్డిలా కాకుండా గాంధేయ వాదిగా సంచరిస్తూ ప్రజలతో మమేకం అవుతూ ప్రజల్లో జాతీయ భావాలు పెంపొందించడం మొదలెట్టాడు. అంతేకాదు, తన శక్తిమేర సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు.

## సేవా కార్యక్రమాలు

ఆనాటి సమాజంలో అంటరానితనం అస్పృశ్యత అవిద్య విపరీతంగా ప్రబలి ఉండేవి. ఈ పరిస్థితుల్లో గాంధీజీ తలపెట్టిన హరిజన సేవాసంఘ్, చర్కా ఉద్యమాలను ప్రచారం చేసే బాధ్యతను భుజాలపై వేసుకున్నాడు ఎల్లారెడ్డి.

ఈ క్రమంలో తమ గ్రామంలో హరిజనుల కోసం ఒక పాఠశాల నిర్మించాడు. హరిజన హాస్టల్ నిర్మాణం, సహపంక్తి భోజనాలు, వంటి కార్యక్రమాలను తమ గ్రామం మొదలుకుని కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కొనసాగించాడు. ఆరోజుల్లో పోలీసు పటేళ్లు గ్రామాల్లో నిర్వర్తించే ముఖ్య మైన విధి "రోజు నాంబా

ఈ విధానం ప్రకారం కేటాయించిన గ్రామాల్లో జననాలు, మరణాలు, సముర్తలు, పెండ్లిళ్లు, కాన్పులు, ఇండ్ల నిర్మాణాలు, రాజకీయ వ్యవహారాలు, అన్నీ నమోదు చేసి సంబంధిత పోలీసు స్టేషన్ లేదా ఏలుబడిలో ఉన్న దొర గడికి అందజేయాలి. అక్కడి నుండి సమాచారం ప్రభుత్వానికి వెళ్తుంది.

ఈ క్రమంలో ఎల్లారెడ్డి తండ్రి హన్మంతరెడ్డి పోలీస్ పటేలుగా కొడుకు రాజకీయ వ్యవహారాలను కూడా రోజు నాంబాలో పొందుపర్చక తప్పలేదు. ఈ కారణంగా హన్మంతరెడ్డి కుటుంబం సమస్యలకు ఎదురు నిలిచి పోరాడాల్సి వచ్చింది.

## ఆంధ్రమహాసభలో

1934లో గాంధీ హైదరాబాద్ వచ్చాడు . ఈ సందర్భంగా హరిజన సేవాసంఘ్ ఆహ్వానంతో ఎల్లారెడ్డి హైదరాబాద్ చేరుకున్నాడు . అక్కడ రావి నారాయణరెడ్డితో ఉన్న పరిచయం కాస్తా స్నేహంగా చిగురించింది.

రావి నారాయణరెడ్డి అదివరకే ఆంధ్రమహాసభలో ఉండటం మూలాన ఎల్లారెడ్డికి సభలు గురించి పరిచయం చేసాడు. 1934 లోనే ఖమ్మంలో మూడవ ఆంధ్రమహాసభలు జరిగాయి. తొలిసారిగా ఎల్లారెడ్డి ఈ సభల్లో పాల్గొన్నాడు.

ఎల్లారెడ్డి దేశభక్తుడైన సత్యాగ్రాహిగా అందరికీ విదితం కాబట్టి, గౌరవంగా ఆహ్వానించబడ్డాడు.తదుపరి కరీంనగర్ సిరిసిల్లాలో జరిగే నాలుగవ ఆంధ్రమహాసభ

నిర్వహణకు కార్యదర్శిగా నియమించబడ్డాడు కాని, మొత్తం బాధ్యతను తానే నిర్వహించిన ఘనత ఎల్లారెడ్డి స్వంతం.

## జేరుబావులీ ఉద్యమం

నాలుగవ ఆంధ్రమహాసభ నిమిత్తం గాలిపెల్లి, చుట్టుపక్కల గ్రామాల యువకులను సమీకరించి.... ఈ యువకులని దళాలుగా సిద్ధపరచి.... దిగ్విజయంగా ముందుకు నడిపించాడు ఎల్లారెడ్డి.

ఈ సభలో రైతుల సమస్యలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ స్ఫూర్తితో జేరుబావులీ ఉద్యమానికి శ్రీకారం చుట్టాడు.

మోటబావి కింద సాగుచేసే తరి పొలాలను జేరుబావులీ అంటారు. ఈ పొలాల మీద నిజాం సర్కారు పన్ను రద్దు చేసి, రైతులను ఆదుకోవాలి అనేది ఉద్యమం ఉద్దేశ్యం. కానీ ఇది ప్రభుత్వానికి నచ్చలేదు. అందుకే ఎల్లారెడ్డి మీద అక్రమకేసులు బనాయించింది.

ఈ పరిస్థితుల్లో కొందరు దగ్గరి బంధువులు జోక్యం చేసుకుంటూ "రాజకీయాలు ఉద్యమాలు మనకెందుకు అంటూ " ఎల్లారెడ్డిని మందలించారు. కానీ ఎల్లారెడ్డి వినిపించుకోలేదు. ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసాడు. మహాసభల్లో రైతు సమస్యల తీర్మానాలు ఆమోదం పొందేవరకు కృషి చేసాడు.

## జేగార్ రద్దు ఉద్యమం

ఎల్లారెడ్డి నడిపిన ఉద్యమాల్లో జేగార్ ఉద్యమం కూడా ఒకటి. జేగార్ అంటే వెట్టి. దీన్ని కొనసాగించే పద్ధతి బగీలా. ఈ పద్ధతిని రూపు మాపి కఠినమైన శ్రమదోపిడిని నివారించే ప్రయత్నం చేయడంలో ఎల్లారెడ్డి పల్లె పల్లె తిరిగి కృషి చేశారు.

వాస్తవానికి బగీలా ప్రకారం వెట్టి కిందకు ఒకటి నుండి మూడు ఎకరాల వరకు పొలాలు ఇచ్చేవాళ్ళు. అందుకు కౌలు చెల్లించే అవసరం లేదు.కౌలుకు బదులుగా పనులు చేయాలి. ఈ పద్ధతి కొన్నిచోట్ల భయంకరమైన శ్రమదోపిడిలా కొనసాగింది. ఈ క్రమంలో వెట్టి ఒక అడ్డు అదుపు లేని పనివిధానంగా మారిపోయింది. అందుకే వెట్టి రద్దు కోసం ఉద్యమాలు జరిగాయి.

కాగా కొందరు కమ్యూనిస్టు చరిత్ర కారులు వెట్టి గురించి రాసిన సందర్భాల్లో..... " దొరల ఇండ్లల్లో అట్టడుగు వర్గాలు వేతనం లేకుండా పని చేయాలి " ....అనే నిజం మాత్రమే రాశారు. భూములు ఇచ్చిన వివరాలు మాత్రం రాయలేదు.

ఒక వర్గాన్ని సమూలంగా భ్రష్టు పట్టించే ఉద్దేశ్యంతో కొందరు కమ్యూనిస్టు చరిత్రకారులు ఉద్దేశ్య పూర్వకంగా ప్రవర్తించడం చారిత్రక తప్పిదం. అట్లాగే బడుగు బలహీన వర్గాలు వెట్టి పేరుతో శ్రమదోపిడీకి గురికావడం బాధాకరం.

ఇందుకు ఎల్లారెడ్డి వంటి మహానుభావులు ప్రజల పక్షాన నిలబడటం అభినందనీయం. వెట్టి రద్దు కావడం చారిత్రక విజయం.

## కాంగ్రెస్ నుండి కమ్యూనిస్టు వైపు

బద్దం ఎల్లారెడ్డి సత్యాగ్రహిగా నికార్సయిన కాంగ్రెస్ వ్యక్తి. తెలంగాణలో ఏర్పడిన ఆంధ్రమహాసభ అనేది ప్రధానంగా తెలుగుభాషాభివృద్ధి – సమాజ వికాసం – దీనజనోద్ధారణ – కోసం ఉద్దేశించబడింది. ఈ సభలో ఎల్లారెడ్డి కీలకమైన వ్యక్తిగా కొనసాగడం మొదలయ్యింది.

ఈ పరిస్థితిలో 1938లో ఆంధ్రమహాసభను రాజకీయసభగా మార్చాలని ఆలోచన కలిగింది. ఇదే సమయంలో తెలంగాణ ప్రాంతంలో స్టేట్ కాంగ్రెస్ నిర్మాణం అత్యవసరం అని ఆలోచన కూడా నాయకుల్లో కలిగింది. కానీ నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ ను నిషేధించింది . అప్పుడు సత్యాగ్రహి ఎల్లారెడ్డి కాంగ్రెస్ నిషేధంపై ఉద్యమం మొదలెట్టాడు.

ఇదే సమయంలో వందేమాతరం ఉద్యమం ఆర్యసమాజం ఉద్యమాలు జరిగాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో సహనం కోల్పోయిన నిజాం ప్రభుత్వం కఠిన చర్యలకు పాల్పడింది. ఇందుకు ఎల్లారెడ్డి ఒకటిన్నర సంవత్సరాలు కారాగార శిక్ష కూడా అనుభవించాడు. చివరికి గాంధీజీ జోక్యంతో సత్యాగ్రహులు విడుదల అయ్యారు.

కాంగ్రెస్ పై నిషేధం కూడా తొలగింది. 1939లో స్టేట్ కార్యవర్గ సభ్యులతో కలిసి ఎల్లారెడ్డి గాంధీని కలిసి.... సత్యాగ్రహ ఉద్యమాలు కోసం పునః అనుమతి కోరారు. మతపరమైన విద్వేషాలు అనివార్యమౌతాయని అనుమతులు తిరస్కరించాడు గాంధీ. నిరాశకు గురై వెనుతిరిగి వచ్చిన ఎల్లారెడ్డి సోషలిస్టు భావాల వైపు క్రమంగా మొగ్గ చూపాడు.

ఎల్లారెడ్డితో పాటుగా ఆంధ్రమహాసభలో ఉన్న యువ నాయకులు రావి నారాయణరెడ్డి, వెదిరె రాజిరెడ్డి, గంగసాని గోపాలరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు సైతం కమ్యూనిస్టు భావజాలం వైపు ఆకర్షితులు అయ్యారు.

ఇక అదే సంవత్సరం 1939లోనే తెలంగాణ లో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం జరిగింది. పల్లెల్లో ఎర్రజెండాలు రెప రెప లాడాయి.

## సాయుధ పోరాటవీరుడుగా...

1947 సెప్టెంబర్ 11 న సాయుధపోరాటం ప్రకటించబడింది. ప్రకటన చేసిన రావి నారాయణరెడ్డి, మఖ్దుంమొయిద్దీన్లతో పాటుగా ఎల్లారెడ్డి ఉన్నారు.

సాయుధ పోరాటంలో భాగంగా 1948 మార్చి 12న ఇల్లంతకుంట పోలీసుక్యాంపుపై గెరిల్లా దళాల తరహాలో ఉద్యమకారుల దాడి జరిగింది. ఈ దాడిలో పోలీసు అమీన్‌తో సహా ఆరుగురు పోలీసు మరణించారు.

ఈ సంఘటనకు సంఘీభావం ప్రకటిస్తూ గాలిపెల్లిలో బద్దం ఎల్లారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఇది ప్రభుత్వం దృష్టికి వెళ్లి ఎల్లారెడ్డిని లక్ష్యం చేసుకుని ఓ కన్నేసి ఉంచారు.

1948 మే నాటికి సాయుధ పోరాటం ఉగ్రరూపం దాల్చింది. కమ్యూనిస్టు నాయకులపై నిషేధం అనివార్యం అయ్యింది. ఈ పరిస్థితిలో ఎల్లారెడ్డి రహస్య జీవితం గడిపాడు. రహస్యంగా మారువేషాల్లో తెలంగాణ అంతటా పర్యటించాడు. గెరిల్లా దళాలకు దిక్సూచిగా నిలబడ్డాడు. నిర్దేశం చేసాడు.

ఈ క్రమంలో భాగంగా 1949 లో నల్లగొండ జిల్లాలో పర్యటిస్తున్నప్పుడు పోలీసులకు సమాచారం అందింది. స్థావరాన్ని పోలీసులు చుట్టుముట్టి, ఎల్లారెడ్డిని పట్టి బంధించి తీసుకుకెళ్లారు. జైల్లో పెట్టి శారీరకంగా మానసికంగా క్రూరంగా హింసించారు. అయినప్పటికీ ఎల్లారెడ్డిలో ఉద్యమ చైతన్యం అడుగంటలేదు. జైలు నుండే ఉద్యమ స్ఫూర్తిని ధైర్యంగా కొనసాగించారు.

ఎల్లారెడ్డి పేదల పక్షపాతి. సత్యాగ్రాహిగా మొదలుకుని సాయుధపోరాటం వరకు ప్రజలమనిషిగా జీవించాడు. పరిస్థితి చిలికి చిలికి గాలివానై గాలిపెల్లిలో పోలీసులు కాల్పులు జరిపే వరకు వచ్చింది. ఈ కాల్పుల్లో పదకొండు మంది ప్రజలు అమరులయ్యారు. ఇది నిజాం సాగించిన మారణహోమానికి ప్రతీకగా చరిత్ర లిఖియించబడింది.

## సొంత భూమిని పంపిణీ

తెలంగాణ ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్యమాలు, ఫలితంగా వ్యవసాయం కుంటుపడి కోరలు చాచిన కరువు, తాండవిస్తున్న పేదరికం, ఆకలి చావులు, ఈ గడ్డు పరిస్థితుల నేపథ్యంలో సొంత భూమిని పేదలకు పంచిన మానవతావాదిగా ఎల్లారెడ్డి ఎందరికో ఆదర్శ ప్రాయుడు అయ్యాడు. వారి బాటలో మిగతా నాయకులు తమ పొలాలను కూడా పేదలకు పంచిపెట్టారు. ❊

(11వ, పేజీలోని భాగం తరువాత )

వైసిపికి తెలంగాణలో స్థానం లేదని తెలుసుకున్న తర్వాత 2014 ఎన్నికల ముందే టిఆర్ఎస్ కు బద్ధ విరోధులుగా ముద్రపడ్డ కొండా దంపతులు కేసిఆర్ సమక్షంలో టిఆర్ఎస్ లో చేరిపోయారు. రాణి రుద్రమ తర్వాత కాలంలో ఏ పార్టీలోనూ చేరలేదు.

తెలంగాణ వచ్చిన తర్వాత నాలుగేళ్ల పాటు తాను రాజకీయాలకు దూరంగా ఉన్నారు. మీడియాలోనూ కనిపించలేదు. ఆ సమయంలో వ్యాపార రంగంలోకి అడుగు పెట్టారు. అయితే ఇటీవల హెచ్ఎం టివి నిర్వహించే దశ దిశ కార్యక్రమంతో మళ్లీ మీడియాలోకి వచ్చారు. త్వరలోనే రాణి క్రియాశీల రాజకీయాల్లో బిజీ అవుతారని చెబుతున్నారు.

ఇప్పుడున్న పరిస్థితుల్లో రాణి రుద్రమ వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో పోటీ చేస్తారా? లేక గ్రేటర్ హైదరాబాద్ పరిసరాల్లోని ఎంపి లేదా ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేస్తారా అన్నదానిపై సమాలోచనలు చేస్తున్నారు.

రానున్న 2019 ఎన్నికల్లో కోదండరాం స్థాపించిన తెలంగాణ జన సమితి నుంచి పోటీ చేయవచ్చని కూడా టాక్ నడుస్తోంది. ఇప్పటికే జన సమితి నేతలతో ప్రాథమిక చర్చలు జరిపినట్లు కూడా విశ్వసనీయంగా తెలుస్తోంది.

మరి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్, తెలంగాణ జన సమితి కలిసి పొత్తు తో పోటీ చేస్తే రాణి రుద్రమ పరిస్థితి ఏంటన్నది ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది. అలాంటప్పుడు రాణి రుద్రమ ఎంపి స్థానానికి పోటీ చేసే అవకాశాలున్నట్లు ఆమె సన్నిహితులు చెబుతున్నారు.

రాణి రుద్రమకు టిఆర్ఎస్ కు ఏమాత్రం సఖ్యత లేదన్నది ఈ నాలుగేళ్ళ కాలంలో తేలిపోయింది. ఆమె ఏ కోశాన చూసినా టిఆర్ఎస్ లో చేరే చాన్స్ లేదని చెబుతున్నారు. ఉద్యమ కాలంలో టిఆర్ఎస్ పార్టీ స్థాపించిన టిన్యూస్ లో సేవలందించారు. కానీ టిన్యూస్ ను వీడిన తర్వాత టిఆర్ఎస్ రాజకీయాలకు కంప్లీట్ దూరంగా ఉన్నారు.

మరో ఆసక్తికరమైన విషయం ఏమంటే..? 20 ఏళ్ల క్రితం నల్లగొండ నేత జిట్టా బాలక్రిష్ణారెడ్డి నెలకొల్పిన యువజన సంఘాల సమితిని రాజకీయ పార్టీగా మార్చే యోచనలో ఉన్నట్లు టాక్ వినబడుతున్నది.

యువ తెలంగాణ పార్టీ గా ఒకవేళ ఏర్పాటైతే ఆ పార్టీ తరుపున రాణి ఎన్నికల బరిలో ఉండే చాన్స్ ఉందంటున్నారు. అయితే యువ తెలంగాణ పార్టీ ఏర్పాటు చేసినా.. కోదండరాం తెలంగాణ జన సమితితో కలిసే పోటీ చేయవచ్చన్న చర్చ ఉంది. అయితే రాణి నర్సంపేటకు బదులు గ్రేటర్ హైదరాబాద్ పరిసరాల్లోని ఎంపి సీటుకు కానీ ఏదైనా ఎమ్మెల్యే సీటుకు కానీ పోటీ చేయవచ్చని అంటున్నారు.

ప్రజలతో పాటు భద్రాద్రి రామయ్యను సైతం ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశారని యువ తెలంగాణ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాణి రుద్రమ రెడ్డి ఆరోపించారు. భద్రాచలం అభివృద్ధికి రూ. 100 కోట్లు కేటాయిస్తానని ప్రకటించిన సీఎం మాటతప్పారని అన్నారు. భద్రాద్రి విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని... ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో పేర్కొన్నారు.

సింగరేణిలో లక్షకుపైగా ఉద్యోగాలు ఉండగా ప్రస్తుతం వాటిని 45 వేలకు కుదించారని రాణిరుద్రమ ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువ తెలంగాణ పార్టీని ప్రారంభించి... నిజాయితీగా పనిచేస్తున్నానని ఆమె తెలిపారు. పట్టభద్రులు ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ❊

# హ్యాట్రిక్ ఎమ్మెల్యే కమతం రాంరెడ్డి

తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు, మాజీ శాసనసభ్యుడు, మాజీ మంత్రి. పరిగి శాసనసభ నియోజకవర్గం నుండి 3సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన రాంరెడ్డి, ముగ్గురు ముఖ్యమంత్రుల హయాంలో మంత్రిగా పనిచేశాడు.

## జీవిత విషయాలు

రాంరెడ్డి 1938లో లక్ష్మారెడ్డి, రంగనాయకమ్మ దంపతులకు మహబూబ్ నగర్ జిల్లా, మొహ్మదాబాద్ గ్రామంలో జన్మించాడు న్యాయశాస్త్రంలో పట్టా పొందాడు.



## రాజకీయ ప్రస్థానం

1967లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పరిగి శాసనసభ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించాడు. అనంతరం 1972, 1989లలో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందాడు.

1980లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాడు. 1968లో చీఫ్ విప్‌గా, 1977లో జలగం వెంగళరావు మంత్రివర్గంలో పౌర సరఫరాల శాఖ మంత్రిగా, 1991లో నేదురుమల్లి జనార్ధనరెడ్డి మంత్రివర్గంలో మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ, 1992లో కోట్ల విజయభాస్కరరెడ్డి కేబినెట్‌లో రెవెన్యూ శాఖ మంత్రిగా సేవలందించాడు. టీడీపీ, బీజేపీ కూటమి తరఫున పరిగి నుంచి ఎన్నికల్లో పోటీచేసి, ఓడిపోయాడు. 2018లో బీజేపీ పార్టీ సస్పెండ్ చేయడంతో, టీఆర్ఎస్ పార్టీలో చేరాడు.

గతంలో కాంగ్రెస్ పార్టీ కీలక నేతగా కొనసాగిన కమతం రాంరెడ్డి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

ఆ తర్వాత 2018 ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి టీఆర్ఎస్ పార్టీలో చేరారు.

ముందుగా కమతం రాంరెడ్డి 1967లో జరిగిన ఎన్నికల్లో పరిగి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు.

1980లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 1968లో చీఫ్‌విప్‌గా, 1977లో జలగం వెంగళరావు మంత్రివర్గంలో పౌర సరఫరాల శాఖ మంత్రిగా, 1991లో నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి

## మరణం

మాజీ మంత్రి, టీఆర్ఎస్ నేత కమతం రాంరెడ్డి (83) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న 2020, డిసెంబరు 5న తెల్లవారు జామున హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు.

మంత్రివర్గంలో మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ, 1992లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి కేబినెట్‌లో రెవెన్యూ శాఖ మంత్రిగా సేవలందించారు. రాంరెడ్డి స్వగ్రామంలో అంత్యక్రియలు జరిగాయి

❊

# జోహార్...నీకు సైనికుడా...!!

భారత మాజీ సైనికుడు, శ్రీసాయి డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ సాయి క్రిష్ణారెడ్డి ఇకలేరు. గుండెపోటుతో డిసెంబర్ 2020న హఠాన్మరణం చెందారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండకు చెందిన సాయికృష్ణారెడ్డి.. హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు.

భారత సైన్యంలో బ్లాక్ కమెండోగా ఆయన పనిచేశారు. రిటైర్మెంట్ అనంతరం శ్రీసాయి డిఫెన్స్ అకాడమీని స్థాపించి ఎంతో మంది యువతకు ఉచిత శిక్షణ ఇచ్చారు. యువతలో దేశభక్తిని నింపి.. తన అకాడమీలో శిక్షణ ఇచ్చి.. సైనికులుగా తయారుచేశారు.

అంతేకాదు ఆర్మీలో పనిచేస్తున్న సైనికులకు తన వంతు సహాయ సహకారాలు అందించారు. పేద కుటుంబాలకు అండగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. ఆర్మీలో విధులు ఎలా ఉంటాయి? సైన్యంలో ఎలా చేరాలి? ఎలా ఉండాలి? అనే అంశాలపై విలువైన విషయాలను యూట్యూబ్ ఛానెల్ ద్వారా యువతతో పంచుకునేవారు. అలాంటి సాయిక్రిష్ణారెడ్డి మన మధ్య లేరన్న విషయం తెలిసి..

తెలుగు రాష్ట్రాలకు చెందిన సైనికులు, మాజీ జవాన్లు, ఆయన అభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమకు ఎంతో ఇష్టమైన కమెండ ఇకలేరని తెలిసి కంటతడి పెడుతున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ❇



## ప్రపంచ మానవహక్కుల దినోత్సవం
# మన హక్కుల కోసం పోరాటం



మానవ హక్కుల పరిరక్షణకు, హక్కుల అణచివేత లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగాల్సిన కృషికి గుర్తుగా ఏటా డిసెంబరు 10న మానవ హక్కుల దినోత్సవంగా ప్రపంచమంతా పాటిస్తోంది.

మానవ హక్కులు అనేవి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులకు ఉద్దేశించినవి. ప్రపంచంలో పౌర, రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడికలపై అవగాహన కల్పించడానికి ఏటా డిసెంబర్ 10న 'అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం' జరుపుకుంటున్నాం. ప్రతి సంవత్సరం ఓ అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని మానవహక్కుల దినోత్సవాన్ని ఐరాస నిర్వహిస్తుంది. ఈ ఏడాది 'సమానత్వం, అసమానతలను తగ్గించడం, మానవ హక్కులను ముందుకు తీసుకెళ్లడం' అనే నినాదంతో జరుపుకుంటున్నాం.

ఆధునిక యుగంలోనూ నిరంకుశ పాలకులు, ప్రభుత్వాలకు ప్రజల మానవ హక్కులను హరించడం పరిపాటిగా మారింది. ఈ దురంతాలను అరికట్టి మానవ హక్కుల రక్షణకు 1948 డిసెంబరు 10న ఐక్యరాజ్యసమితి సార్వజన మానవ హక్కుల ప్రకటనను ఆమోదించింది.

భారత స్వాతంత్ర్య సమర యోధుడు డాక్టర్ హన్స్ జీవరాజ్ మెహతాతో పాటు వివిధ దేశాలకు, సైద్ధాంతిక భావజాలాలకు చెందిన మేధావులంతా కలిసి రూపొందించిన ప్రకటన అది. అప్పటి నుంచి ఏటా అదేరోజున ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల

# "సోషల్ మీడియా మార్కెటింగ్" నేర్చుకుందాం

నాలుగవ భాగము

## మీదైన సొంత వెబ్‌సైట్ / బ్లాగ్ :

సోషల్‌మీడియా మార్కెటింగ్ కోసం మనం ఉపయోగించే వెబ్‌సైట్ నందు కేవలం ప్రమోషనల్ యాడ్స్ మాత్రమే కాకుండా మార్కెట్ నందు లభించే సరికొత్త ఆఫర్స్ (అఫిలియేట్ మార్కెటింగ్ లింక్స్ ఉపయోగించండి)

సరికొత్తగా లాంచ్ అయిన న్యూ ట్రెండ్స్ గురించి, న్యూస్ అప్‌డేట్స్ మరియు మనం స్టార్ట్ చేయబోతున్న న్యూ ప్లాన్ అప్‌డేట్స్ ఇస్తుండాలి.

సెర్చ్ ఇంజన్ ఆప్టిమైజేషన్ కోసం ట్రెండింగ్ కీ వర్డ్స్‌ను రీసెర్చ్ ద్వారా, డిజిటల్ మార్కెటింగ్ టూల్స్ సహాయంతో సెలక్ట్ చేసి పెట్టుకొని, మనం రాయబోతున్న ఆర్టికల్స్ లేదా పోస్ట్ యాడ్స్ నందు ఉపయోగించడం ద్వారా ఎక్కువ ట్రాఫిక్‌ను పొందవచ్చు.

ఒక ఆర్టికల్స్ పబ్లిష్ చేసే ముందు, ఇతర సైట్స్‌లో పబ్లిష్ అయిన ఆర్టికల్ వివరాలను ఇవ్వవలసిన అవసరం ఏర్పడ్డప్పుడు, ఆ సైట్‌లో ఇన్‌బౌండ్ లింక్‌ను వర్డ్స్‌కి ఎటాచ్ చేయాలి. దీనిద్వారా మన సైట్ గురించిన లింక్‌ను ఆ సైట్ ఆర్టికల్స్‌లో ఇచ్చే విధంగా బ్యాక్‌లింకింగ్ ప్రాసెస్ ద్వారా ఇంఫ్లుయన్స్ అయ్యే విధంగా చూసుకోవాలి.

మనం ఒక ఆర్టికల్ / పోస్ట్ / యాడ్స్‌ను డిస్ప్లే చేయడానికి ఖచ్చితమైన షెడ్యూల్‌ను కలిగి ఉండాలి. ఉదాహరణకు ప్రతీ ఆదివారం టెక్నాలజీ వ్యాసాలు మీ సైట్‌లో ఇవ్వాలని అనుకుంటే తప్పనిసరిగా ఆదివారం కన్నా ముందు ట్రెండింగ్ టెక్నాలజీ గురించి రీసెర్చ్ చేసి ఆర్టికల్ సిద్ధం.చేసి షెడ్యూల్ పోస్ట్‌గా సెట్ చేయాలి. ఏదైనా వర్క్ బిజీలో మనం మరచిపోయినా సరే, రీడర్స్ అలవాటు పడ్డట్టు ఆదివారం టెక్నాలజీ వ్యాసాన్ని చదవగలుగుతాడు.

మన బ్లాగ్ లేదా వెబ్‌సైట్‌లో సబ్‌స్క్రైబ్ ఆప్షన్‌లో వివరాలను ఇచ్చి, ఆర్టికల్స్ మిస్‌కాకుండా చదవడానికి తగిన విధంగా సౌకర్యాన్ని కల్పించాలి. దీనివల్ల మనకు మన సైట్ సబ్‌స్క్రైబర్ వివరాలను సేకరించుకోవచ్చు. పేరు, ఈ మెయిల్ ఐడీ, ఫోన్ నంబర్ తదితర వివరాలు ఉండాలి. ఈ మెయిల్ వివరాలు ఉంటాయి కాబట్టి మనం వారంలో ఒక న్యూస్‌లెటర్ (కంటిన్యూ రీడింగ్ మన వెబ్‌సైట్‌కి కనెక్ట్ అయ్యే విధంగా ఉండాలి) ఈ మెయిల్‌కి పంపే విధంగా జాగ్రత్త పడాలి. దీని వల్ల మన సబ్‌స్క్రైబర్ మరియు సోషల్ మీడియా మార్కెటర్ మధ్య మంచి రిలేషన్ ఏర్పడతాయి.

ఆన్‌లైన్ ఈవెంట్స్, ప్రమోషనల్ మీట్స్... ఫేస్‌బుక్ లైవ్, జూమ్ మీటప్స్ నిర్వహిస్తూ, ఆడియన్స్, సైట్ రీడర్స్ మన నుండి ఏం తెలుసుకోవాలని అనుకుంటున్నారో, మన నుండి ఎలాంటి సమాచారాన్ని కోరుకుంటున్నారో తెలుసుకునే ప్రయత్నం చేయాలి.

ఫ్రీ రీచింగ్ మాత్రమే కాకుండా పే పర్ క్లిక్ యాడ్స్, అఫిలియేట్ మార్కెటింగ్ ఓచర్స్‌ను, బ్యానర్స్, స్పాన్సర్‌షిప్ యాడ్స్ ఇచ్చి మన సైట్ ప్రమోషన్ సెల్ఫ్ పబ్లిసిటీ కూడా అవసరం. కానీ, ఎక్కువ శాతం సెల్ఫ్ పబ్లిసిటీ కన్నా, ఇన్‌ఫ్లూయెన్స్ ద్వారా పబ్లిసిటీ అయ్యే విధంగా జాగ్రత్త తీసుకోవడం అవసరం.

## సోషల్ మీడియా మార్కెటింగ్ స్ట్రాటజీ :

ఒక సోషల్‌మీడియా యాడ్ ను పబ్లిష్ చేసే ముందు మనం కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. అంటే ఒక మంచి సోషల్ మీడియా మార్కెటర్‌గా ఎదగాలంటే మంచి కంటెంట్ వ్రాయడం, దానికి తగిన ఫోటోలను, వీడియోలను సిద్ధం చేయడం అంతా ఒక ఎత్తయితే...మనం

రచన: నల్లా సాయి రెడ్డి
WhatsApp : 9160205677

పోస్ట్ చేసేటప్పుడు చేసే పోస్ట్ సెట్టింగ్స్, పబ్లిష్ సెట్టింగ్స్‌లోనూ జాగ్రత్త తీసుకోవడం అవసరం.

**టార్గెట్ మార్కెటింగ్ ఆన్‌లైన్ :**

ఒక ప్రోడక్ట్ గురించి పోస్ట్ చేసేటప్పుడు ఆ ప్రోడక్ట్ అవసరం ఎక్కువగా ఉండే ప్రదేశాలకు, ఆ ప్రోడక్ట్ వాడకం ఎక్కువ ఉన్న వినియోగదారులకు చేరే విధంగా టార్గెట్ చేయడం ద్వారా మనం పోస్ట్ చేసిన ప్రోడక్ట్ తొందరగా ప్రజాదరణ పొందుతుంది.

ఉదాహరణకు పల్లె జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఏయిర్ కూలర్ అడ్వర్టయిజ్ ఇచ్చామనుకుందాం. సాధారణంగా పల్లె ప్రాంతలలో ఆరుబయట, చెట్ల కింద పడుకునే అలవాటు ఉండటం వల్ల ఏయిర్ కూలర్ కొందామనే ఆలోచన చేయరు. అలాంటి ప్రాంతాలలో మన ఏయిర్ కూలర్ యాడ్‌కి పెట్టిన ఖర్చు వృధా.

**జనాభా ఆధారిత ప్రకటనలు :**

ఒక ప్రోడక్ట్ గురించి పోస్ట్ చేసేటప్పుడు...పోస్ట్ కనిపించే ప్రదేశాల గురించి సరియైన అవగాహణ ఉండడం తప్పనిసరి. ఆ ప్రాంతంలో నివసించే జనాభా స్త్రీ, పురుష నిష్పత్తి సుమారుగా, ఏ వయసులో వారు ఎక్కువ మంది నివసిస్తున్నారు...? స్థిర నివాసులా...? లేకా సంచార జనాభా ఎక్కువగా ఉన్నారా...? ఎక్కువగా పెళ్లి అయిన జనాభా ఉన్నారా...? అవివాహితులా...? పెద్ద కుటుంబాల వాళ్లు ఎక్కువ మంది ఉన్నారా..? చిన్న కుటుంబం ఉన్నవాళ్లా..?

ప్రతి కుటుంబ సగటు ఆదాయం ఏ విధంగా ఉంటుంది...? మధ్యతరగతి కుటుంబాలు ఉన్నాయా..? ఉన్నత వర్గానికి చెందిన జనాభా నివసిస్తున్నారా...? అక్షరాస్యుల జనాభా శాతం ఏ విధంగా ఉంది...? అనే ప్రాథమిక సమాచారాన్ని గురించి తెలుసుకోవాలి. లోకల్‌గా ఇటువంటి డేటా అందించే వెబ్‌సైట్స్ ద్వారా మనం ఈ విషయాలని తెలుసుకోవచ్చు.

**జనాభా అదాయ స్థితిగతులు, :**

మనం పోస్ట్ చేసే ప్రోడక్ట్‌ను కొనగలిగే ఆర్థిక పరిస్థిలలతో ఉన్నారా అనే విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలి. అలాగే అటువంటి ప్రోడక్ట్స్ పట్ల ఇంతకు ముందు యాడ్స్‌లో వారి కొనుగోళ్లు ఎలా ఉన్నాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

## గూగుల్ ట్రెండ్ టాపిక్స్ :

గూగుల్ సెర్చ్‌ల ద్వారా ఎక్కువగా వెతుకుతున్న రకరకాల టాపిక్స్ వెబ్‌సైట్ గురించి ఎప్పటికప్పుడు గూగుల్ ట్రెండ్స్ ద్వారా ప్రకటిస్తుంటారు. ఈ అధ్యయనం ద్వారా తీసుకున్న క్లాసిఫికేషన్ ఆధారంగా వివిధ విభాగాలుగా వర్గీకరించడం జరిగింది.

1. ఆర్ట్స్ & ఎంటర్‌టైన్‌మెంట్ :యాప్స్ మరియు ఎంటర్‌టైన్‌మెంట్ వెబ్‌సైట్స్
2. ఆటో & వెహికిల్స్ మోటార్, ఆటోమొబైల్స్ రంగాలకు చెందిన సైట్స్
3. బ్యూటీ & ఫిట్‌నెస్ హెల్త్, బ్యూటీటిప్స్ మరియు ఫిట్‌నెస్ వెబ్‌సైట్స్
4. బుక్స్ & లిటరేచర్ సాహిత్యం, పుస్తకాలకు చెందిన వెబ్‌సైట్స్
5. బిజినెస్ & ఇండస్ట్రియల్ వ్యాపారం, పరిశ్రమల గురించి టిప్స్ అందించే వెబ్‌సైట్స్
6. కంప్యూటర్ & ఎలక్ట్రానిక్స్ :టెక్నాలజీ డెవలప్‌మెంట్, న్యూ గ్యాడ్జెట్స్ గురించిన వెబ్‌సైట్స్
7. ఫైనాన్స్‌ఫైనాన్షియల్, లోన్స్ గురించి సమాచారం అందించే వెబ్‌సైట్స్.
8. ఫుడ్ & డ్రింక్ వెబ్‌సైట్స్ ఫుడ్,డ్రింక్ ప్రోసెసింగ్, డెలివరీ ప్రాసెస్ ఇన్ఫర్మేషన్ వెబ్‌సైట్స్

**(మూడు విభాగాలను చదవడం కోసం పాత రెడ్డి జాగృతి సంచికలో చూడండి.** www.reddyjagruthi.org.in **చూడండి)**

❈

# ఎమ్మెల్సీ విజయ రథ సారథులు

శాసన మండలిలోని 18 సీట్లకు జరిగిన ద్వైవార్షిక ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అప్రతిహత విజయం సాధించింది. అన్నింటికీ అన్ని స్థానాలనూ కైవసం చేసుకుని తనకు ఎదురులేదని మరోమారు నిరూపించుకుంది. ఎమ్మెల్యే కోటా కింద ఖాళీ అయిన మొత్తం 6 సీట్లనూ గులాబీ పార్టీ ముందే ఏకగ్రీవంగా గెలుచుకుంది.

ఇక స్థానిక సంస్థల కోటాలో 12 సీట్లు ఖాళీ కాగా, అందులో ఆరింటిని ముందే ఏకగ్రీవంగా చేజిక్కించుకుంది. పోలింగ్ జరిగిన మిగతా 6 స్థానాలను కూడా సంపూర్ణ ఆధిక్యతతో, మొదటి ప్రాధాన్య ఓట్లతో కైవసం చేసుకుంది.


గవర్నర్ కోటా కింద భర్తీ చేసిన స్థానాన్ని కూడా కలిపితే, ఖాళీ అయిన మొత్తం 19 సీట్లూ, అంటే మండలి బలంలో దాదాపు సగం తాజాగా టీఆర్ఎస్ ఖాతాలోనే జమయ్యాయి.

మొత్తం 40 సీట్ల మండలిలో టీఆర్ఎస్‌కు ఇప్పటికే 17 మంది సభ్యులుండగా, 19 మందితో

కలిపి ఆ బలం 36కు పెరిగింది. అంటే 90 శాతం సీట్లు టీఆర్ఎస్‌వే.

స్థానిక కోటాలో ఖాళీ అయిన 12 సీట్లు తెలంగాణవ్యాప్తంగా విస్తరించి ఉన్నాయి. అంటే మండలి ఫలితాలు మొత్తం తెలంగాణ మనోభావాలకు ప్రతిబింబాలు. ఈ ఎన్నికల్లో అనేక చోట్ల విపక్షాలు కనీసం అభ్యర్థుల్ని పోటీ పెట్టలేక పోయాయి.

బరిలోకి దిగిన చోట కనీస పోటీ ఇవ్వలేకపోయాయి. అప్పుడో ఇప్పుడో ఒకటో అరో ఎన్నిక గెలవగానే నిప్పు మీద ఉప్పులా ఉరుకులాడుతూ, ఇక టీఆర్ఎస్ పని అయిపోయిందంటూ అహంకారంతో మిడిసిపడే విపక్ష నేతలు ఇప్పుడు ఏమంటారు? పొద్దున లేస్తే అబద్ధాలు, అవాకులు పేలే బీజేపీకి అసలు



మండలిలో ప్రాతినిధ్యమే లేదు. తిట్లకు, విమర్శకు తేడా తెల్వని కాంగ్రెస్‌కు ఉన్నది ఒకే ఒక్కడు! అదీ వాటి బలం. అదీ వాటికున్న ప్రజాదరణ.. హతవిధీ!

తెలంగాణతో నడిచేది, తెలంగాణను నడిపేది టీఆర్ఎస్ మాత్రమేనని తెలంగాణ నాయకులకు, ప్రజలకు స్పష్టంగా తెలుసు. అందుకు నిదర్శనమే నేటి విజయం. తాజా తీర్పుతోనైనా విపక్ష నేతలు కళ్లు తెరవాలి. సీఎం కేసీఆర్ చెప్పినట్టు.. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి.

గెలుపు, ఓటమి సహజం. అంతమాత్రాన విర్రవీగడం అనవసరం. అందుకే ఎన్నిక ఏదైనా, మెజారిటీ ఎంత పెద్దదైనా, విజయం ఎంతటిదైనా టీఆర్ఎస్ సర్పంచ్ మొదలుకుని ముఖ్యమంత్రి దాకా ఒకటే మాట.. ఒకటే బాట.

పంచాయతీ అయినా.. పార్లమెంటు అయినా ఎన్నికలేవైనా గెలుపు టీఆర్ఎస్‌దేనని మరోసారి నిరూపితమైంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించింది.

ఈ నెల 10న జరిగిన 6 స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో అన్నింటినీ టీఆర్ఎస్ ఏకపక్షంగా గెలుచుకొన్నది. ఎన్నికలు జరిగిన ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్లగొండ, మెదక్ ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో మంగళవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమైంది.

రెండు గంటల్లోపే ఎటువంటి ఉత్కంఠ లేకుండా.. ఆరింటికి ఆరు స్థానాలను తొలి ప్రాధాన్య ఓటుతోనే టీఆర్ఎస్ కైవసం చేసుకొన్నది. రెండో ప్రాధాన్య ఓటు అవసరం లేకుండానే టీఆర్ఎస్ అభ్యర్థులు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భానుప్రసాదరావు, ఎలగందుల రమణ, మెదక్ నుంచి డాక్టర్ వంటేరి యాదవరెడ్డి, ఖమ్మం జిల్లాలో తాతా మధు, నల్లగొండలో మంకెన కోటిరెడ్డి, ఆదిలాబాద్ నుంచి దండె విఠల్ జయకేతనం ఎగురవేశారు.

గెలిచిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు ధృవీకరణ పత్రాలను అందించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయంతో టీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకొన్నాయి.

12 స్థానిక సంస్థల కోటాలో 12 ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ వెలువడగా ఇందులో 6 స్థానాలు ఏకగ్రీవం కావడం తెలిసిందే. ఈ విజయంతో మండలిలో టీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా ఎదిగింది.

6 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు, 12 స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ స్థానాలతోపాటు, గవర్నర్ కోటాలో ఒకరి నామినేషన్‌తో మొత్తం 19 స్థానాలు టీఆర్ఎస్‌కు ఖాతాలోచేరాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ ఊసు లేకుండా పోయింది. ఇక రెండు స్థానాల్లో పోటీచేసిన కాంగ్రెస్ మరోసారి ఘోర పరాభవాన్ని చవిచూసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం ఉన్న ఈ

ఎన్నికలు.. టీఆర్ఎస్ సత్తాను చాటాయి.

శాసన మండలిలో మొత్తం 40 మంది సభ్యులుంటే దాదాపు సగం స్థానాలకు ఎన్నికలు జరిగాయి. వీటన్నింటినీ టీఆర్ఎస్ కైవసం చేసుకోవడంతో మండలిలో గులాబీదళం బలం 36కు పెరిగింది. ఎంఐఎంకు 2, కాంగ్రెస్‌కు 1, స్వతంత్రులు 1 స్థానంలో ఉన్నారు.

ఎమ్మెల్యే కోటాలో 6 స్థానాలు, స్థానిక సంస్థల కోటాలో 12 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలుగా గుత్తా సుఖేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి, బండా ప్రకాశ్, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పాడి కౌశిక్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి ఈ ఆరుగురు టీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

12 స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాల్లో నిజామాబాద్ నుంచి కల్వకుంట్ల కవిత, వరంగల్ స్థానం నుంచి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, రంగారెడ్డి నుంచి పట్నం మహేందర్‌రెడ్డి, శంభీపూర్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 6 స్థానాలకు ఈ నెల 10న పోలింగ్ నిర్వహించారు.

ఎన్నికల ప్రక్రియ ద్వారా భర్తీ అయ్యే 18 స్థానాలతోపాటు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉన్నది. ఈ స్థానానికి రాష్ట్ర ప్రభుత్వం టీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర మొదటి శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి పేరును గవర్నర్‌కు సిఫారసు చేసింది.

సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి అత్యధిక మెజార్టీతో విజయం సాధించా. సీఎం కేసీఆర్ నాకు ఇచ్చిన ఈ అవకాశానికి జీవితాంతం రుణపడి ఉంటా. ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు.

నా గెలుపులో కీలకపాత్ర వహించిన మంత్రి హరీశ్‌రావు, ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు అప్పగించిన గురుతర బాధ్యతలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తా. **డాక్టర్ యాదవరెడ్డి, మెదక్ ఎమ్మెల్సీ**

నాపై నమ్మకం ఉంచి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి, గెలిపించిన టీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటా. నా విజయాన్ని తమ భుజాలపై వేసుకుని నడిపించిన మంత్రి జగదీశ్‌రెడ్డితోపాటు జిల్లా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్లు, ఓటర్లకు, ఇతర ముఖ్య నేతలందరికీ కృతజ్ఞతలు. ఓట్లను చీల్చాలని ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా సాగలేదు. నా గెలుపు జిల్లాలో టీఆర్ఎస్ శక్తిని మరోసారి చాటి చెప్పింది. **ఎంసీ కోటిరెడ్డి, నల్లగొండ ఎమ్మెల్సీ**



(8వ, పేజీ తరువాత...)

నిర్వహించిన అనుభవం యువతలో ఆయనకున్న క్రేజ్ చూసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆయన ఆహ్వానించింది. దక్షిణ తెలంగాణకు ఇంచార్జ్ ప్రకటించింది.

రాజకీయాల్లో రాణించాలి అనే ఆకాంక్ష నెరవేరాలంటే తన సొంత బలం తో పాటు పార్టీకి కూడా ఉంటే బాగుంటుందని భావించారు. చిట్టా బాలకృష్ణ రెడ్డి. అందుకే వైఎస్సార్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదే పార్టీ తరపున రాజకీయ ప్రస్థానం కొనసాగించారు. కానీ కొద్ది రోజుల్లోనే వైఎస్సార్ సీపీ తో సైద్ధాంతిక విభేదాలు ఏర్పడ్డాయి.

సమైక్యవాదం వినిపించే వైఎస్సార్ పార్టీకి ఉద్యమనేత అయిన తనకు పొత్తు కుదరదు అని భావించిన జిట్టా పార్టీని వీడారు. తర్వాత 2014లో మరోసారి ఇండిపెండెంట్ గానే ఎన్నికల బరిలో దిగారు. ఉద్యమ వేడిలో ప్రజలు వైఎస్సార్ పార్టీ కి పట్టం కట్టడంతో ఈసారి కూడా ఆయన కొద్ది తేడాతో ఓటమి చవి చూడాల్సి వచ్చింది. కానీ అంత ఉద్యమం ఊపులో లోనూ ఆయనకు నలబై వేలకు పైగా ఓట్లతో భారీ స్థాయిలో ప్రజాదరణ లభించింది.

బలమైన గులాబీ దండును ఎదుర్కొని మరి పోరాడారు. కొద్ది ఓట్ల తేడాతో రెండో స్థానంలో నిలిచారు. భౌతికంగా ఆయన ఓడిపోవచ్చు కానీ నైతికంగా మాత్రం గెలిచారు. ప్రజల హృదయాల్లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు. ప్రజలకు దగ్గర ఎందుకో పదవులు అవసరం లేదనేది జిట్టా బాలకృష్ణ రెడ్డి అభిప్రాయం. అందుకే ఓటమి ఆయునను ప్రజలకు దూరం చేయలేకపోయింది. రాజకీయాల్లో యువత, మహిళలు రాణించాలి అనే ఉద్దే శ్యంతో దిశగా తన సేవలు విస్తరించారు సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ ఉద్యమకారిణి ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో తనతో పాటు ముందుకు వచ్చిన రాణిరుద్రమ్మ తో కలిసి తెలంగాణ పార్టీ స్థాపించారు.

యువతను, మహిళలను ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకొచ్చేందుకు ఆయన చేసిన కృషి సత్ఫలితాలను ఇచ్చింది. మరింత ప్రజాదరణ ఉన్న నేతగా ఎదిగారు. పార్టీ అండ లేకపోయినా తనకంటూ వస్తాయని ఏర్పాటు చేసుకోగలిగారు. ఆపదలో ఉన్నవారికి సాయం చేయడంలో ఎప్పుడు ముందు ఉంటారు జిట్టా అన్న అని పిలిస్తే చాలు నేను ఉన్నాను అంటూ చెయ్యి అందిస్తారు.

తన సొంత ఖర్చుతో ఎంతో మంది ప్రజలకు సేవలు అందించారు. పేదరికం లో ఉన్న కుటుంబాలకు చేయూత నిచ్చారు. ప్రజల సమస్యలను పంచుకుంటూ పరిష్కరిస్తూ ముందుకు సాగారు. సాగుతున్నారు కూడా యువతను ప్రోత్సహించే అందుకు వివేకానంద యువజన సంఘం స్థాపించి దాని ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు నిరుపేద విద్యార్థులు. చదువుకోవాలన్న సంకల్పంతో తన మేనమామ అయినా తిరుమల రామచంద్ర రెడ్డి సహకారంతో కోటి 20 లక్షల రూపాయలు ఖర్చుచేసి జూనియర్ కళాశాల నిర్మించారు.

గడిచిన పదిహేను సంవత్సరాల్లో ఎన్నో వేల మంది విద్యార్థులు కళాశాలలో చదువుకున్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు రెండువేల ఆరు లోనే కంకణం

కట్టుకున్న జీత అప్పటినుంచి వందకు పైగా గ్రామాల్లో వాటర్ ప్లాంట్  నిర్మించి వాటి ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీటిని అందిస్తున్నారు.

ప్రభుత్వాలు పట్టించుకోక పోయినా ప్రజల సౌకర్యార్థం అన్ని స్థానిక బస్ స్టాండ్  లోను ప్రయాణికులు కూర్చునెందుకు బెంచ్  ఏర్పాటు చేయించారు. ఆరు లక్షల రూపాయల సొంత ఖర్చుతో కిషోర్ నగర్లో కిసాన్ పార్క్  ఏర్పాటు చేశారు. జిట్టా యువతను క్రీడలో ప్రోత్సహించే అందుకు యువజన సంఘాలకు క్రికెట్ కిట్లు, క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం వంటివి చేస్తూ ఉంటారు.

ఇలా ఎన్నో రకాలుగా ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తూనే ఉన్నారు ఆయన తెలంగాణ ఉద్యమం ఊపు మీద ఉన్న సమయంలో ప్రజల్లో ఉత్సాహం నింపేందుకు 2007 మార్చ్ తెలంగాణ సంబరాలు పేరిట ఐదు రోజుల పాటు నియోజకవర్గంలో భారీ ఉత్సవాలు నిర్వహించారు. 2010 ఫిబ్రవరి లో హైదరాబాద్, న్యూఢిల్లీలో యువ తెలంగాణ కార్యక్రమాలు నిర్వహించి ఉద్యమంలో పాల్గొన్న యువతని ఉ తేజపరిచారు.

ప్రజల కోసం ప్రభుత్వం మెడలు వంచి ఎందుకు కూడా ఆయన ఎప్పుడు సిద్ధంగానే ఉంటారు. మూసి నది పక్షాల  కోసం ప్రజలతో  కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహించారు.

తొమ్మిది వందల రెండు కోట్ల రూపాయలతో మూసి నది ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం దిగి వచ్చేలా చేశారు. నియోజకవర్గంలోని పునాది గాని కాలువ పిల్ల ఇవ్వాలి. కాలువ, బొడ్డేపల్లి, కాలువల నిర్మాణం పూర్తి చేసి సాగు నీరు అందించాలని డిమాండ్ చేస్తూ 2008లో ప్రజలతో కలిసి పాదయాత్ర చేశారు. సుమారు 350 కిలోమీటర్లు యాత్ర చేసి నియోజకవర్గం మొత్తం పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

2005లో అప్పటి ప్రభుత్వం నేను యూనివర్సిటీ మంజూరు చేసి పనులు మొదలు పెట్టక పోవడం పై ప్రజలతో కలిసి ఉద్యమించాలి. వెంటనే పనులు పూర్తి చేయాలంటూ ఆంద్రులను చేపట్టడంతో మరోసారి జైలుకు వెళ్ళవచ్చు వచ్చింది ఆయన ఆయన ఎప్పుడు విషయంలోనూ వెనక్కి తగ్గలేదు.

పాడి రైతులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఇప్పించే అందుకు మరోసారి ఉద్య మించి ప్రభుత్వాన్ని దిగువ వచ్చేలా చేశారు. ఇలా ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి వాటిని పరిష్కరించే అందుకు ఏదైనా చేస్తారు. జిట్టా  బాలకృష్ణ రెడ్డి రాజకీయ ప్రస్థానం



ప్రారంభించిన నాటి నుండి అంచలంచెలుగా ఎదుగుతూనే ఉన్నారు.

జిట్టా బాలకృష్ణ రెడ్డి ఇప్పుడు ముందస్తు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యువజన సంఘాల్లో బలంగా ఉన్న ఇవ్వ తెలంగాణతో పొత్తుకు భారతీయ జనతా పార్టీ ముందుకు వచ్చింది. పొత్తులో భాగంగా తాము బలంగా ఉన్న యువ తెలంగాణ పార్టీ నుంచి మైక్ గుర్తు మీద పోటీలో ఉన్నారు.

తాను చేసిన సేవ కార్యక్రమాలు, ప్రజల్లో తనపై ఉన్న విశ్వాసమే ఈసారి తనకు గెలుపును కట్ట పెడుతుంది అన్న నమ్మకంతో ఉన్నారా? ఆయన తనకు వెన్నుదన్నుగా నిలిచిన యువత, మహిళలతో కలిసి ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు.

రాష్ట్రంలో బీజేపీ ఆపరేషన్నాక కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే ఈ నెల 9వ తేదీన ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో చేరేందుకు ఉద్యమకారుడు విఠల్, తీన్మార్ మల్లన్న, రాణిరుద్రమ సిద్ధమైనట్లు తెలుస్తోంది. యువ తెలంగాణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాణి రుద్రమ కాషాయ తీర్థం పుచ్చుకుంటున్న నేపథ్యంలోనే ఆ పార్టీని సైతం బీజేపీలో విలీనం చేసేలా కాషాయ పార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. యువ తెలంగాణ పార్టీని జిట్టా బాలకృష్ణారెడ్డి స్థాపించారు. పార్టీ అధ్యక్షుడిగా ఆయన వ్యవహరిస్తున్నారు.

కాగా విలీనంపై రుద్రమదేవి, జిట్టా బాలకృష్ణారెడ్డి భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. రాణి రుద్రమ బీజేపీ వైపు చూస్తుండగా జిట్టా మాత్రం కాంగ్రెస్ కు ఆకర్షితుడవుతున్నట్లు సమాచారం.

ఈ నేపథ్యంలో ఇరువురికి పొసగడం లేదని టాక్. కాగా యువ తెలంగాణ పార్టీని బీజేపీలోకి విలీనం చేసే దిశగా కమలనాథులు తీవ్రంగా చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

బీజేపీలో చేరే వారికి పార్టీ గేట్లు ఎప్పటికీ తెరిచే ఉంటాయని ఇటీవల పార్టీ వ్యవహారాల ఇన్ చార్జి తరుణ్ చుగ్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే రాణిరుద్రమకు బీజేపీ నేతలు టచ్లో ఉండి యువతెలంగాణ పార్టీని విలీనానికి ప్రయత్నాలు జరుపుతున్నారు. ఈ పార్టీయే కాక మరో పార్టీ విలీనానికి సైతం బీజేపీ నేతలు పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఈ విషయంలో ఆ పార్టీ అధ్యక్షుడితో కాషాయ శ్రేణులు చర్చలు జరుపుతోందని తెలుస్తోంది. ఉద్యమ నాయకులు, ఓటర్లను ప్రభావితం చేసే శక్తి ఉన్న వ్యక్తులపై కమలనాథులు ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. హుజురాబాద్లో ఈటల గెలుపు అనంతరం ఆపరేషన్గాక జోరుగా సాగుతోంది. ఇవ్పటికే ఆయన ఉద్యమకారులందరినీ బీజేపీలోకి వచ్చి చేరాలని పిలుపునిచ్చారు. జిల్లాలవారీగా పర్యటనలు చేస్తూ ఉద్యమకారులను ఒక్కొక్కరిని కలిసి వస్తున్నారు. టీఆర్ఎస్లో ఉద్యమకారులకు అవమానమే తప్పా గుర్తింపు ఉండదని వారికి చెబుతున్నారు.

అంతేకాక ఇప్పటికే ఎంతోమంది నేతలు తనతో టచ్ లో ఉన్నట్లు ఆయన గతంలోనే చెప్పుకొచ్చారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేసి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా బీజేపీ శ్రేణులు ముందుకు వెళ్తున్నారు. ❊

( 16వ, పేజీ తరువాత...)

హైదరాబాద్ ప్రజలు నిజాం నిరంకుశ పరిపాలనను ఎదుర్కొని పోరాడారు.

నిజాంల మీద సాగించిన ఈ పోరాటాన్ని అహింసాయుత పద్ధతిని సాగించాలని డాక్టరు చెన్నారెడ్డి గారి అభిమతము. ఈ సందర్భంలో ఆయన ఢిల్లీ వెళ్ళి అఖిల భారత కాంగ్రెసు నాయకులు పండిట్ జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ గార్లను కలుసుకుని వచ్చారు. మహాత్మాగాంధీ ఆశీస్సులను కూడా పొందారు.

హైదరాబాదు స్వతంత్ర్య పోరాటం ఉధృత రూపం దాల్చడంతో, నిజాం ప్రభుత్వం నాయకులందరినీ అరెస్టు చేసింది. అరెస్టు అయిన నాయకులలో డాక్టరు చెన్నారెడ్డి కూడా ఉన్నాడు. ఆ తర్వాత, కొద్ది కాలానికి అరెస్టు అయిన వారిలో అగ్ర నాయకులు ఎనిమిది మంది నిజాం ప్రభుత్వం విడుదల చేసి, సంప్రదింపులకు ఆహ్వానించింది.

విడుదలయిన వినమందుగుది నాయకులలోనూ చెన్నారెడ్డిగారు చిన్నవాడు. సంప్రదింపులు విఫలం కావడంతో, నిజాం ప్రభుత్వం దమన నీతిని అవలంబించి, రాక్షస పరిపాలన చేయ ప్రారంభించింది. ఇదే సమయంలో ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్రమంతటా రజాకారులు విఖ్యాంభించారు.

దీనికి ప్రత్యామ్నాయంగా, స్టేట్ కాంగ్రెసు నాయకులందరు హైదరాబాదు రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు వలసవెళ్ళి, అక్కడ నుండి ఉద్యమం సాగించారు. ఆ సమయంలో డాక్టరు చెన్నారెడ్డిగారు విజయవాడ వచ్చి, "హైదరాబాదు" అనే వారపత్రికను నిర్వహిస్తూ, హైదరాబాదు ప్రజలు సాగిస్తున్న స్వాతంత్ర్య పోరాటాన్ని ఉధృతపరిచారు.

ఈ సమయంలో భారత ప్రభుత్వం కలుగజేసుకుని నిజాంపై పోలీసు చర్యలను తీసుకుని, హైదరాబాదు సంస్థానాన్ని ఇండియాలో అంతర్భాగంగా విలీనం చేసింది. దానితో ఇండియా పార్లమెంటుకు హైదరాబాదు రాష్ట్రంలోని కొందరిని ప్రజా ప్రతినిధులుగా భారత ప్రభుత్వం తీసుకొనడం జరిగింది.

ఆనాటి ప్రార్లమెంటు సభ్యులలో డాక్టరు చెన్నారెడ్డిగారు కూడా ఒకరు. పార్లమెంటులో హైదరాబాదు లోని విషమ సంఘటనలను, పరిస్థితులను గురించి శ్రీ చెన్నారెడ్డిగారు చేసిన ప్రసంగములు నెహ్రూ, రాజాజీల వంటి వారిని ఆకర్షించాయి. దీని పర్యవసానంగా శ్రీ రెడ్డిగారు కాంగ్రేసు పార్టీ విగా ఎన్నుకోబడ్డారు.

## మరణం

డిసెంబర్ 2, 1996లో చెన్నారెడ్డి మరణించాడు. ప్రస్తుతం చెన్నారెడ్డి సమాధి హైదరాబాదులోని ఇందిరా పార్కు ఆవరణలో ఉంది. తెలంగాణ కోసం తెలంగాణ ప్రజా సమితి పార్టీ పెట్టి అన్ని సీట్లు గెలిచి, ఆ పార్టీని కాంగ్రెసులో విలీనం చేశాడు. ❇

REDDY JAGRUTHI FOUNDER MEMBERS




రెడ్డి జాగృతి The Power of Reddys
Reddyjagruthi
www.reddyjagruthi.org.in reddyjagruthi9@gmail.com
Contact No. 95330 99999, WhatsApp No. 92909 06777

# కవి, రచయిత, నటుడు, రాజకీయ నాయకుడు – చల్లా

సాహిత్యం ఊపిరిగా – సినిమా అభిరుచిగా వ్యవసాయం ఆత్మగౌరవంగా – రాజకీయం తన ప్రతిష్టగా వెరసి ఓ విలక్షణ జీవనశైలిని కొనసాగించిన బహుముఖీయ ప్రజ్ఞాశాలి చల్లా రామకృష్ణారెడ్డి!

**వివరాల్లోకి వెళ్తే :**



కర్నూలు జిల్లా కోవెలకుంట్ల తాలూకా అవుకు మండలం ఉప్పాలవాడుకు చెందిన చిన్నపురెడ్డి నారాయణమ్మ దంపతులకు 1948 జులై 27 వ తేదీన మొదటి సంతానంగా చల్లా రామకృష్ణారెడ్డి జన్మించాడు. వీరిది భూస్వామ్య పెత్తందారీ కుటుంబం. తండ్రి చిన్నపురెడ్డి కాలం నుండి కూడా వర్గ పోరు నడిచింది.

ఈ క్రమంలో అటుపోట్లు ఎదురుకుంటూ జీవితానికి ఎదురీదిన చల్లా......ధీటైన వ్యక్తిత్వంతో సామాజికంగా రాజకీయంగా తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నాడు. ఒక్క రెడ్డి వందమందికి సమానమనే జనశృతికి వీరు ప్రత్యక్ష ఉదాహరణ.

**కృషి పండిట్ :**

రామకృష్ణారెడ్డి అగ్రికల్చర్ బి ఎస్సీ చదివాడు. వ్యవసాయం అంటే విపరీతమైన మక్కువ. జీవితంలో వ్యవసాయానికి సంబంధించి ఒక గొప్ప కళాఖండం రూపొందించాలినేది ఆశయంగా ఉండేది. ఆశ నెరవేరలేదు కానీ, వ్యవసాయంలో తనదైన ముద్ర వేసాడు. ఆదర్శ రైతుగా రైతే రాజుగా వ్యవసాయం కొనసాగించాడు.

వ్యవసాయంలో వీరి కృషికి ఫలితంగా జాతీయ స్థాయిలో అరుదైన చకృషిబిపండిట్ అవార్డును గౌరవాన్ని సంపాదించుకున్నాడు. కవిగా మంచి కళాభిరుచి చల్లా స్వంతం! వీరి కవిత్వాల్లో జీవితసత్యాలు కఠినంగా కనిపిస్తాయి. అనుభూతి సెలయేళ్ల పరవళ్లు అలవోకగా ధ్వనిస్తాయి. తాత్వికత ఓ సందేశమై దొర్లుతుంది. సరళ శైలిలో విస్తృతార్థాన్ని ఇచ్చే పదాల పొందిక వీరి ప్రత్యేకత.

**సామజిక కవిత్వం :**

“జీవితం నేర్పే పాఠాలు ఇలలో ఏ గురువు నేర్పలేదు “ అని చెప్పుకున్న చల్లాకు సమాజంలో సంఘటనలకు స్పందిస్తూ కవిత్వాలు రాసే అలవాటు ఉన్నది.

**2019 షాద్నగర్ దిశ ఘటనకు స్పందిస్తూ**

**క్రూర మృగాళ్ల వికృత దాహానికి**

**లేత పడచు ప్రాణంబు అగ్నికీలల్లో భస్మమయ్యె ......**

**అయ్యో ప్రియ ... !! ( ప్రియారెడ్డి )**

**ఈ భూమండల భూపాలుడనేనైతే**

**మృగాళ్ల జాతి సమస్తాన్ని శిరస్ఛేదం చేసెద గాక ..**

అంటూ ధర్మాగ్రహం వ్యక్తం చేసాడు.

2020 కరోనా నేపథ్యంలో వలస కూలీల గురించి స్పందిస్తూ......

**గమ్యమెక్కడో గతి ఏమిటో**

**దిక్కు తోచని దిశగా సాగిపోతోంది...**

**బొబ్బలెక్కిన పాదాలనుఈడ్చుకుంటూ**

**ఆకలి కడుపులను మాడ్చుకుంటూ**

**గుండె బరువుగా**

**మండే కళ్ళలో కారే కన్నీటిధారలతో**

**ఎటో సాగిపోతోంది....**

**దిక్కు తోచని దిశగా....**

**చింపిరిజుట్టు .. శుష్కించిన దేహం**

**వెళ్ళిపోతోంది**

**తలపై మోయలేని బరువుతో**

**వంగిన మోకాళ్లపై భారం వేసి వెళ్లిపోతోంది**

**నిరుపేద భారతం మార్గమేమిటో**

**గమ్యమెక్కడో తెలియని దిశగా –**

**అంటూ ఆవేదన వ్యక్తం చేసాడు.**

**" భవిష్యత్తంటే రాబోయే**

**కాలమనే కాదు ,**

**రేపటికోసం నిన్ను నీవు**

**తీర్చిదిద్దుకొమ్మనే ఓ హెచ్చరిక ... !! "**

" నీ అద్భుత విజయ రథయాత్రకు చక్కటి ఇంధనం నీపై నీకున్న అచంచల విశ్వాసం ఇదే..... నీ అనూహ్య విజయపథానికి తొలి గమ్యం "

**"మనిషి మాట్లాడితే భావం అర్థమౌతుంది ..**

**మనసు మాట్లాడితే జీవితమే అర్థమౌతుంది"**

**"కాలం పెట్టే పరీక్షలు నెగ్గితే ...... జీవితం**

**పరమానందభరితం ఓడితే ..... దారం తెగిన**

**గాలిపటం చందమే .. గెలుస్తావో ఓడుతావో నీ**

**ఆత్మవిశ్వాసమే నీకు ఆయుధం .."**

వంటి కవితాత్మక సందేశాలు చల్లా ప్రతి రోజూ తన సందేశాలుగా వినిపించేవాడు.

## అనుభూతి కవిత్వం – రాధకు ప్రేమతో

రాజకీయంగా రాణిస్తూనే కవితాసేద్యాన్ని నిరాటంకంగా కొనసాగించిన రామకృష్ణారెడ్డి.. అనుభూతి కవిత్వంగా "రాధకు ప్రేమతో " శీర్షికతో రాసిన కవితలు అక్షర తూనిరాలు!

90వ దశకంలో వార్త ఆదివారం అనుబంధంలో ఈ అనుభూతి కవితలు రాయడం మొదలెట్టి .... ఆ పరంపరని 2020 వరకు కొనసాగిస్తూ వచ్చాడు. రాధ ఒక ఊహాసుందరి.ఆమెను రామకృష్ణారెడ్డి అక్షరంతో ఆరాధించాడు.

రాధ ! నాకు తెలుసు

నీ నిత్యనివాసమే నా ప్రణయ సామ్రాజ్యమని

అక్కడ నేనేమి చేసినా స్వర్గమే దిగివస్తుందని

ఇళ్ళంతా సుగంధ పరిమళాలు చిలకరించాను

నేలపై గులాబీరేకులు పరిచాను

రంగురంగుల పూలతోరణాలు కట్టాను

నేనే కాదు, పున్నమి వెన్నెల మల్లెల పానుపు

మధుర ఫలరసాలు ... చల్లని గాలి

ఎదురు చూస్తున్నాయి నీకోసం రాధ ... !!

నా ఇంటికి ఎప్పుడొస్తావు .. !!

వంటి కవిత్వాలు రాజకీయ రణక్షేత్రంలో కరుకుగా కనిపించే హృదయలోతుల్లోని సున్నితత్వాన్ని... ప్రేమతత్వాన్ని ఆవిష్కరిస్తున్నాయి...

## పల్లె ఒడిలో – ప్రకృతి బడిలో :

చల్లా గొప్ప ప్రకృతి ఆరాధకుడు! వీరికి పుట్టి పెరిగిన ఊరుపై ఎనలేని మమకారం....! తన పంటపొలాల మీద అపారమైన అభిమానం.... ! ఈ రెంటి నేపథ్యంలో "నా ఊరే నా లోకం – నా ప్రజలే నా ప్రపంచం " అని చెప్పుకున్నాడు చల్లా. అంతేకాదు.... " నా పొలం బాటే నా విహార యాత్ర "" అని చాటుకున్నాడు.

ఊరుచుట్టూ ప్రజల చుట్టూ అక్షరం తోడుగా అలసిపోకుండా సంచరించాడు. అందుకే....సామజికంగా రాజకీయంగా ఒక స్థానం లభించిన తర్వాత కూడా

**(తరువాత భాగం 38వ పేజీ )**

(10 వ, పేజీలోని భాగం తరువాత )

బాబు భజన చేస్తూ వచ్చిన ప్రకాశరెడ్డి ఇప్పుడు అకస్మాత్తుగా దేశభక్తుని అవతా రం ఎత్తారు.

తాను చంద్రబాబుకు చెప్పే బీజేపీలో చేరినట్టు ప్రకాశరెడ్డి ఢిల్లీలో చెప్పారు. వీరే కాదు రాబోయేకాలంలో తెలంగాణలో టీడీపీని ఖాళీచేసి బీజేపీని బలోపేతం చేసే పనులన్నీ చంద్రబాబు కనుసన్నల్లోనే జరుగబోతున్నాయి. కాంగ్రెస్ ఎలాగూ చంద్రబాబు ఆత్మబంధువు చేతుల్లోకి చేరబోతున్నది.

ఇక తెలంగాణ బీజేపీని కూడా చంద్రబాబు బీజేపీగా మార్చేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. చంద్రబాబుకు ఏ పార్టీ అన్నది ముఖ్యం కాదు.

పార్టీ ఏదైనా ఆత్మ ఆయనతో ఉంటే చాలు. బీజేపీని, కాంగ్రెస్‌ను కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి అని ఆ మిత్రుడు చెప్పింది నిజం.

వీళ్లందరి లక్ష్యం ఒక్కటే తెలంగాణను ఎలాగైనా కట్టడి చేయాలి. తెలంగాణ వచ్చి సాధించిందేమీ లేదని ప్రచారం చేసే ఒక కుతంత్రం, అప్పుడే బాగుండె అనే దుర్మార్గపు ప్రచారం అందులో భాగ మే. తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలను మరుగునపర్చడం, తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిన అనేక పథకాలకు, ప్రాజెక్టులకు మసిపూసి మారేడు చేయడం ఈ కుతంత్రంలో భాగమే. తెలంగాణ ప్రభుత్వం కొన్ని తప్పటడుగులు వేసి ఉ ఒడవచ్చు. సమన్వయ లోపాలు కొనసాగుతూ ఉండవచ్చు. వ్యక్తులు, వ్యక్తిత్వాల సమస్య లు అడ్డుపడుతుండవచ్చు. కానీ అవేవీ తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సాధించిన విజయాలను మరుగునపర్చలేవు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఇవ్వాళ దేశానికి ఆదర్శంగా నిలిచిన మాట వాస్తవం.

రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ వంటి పథకాలను స్వయంగా కేంద్రంలోని బీజేపీయే స్వీకరించింది. అనేక రాష్ట్రాల ప్రభుత్వాలు తెలంగాణకు వచ్చి అధ్యయనం చేసి వెళ్లి, తమ రాష్ట్రాలలో తెలంగాణ నమూనాలను అమలుచేయడానికి ప్రయత్నిస్తున్నాయని అందరికీ తెలిసిన విషయమే.

తెలంగాణ స్వరాష్ట్రంగా అవతరించిన తర్వాత పారిశ్రామికంగా, ఆర్థికంగా, వ్యవసాయికంగా కనీవిని ఎరుగని ప్రయోజనాలు పొందుతున్నది.

సంక్షేమరంగంలో తెలంగాణ దేశానికి ఒక ఆదర్శం అని మన పథకాలపై అధ్యయనం చేస్తున్న బెంగళూరు మేధావి ఒకరు ఇటీవల అభిప్రాయపడ్డారు.

చాలా అల్పమైన విషయాలను ముందుకుతెచ్చి ఈ విజయాలకు మకిలి అంటించే ప్రయ త్నం జరుగుతున్నదని కూడా ఆయన అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం ఒక అద్భుతమే.

ఒక గొప్ప రికార్డు. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలు తమ జీవితకాలంలో చెప్పుకోదగిన గొప్ప విజయాలేవీ సాధించలేదు. పోలవరం ప్రాజెక్టుకు ఎప్పుడో మూడు దశాబ్దాల కిందట అంజయ్య శంకుస్థాపన చేశా రు. మళ్లీ 2004 తర్వాత వైఎస్ శంకుస్థాపన చేశారు.

మళ్లీ చంద్రబాబు శంకుస్థాపనలు, ప్రదర్శనలు నిర్వహించారు. ఈ రోజుకు కూడా ఆ ప్రాజెక్టు పూర్తి కాలేదు. ప్రాణహిత చేవెళ్ల గురించి ఇంతగా గోల చేస్తున్న కాంగ్రెస్ సాధించింది ఏమిటో ప్రజలందరికీ తెలుసు. నీళ్లు మళ్లించాల్సిన తుమ్మిడిహట్టి వద్ద పదేండ్ల పాలనలో తట్టెడు మట్టి తీయలేదు.

చంద్రబాబు శంకుస్థాపన చేసిన దేవాదుల ప్రాజె క్టు ఫలితాలను ఇచ్చింది తెలంగాణ వచ్చిన తర్వాతనే. కృష్ణానదిమీద తలపెట్టిన ప్రాజెక్టులయితే దశాబ్దాలు,

పుష్కరాలు గడిచిపోయాయి. కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు నాలుగు దశాబ్దాలుగా జనం నోళ్లలోనే ఉండిపోయాయి. 2004లో కాంగ్రెస్ మొదలు పెట్టింది కానీ ఒక్కటి కూడా పూర్తిచేయలేదు.

జూరాల ప్రాజెక్టు కాలువలను చూస్తే కాంగ్రెస్ నాయకులు లేక ఇప్పుడు బీజేపీలో చేరిన మహబూబ్‌నగర్ నాయకుల బుద్ధి ఎంత విశాలమైనదో అర్థమవుతుంది. జూరాల నుంచి మూడు కాలువలు తవ్వితే వాటి మొత్తం నీటి తరలింపు సామర్థ్యం 4000 క్యూసెక్కులు కాగా వదిలేది 2400 క్యూసెక్కులే.

హంద్రీ-నీవా ఎత్తిపోతల ద్వారా రాయలసీమకు మళ్లించే నీళ్లు 2400 క్యూసెక్కులు. కాలువల సామర్థ్యం ఎక్కువ ఉంటే వరద రోజుల్లో వేగంగా ఎక్కువ నీటిని తీసుకునే అవకాశం ఉండేది. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును మూడున్నర దశాబ్దాల కిందట రూపొందించారు.

ఇప్పటికీ పూర్తికాలేదు. ఎస్ఎల్‌బీసీ కాలువ సైజు, పోతిరెడ్డిపాడు కాలువ సైజు పోల్చుకుంటే మన నేత ల వైఫల్యం ఇట్టే కనిపిస్తున్నది. టన్నెలు నీటి తరలింపు సామర్థ్యం 4000 క్యూసెక్కులు. ఆ నీటిని అందుకోవలసిన మాధవరెడ్డి కాలు వ సామర్థ్యం 2000 క్యూసెక్కులు. కాంగ్రెస్, టీడీపీ నాయకులకు నీటి గురించి ఎంత అవగాహన ఉందో ఈ కాలువలు, ప్రాజెక్టుల ను చూస్తే తెలిసిపోతుంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే గతకాలపు అన్యాయాలను సరిదిద్దడానికి, కృష్ణా, గోదావరి నదుల నుంచి గరిష్ఠంగా నీటిని తీసుకోవడానికి అహోరాత్రులు కృషిచేస్తున్నది.

కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడేండ్లలో మూడు బరాజులు, ఆరు పంపుహౌజులు, కాలువలు పూర్తిచేసుకొని నీటిని తీసుకునే స్థాయికి వచ్చిందంటే అది కేసీఆర్ వల్ల మాత్రమే సాధ్యమైంది.

కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఎత్తిపోతలను పూర్తిచే సి గత రెండున్నరేండ్లుగా నీటిని ఇస్తున్నారంటే అది తెలంగాణ సాధించిన విజయమే. తెలంగాణ వచ్చింది కాబట్టే కృష్ణా నుంచి వరద వచ్చిన మొదటిరోజు నుంచి నల్లగొండ, మహబూబ్‌నగర్‌ల కు పుష్కలంగా నీరు తీసుకునే అకాశం వచ్చింది. తెలంగాణ ప్రభుత్వానికి నీటిసోయి ఉన్నది.

ప్రజల సోయి ఉన్నది. కాంగ్రెస్, బీజేపీ నాయకత్వాలకు నీటిసోయీ లేదు. ప్రజల సోయీ లేదు. రాజకీయాల సోయి తప్ప మరో ధ్యాస లేదు. ఇరువై నాలుగు గంటల కరెంటు తెలంగాణ సాధించిన మరో గొప్ప విజయం.

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలను రాచిరంపాన పెట్టింది కాంగ్రెస్, టీడీపీలే. ఏనాడూ కరెంటు సక్కగా ఇవ్వలేదు. కరెంటు కోసం ఉద్యమాలు, రాస్తారోకోలు చేయవలసిన దుస్థితి.

తెలంగాణ వచ్చిన వెం టనే ఎంత ఖర్చయినా ఫర్వాలేదు రైతులకు కరెంటు కొరత లేకుం డా చేయాలన్న పంతంతో కేసీఆర్ చీకట్లను పారదోలారు. ఇవ్వాళ ఏ రైతునడిగినా తెలంగాణ సాధించిన విజయాలు చెబుతారు. ప్రజ ల మనసుల్లోంచి ఆ విజయానందాన్ని చెరిపేసే కుట్రలో భాగంగా నే విద్యుత్ కొనుగోళ్లపై కాంగ్రెస్, బీజేపీలు చీకట్లో బాణాలు విసురుతున్నాయి.

ఒక్కటంటే ఒక్క ఆధారం ఇప్పటివరకు బయటపెట్టలేదు. అసత్యాలు, అర్ధ సత్యాలు సమాజంపై కుమ్మరించి తిమ్మిని బమ్మి చేయాలని కాంగ్రెస్, బీజేపీలలోని తెలంగాణ వ్యతిరేకవర్గాలు ప్రయత్నిస్తున్నాయి.

ఇవ్వాళ తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకు పడుతున్నవాళ్లు ఏ రోజూ తెలంగాణ రాష్ట్రం కోసం

నిలబడినవాళ్లు కాదు. తెలంగాణ ఉద్యమంతో కలసి వచ్చినవాళ్లు కాదు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అప్రజాస్వామికంగా జరిగిందని ఇప్పటికీ వాదించే అమిత్ షా, నరేంద్ర మోదీ, వారి వారసులు తెలంగాణ భక్తులు ఎలా అవుతారు? తెలంగాణ ప్రయోజనాలను వారెలా కాపాడుతారు?

నిన్నగాక మొన్న తెలుగు భాష ప్రాచీన అధ్యయన కేంద్రాన్ని ఇటు హైదరాబాద్‌లో కాకుండా, అటు అమరావతిలో కాకుండా ఉపరాష్ట్రపతి వెంకయ్యానా యుడు తన నెల్లూరుకు తరలించుకుపోతారు.

ఫ్లోరైడు పరిశోధనా కేం ద్రాన్ని చౌటుప్పల్ నుంచి కర్ణాటకకు తరలించుకుపోతారు.

కేంద్ర నాయకత్వం ఒకటి తలుస్తుంది. ఇక్కడి నాయకులు నోరుమూసుకుని వారిని అనుసరిస్తారు. కాంగ్రెస్ బలహీనపడిపోయింది టీడీపీ కీలకమైన నాయకత్వమంతా బీజేపీలో చేరడం ఆ లక్ష్యసాధనలో భాగమే. బీజేపీ బీజేపీ కాదు, కాంగ్రెస్ కాం గ్రెస్ కాదు. ఈ పార్టీల పట్ల తెలంగాణ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నది. జెండాల కంటే ఆపార్టీల ఎజెండాలను పసిగట్టడం ముఖ్యం. ❈



( 23వ, పేజీలోని భాగం తరువాత )

దినోత్సవం జరుపుకుంటున్నాం.

ఐరాస మానవ హక్కుల ప్రకటన భారత్‌తో సహా పలు దేశాల రాజ్యాంగాలకు స్ఫూర్తినిస్తోంది. ఐరాస సభ్యదేశాలు పౌర, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, మతపరమైన హక్కుల రక్షణకుబీ అంతర్జాతీయ ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఈ ప్రకటన పునాదిగా ఉపయోగపడింది.

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం'పై అన్ని సభ్య దేశాలను, సంస్థలను ఆహ్వానించి జనరల్ అసెంబ్లీ 423(ఐ) తీర్మానం ఆమోదం తెలిపింది. అప్పటి నుంచి అన్ని దేశాలూ డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం పాటించడం ఆనవాయితీగా మారింది. 1993లో మానవ హక్కుల అభివృద్ధి, పరిరక్షణ కోసం ఒక హైకమిషనర్‌ను ఐరాస నియమించింది.

మానవ హక్కులు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకు సంబంధించిన అంశమే కాదు.. అనేవి సార్వత్రిక, సమసమాజ శైలికి చెందినవి. అటువంటి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే.

మానవ హక్కుల ఉద్యమం 1970వ దశకంలో పశ్చిమ ఐరోపాలోని మాజీ సమాజవాదులతో ప్రధానంగా ఐక్యరాజ్యసమితి, లాటిన్ అమెరికాల తోడ్పాటుతో ప్రారంభమైంది. ప్రభుత్వాలలో నిరంకుశ ధోరణులు ఉన్నప్పుడే ఈ ఉద్యమాలు ప్రారంభమవుతాయి. భారత్‌లో మానవ హక్కుల పరిరక్షణ చట్టాన్ని 1993లో ఆమోదించారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు 1993 అక్టోబర్ 12న మానవ హక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేశారు.

ఈ కమిషన్ చట్టబద్ధమైన, స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ. కానీ దీనికి రాజ్యాంగబద్ధతలేదు. ఆ తర్వాత ఈ చట్టాన్ని 2006లో సవరించి కొన్ని మార్పులు చేశారు. మానవుడు తన మనుగడను సజావుగా సాగించడానికి అనేక హక్కులు తోడ్పడుతాయి. మానవుని జీవనాభివృద్ధికి ఈ హక్కులు దోహదపడతాయి. మానవ హక్కుల పరిరక్షణకు సంబంధిత కమిషన్ బాధ్యత వహిస్తుంది.

(తరువాత భాగం 43వ పేజీ )

**పెట్టిపోయలేని వట్టి నరుడు భూమి**

**బుట్టనేమి వారు గిట్టనేమి**

**పుట్టలోనఉజెదలు పుట్టవా గిట్టవా**

**విశ్వదాభిరామ! వినుర వేమ!**

తాత్పర్యం: దానధర్మములు ఏ మాత్రము చేయునట్టి మనుజుడు పుట్టినా, గిట్టినా ప్రయోజనం లేదు. ఎలాగంటే చదల పురుగులు పుట్టుటలేదా? చచ్చుట లేదా? ఆ విధంగానే ఉండును అని భావం.

**బహుళ కావ్యములను పరికింపగా వచ్చు**

**బహుళ శబ్దచయము బలుకవచ్చు**

**సహనమొక్కటబ్బ చాలా కష్టంబురా**

**విశ్వదాభిరామ! వినుర వేమ!**

తాత్పర్యం: చాలా కావ్యాలను చదువవచ్చును. అనేక మాటలు నేర్పవచ్చును, కానీ ఓర్పును అలవరచుకోవడం చాలా కష్టం అని భావం.

**ఆశచేత మనుజు లాయువు గలనాళ్ళు**

**తిరుగుచుంద్రు భ్రమము ద్రిప్పలేక**

**మురికి భాండమందు ముసురు నీగల భంగి**

**విశ్వదాభిరామ! వినుర వేమ!**

తాత్పర్యం: జనులు ఆశచే ఆయుర్దాయము ఉన్నంతవరకు కోరికలను విడువలేక తిరిగుచుందురు. ఎలాగనగా దుర్వాసనగల కుండ యందు ముసురు ఈగలవలె తిరుగుచుందురు కదా అని అర్థం.

**(34వ, పేజీలోని భాగం తరువాత )**

రాజధానికి మకాం మార్చకుండా సొంత గడ్డ నుండే రాజకీయాలు నడిపాడు.

కన్నతల్లి పల్లెతల్లి నేలతల్లి – పోషించి పెంచిన దేహం
కొండ గాలి..పైర గాలి – శ్వాసించి పెరిగిన దేహం
కొండ...గుండు, వంక..వాగు, చెట్టు..పుట్ట.....
తిరిగి తిరిగి పెరిగిన దేహం, ఎందుకు అలసి పోతుందని శ్వాస ఆగేదాక, ఆ గగనకీర్తి నాది కాదు, నేల – నీరు – గాలిది. ఈ కవితలో అభిమాన ధనంతో నిండిన కవితా హృదయాన్ని దర్శించవచ్చు.

**తాత్వికత :**

చల్లా రామకృష్ణారెడ్డికి దైవ భక్తి ఎక్కువ. ఈ భక్తిలోంచి జీవితాన్ని దర్శిస్తూ తాత్వికతను కూడా పలికించాడు.

"జీవితం ఓ ఆట గెలవచ్చు ...ఓడొచ్చు..
రాజైనా ....నిరుపేదైనా..
ఆట ముగిసే వరకు ఆడాల్సిందే"

"ఆహ్లాదకరమైన ప్రకృతిలో బాహ్యసౌందర్యము కన్నా ఆత్మసౌందర్యము వెదుకు నీకు మనోల్లాసము కలుగుతుంది" వంటి తాత్విక భావనలు ప్రకటించడంలోనూ చల్లా వారు దిట్ట.

## ఫ్యాక్షన్ అసలు చరిత్ర ఏమిటీ?

రాయలసీమలో పాలేగార్ల సంస్కృతి నడిచింది. పాలెగార్ అంటే మండలాధిపతి. పాలెగార్ల వద్ద శిస్తులు పన్నులు వసూలు చేయడానికి అధికారులు ఉండేవారు. కాలక్రమంలో ఈ అధికారులు పెత్తందారులయ్యారు.చల్లా కుటుంబం కూడా ఇలాంటి పెత్తందారీ కుటుంబం.

పెత్తందారుల్లో కూడా చిన్నా పెద్ద వర్గాలు ఉండేవి.చల్లా తండ్రి చిన్నపరెడ్డి ఆ ప్రాంతంలో పెద్ద పెత్తందారుడు. అట్లాగే పెద్ద వ్యవసాయదారుడు కూడా.

# జగన్మోహనుడికి జన్మదిన శుభాకాంక్షలు

వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి (జగన్) వ్యాపారవేత్త, రాజకీయనాయకుడు, ఆంధ్రప్రదేశ్(నవ్యాంధ్ర) రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి. 2009 మే నెలలో తొలిసారిగా కడప లోకసభ సభ్యుడుగా గెలిచాడు. తన తండ్రియైన వై.ఎస్.రాజశేఖరరెడ్డి అకాలమరణం తర్వాత, భారత జాతీయ కాంగ్రెసుతో విభేదాల కారణంగా పార్టీకి రాజీనామా చేసి యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీని స్థాపించాడు.

2014 ఎన్నికలలో పార్టీ ఓటమి పాలైనా, సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజలకు చేరువై 2019 ఎన్నికలలో ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి పీఠం అధిష్ఠించాడు. భారతీ సిమెంట్స్, సాక్షి ప్రసార మాధ్యమం, సండూరు జలవిద్యుత్ కేంద్రము వ్యవస్థాపకుడు.

సాక్షి ప్రసార మాధ్యమం, భారతీ సిమెంట్స్, సండూరు జలవిద్యుత్ కేంద్రము స్థాపించాడు.

## రాజకీయ జీవితం

విద్యుత్ ప్రాజెక్టులు, వ్యాపారాలు నిర్వహిస్తున్న వై.యస్. జగన్ 2009 మేలో తొలిసారిగా కడప లోకసభ సభ్యుడుగా గెలిచాడు. తండ్రి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖరరెడ్డి 2009 సెప్టెంబరు 9న ఆకస్మిక మరణవార్త విని చనిపోయిన వారి కుటుంబాలను కలుసు కోవడానికి తలపెట్టిన ఓదార్పు యాత్రకు అనుమతి ఇవ్వని కారణంగా కాంగ్రెస్ పార్టీతో విభేదించి, లోక సభ సభ్యత్వానికి రాజీనామా చేసి, పార్టీని వీడాడు.



2011 మార్చి 11 న వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ స్థాపించారు. ఈ పార్టీకి ఆయన తల్లి, వై.యస్.విజయమ్మ గౌరవ అధ్యక్షురాలు. రాజీనామా ఫలితంగా 2011 మేలో జరిగిన ఉపఎన్నికలలో మరల కడప లోకసభ సభ్యునిగా 5.45 లక్షల ఆధిక్యతతో గెలుపొందాడు. 2011 లో యువజన శ్రామిక రైతు (వై.యస్.ఆర్) కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చేయాలని నిర్ణయించినపుడు దాని వలన ఆంధ్రప్రదేశ్ చాలా నష్టపోతుందని తీవ్రంగా విభేదించి దీక్షలు చేశాడు. 2014 సార్వత్రిక ఎన్నికలలో తన రాజకీయ ప్రత్యర్థి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షుడిగా ఉన్న తెలుగుదేశం పార్టీ చేతిలో అతిస్వల్ప ఓట్ల శాతం (1.25) తో పరాజయం పొంది ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలోకి అడుగుపెట్టాడు.

రాష్ట్ర విభజనకు సంబంధించిన విభజన హామీలను నెరవేర్చకపోవడం, ప్రత్యేకహోదాను ఇవ్వకపోవడం వంటి విషయాలలో తీవ్రంగా విభేదించి, 5 సంవత్సరాలు తెలుగుదేశం ప్రభుత్వంతో పోరాడి, ప్రజలలో ప్రత్యేకహోదాపై అవగాహన కల్పించాడు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ వారి బాధలను అతి దగ్గరగా తెలుసుకునేందుకు ప్రజాసంకల్పయాత్ర పేరుతో ఇడుపులపాయలో

2017 నవంబరు 16 న ప్రారంభించి 2019 జనవరి 19న శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురంలో ముగించాడు.

14 నెలల పాటు రాష్ట్రంలోని 13 జిల్లాలోని 125 నియోజకవర్గాల్లో 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజలకు దగ్గర అయ్యాడు.

ప్రత్యేకహోదా సాధించాలనే తపనతో, ప్రత్యేకహోదా సాధన పోరాటంలో భాగంగా మార్చి 18వ తారీఖున పార్లమెంటులో తన ఎంపీలతో ఎన్డీయే ప్రభుత్వంపై మొట్టమొదటి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టడమే కాకుండా, అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగకపోవడంతో తన ఎంపీల చేత ఏప్రిల్ 6వ తేదీన రాజీనామా చేయించి వారిచేత ఢిల్లీలోని ఏపీ భవన్ వద్ద నిరాహార దీక్షను చేపట్టించి ప్రజల మనోగతం ప్రపంచానికి తెలిసేలా చేశాడు.

తాను చేసే ప్రత్యేకహోదా పోరాటాన్ని మెచ్చి రాష్ట్రంలోని అన్ని విపక్ష పార్టీలు, ప్రత్యేకహోదా సాధన సమితి లాంటి అనేక ప్రజా సంఘాలు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికాయి.

2019 ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో 175 శాసన సభ స్థానాలకుగాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 151 స్థానాలు రికార్డు స్థాయిలో గెలిచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యాడు.

2019 సాధారణ ఎన్నికల్లో ఆయనే ఆంధ్రప్రదేశ్ లో అత్యధిక మెజారిటీ (90000) సాధించిన శాసన సభ్యుడు. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి, 2019, మే 30 న ఆంధ్రప్రదేశ్(నవ్య) రెండవ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. 25మంది మంత్రులతో మంత్రివర్గం ఏర్పాటు చేశాడు.

ఉభయసభలనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ గవర్నరు 2019 జూన్ 14 నాడు ప్రసంగించాడు. దానిలో ముఖ్యమైన నవరత్నాలను ప్రస్తావించాడు.

**'నవరత్నాలు'**

వైఎస్ఆర్ రైతు భరోసా

వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ,

అమ్మ ఒడి

ఫీజు రీయింబర్స్మెంటు

వైఎస్ఆర్ పింఛన్లు

పేదలందరికీ గృహాలు

యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పన

వైఎస్ఆర్ ఆసరా - వైఎస్ఆర్ చేయూత

దశల వారీగా మద్యనిషేధం

**జలయజ్ఞం - ముఖ్య నిర్ణయాలు లేక ప్రతిపాదనలు**

వైఎస్ఆర్ పింఛను మొత్తాన్ని రూ. 2250/- లకు పెంచడం. ఆశా వర్కర్ల జీతాలను రూ.3000/- నుండి రూ. 10,000/-లకు పెంచడం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2020-21 విద్యాసంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలలో 1-6 తరగతులకు మాధ్యమంగా తెలుగు తొలగించి దాని స్థానంలో ఆంగ్లం ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. తదుపరి సంవత్సరాలలో పై తరగతులకు విస్తరించబడుతుంది.

జగన్ ప్రభుత్వం నియమించిన జియన్ఆర్ కమిటీ రాజధాని వికేంద్రీకరణ ను సూచించింది. దీనిలో భాగంగా అమరావతి తో పాటు, విశాఖపట్నం, కర్నూలు ను రాజధాని కార్యకలాపాలు జరిగే ప్రదేశాలుగా గుర్తించారు. దీనికి అమరావతి రాజధాని ప్రాంతం రైతులనుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయింది.

చట్టానికి గవర్నర్ ఆమోదముద్ర వేసినా, న్యాయవివాదాలు తలెత్తినందున హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం యథాతథ స్థితి కొనసాగుచున్నది.

**తండ్రిని మించిన విజేతగా..**

ఒంటరిగా పోటీ చేయాలి.. సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి.. తొలి నుంచి వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి విధానం ఇదే. నవ్యాంధ్రలో జరిగిన తొలి ఎన్నికల్లోనూ.. ప్రస్తుత ఎన్నికల్లో కూడా ఏ పార్టీతోనూ పొత్తు లేకుండా ఒంటరిగా బరిలో దిగటం వెనక లక్ష్యం ఇదే!

2014లో కచ్చితంగా గెలుస్తామన్న ధీమాతో ఉన్న జగన్.. ఎన్నికలు సమీపించాక పరిస్థితులు మారుతున్నా వ్యూహాలు మార్చుకునేందుకు ఆసక్తి చూపలేదు. ఆ ఎన్నికల్లో 67 స్థానాలకే పార్టీ పరిమితం కావడంతో ఈ ఐదేళ్లలో అనేక దిద్దుబాటు చర్యలు తీసుకున్నారు. నాటి ఓటమికి కారణాలను విశ్లేషించుకుని, వాటి నుంచి పాఠాలు నేర్చుకుంటూ ముందుకు సాగారు.

క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులపై శ్రద్ధ పెడుతూ.. పార్టీలో మార్పులు చేసుకుంటూ వచ్చారు. వ్యూహాత్మక ప్రణాళికలతో, సకల అస్త్రశస్త్రాలతో 2019 ఎన్నికల బరిలోకి దిగి గతంలో తన తండ్రి రాజశేఖరరెడ్డిని మించిన మెజారిటీ విజయం నమోదు చేశారు.

తండ్రి అడుగు జాడల్లో 2009లో జగన్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రంగ ప్రవేశం చేశారు. ఆ ఏడాదే వైఎస్ మృతి చెందడంతో రాజకీయంగా అనుకోని ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

జగన్‌ని ముఖ్యమంత్రిని చేయాలని అప్పట్లో సంతకాల సేకరణ జరగడం.. పలువురు ఎమ్మెల్యేలు, నేతలు ఆయనకు మద్దతుగా నిలవడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయం కొన్ని నెలలపాటు జగన్ చుట్టూనే నడిచింది.

తన తండ్రి అకాల మృతిని తట్టుకోలేక ప్రాణాలు వదిలిన అభిమానుల కుటుంబాలను పరామర్శించేందుకు జగన్ చేపట్టిన ఓదార్పు యాత్రకు మంచి స్పందన రావడంతో రాజకీయంగా మళ్లీ ఆయన చర్చల్లో నిలిచారు.

కాంగ్రెస్ అధిష్ఠానం అనూహ్యంగా 2010 నవంబరు 25న రోశయ్యను తొలగించి కిరణ్‌కుమార్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసింది. అదే సమయంలో జగన్ ఓదార్పు యాత్రకు అభ్యంతరం తెలిపింది.

ఈ రెండు పరిణామాల నేపథ్యంలో కిరణ్ సీఎంగా నియమితులైన నాలుగు రోజులకే 2011 అక్టోబరు 29న జగన్ కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ ద్వారా గెలిచిన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. తర్వాత ఓదార్పు యాత్రను కొనసాగిస్తూ.. 2011 మార్చిలో యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్‌సీపీ–వైకాపా) ప్రారంభించారు.

### ప్రతి అక్కకు.. ప్రతి చెల్లెమ్మకు..ప్రతి అవ్వకూ..

ప్రతి తాతకూ.. ప్రతి సోదరుడికీ.. ప్రతి స్నేహితుడికీ.. మీ అందరి ఆప్యాయతలకు రెండు చేతులు జోడించి, శిరసు వంచి, పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకొంటున్నా.. అంటూ ప్రసంగాలు ప్రారంభించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

### సమగ్ర అధ్యయనం

ప్రజా సమస్యలు, రాష్ట్రంలో ప్రధాన అంశాలపై ఆయా రంగాల నిపుణులతో చర్చించి, సమగ్రంగా అధ్యయనం చేస్తుంటారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు, ప్రత్యేక హోదా అంశాలపై పట్టు పెంచుకుని అసెంబ్లీలోనూ, బయటా పలు సందర్భాల్లో ప్రసగించారు. యువభేరీ సదస్సులతో ప్రత్యేక హోదాపై యువతకూ అవగాహన కల్పించారు.

### సాదాసీదా ఆహార్యం

చూడడానికి సాదాసీదాగా ఉంటారు. జనంలోకి వచ్చినప్పుడు పూర్తి తెలుపు రంగు చొక్కా ధరిస్తారు. 'అన్నా, వాట్ సర్'.. ఇవి రెండూ ఊతపదాలు. కలిసిన

వాళ్లు చిన్నవాళ్లయితే పేరుతోనూ, పెద్దవాళ్లయితే 'అన్నా' అని పిలవటం అలవాటు.

## వ్యాయామంతో దినచర్య ప్రారంభం

ఉదయం 4:30 గంటలకే జిమ్‌లో వ్యాయామంతో దినచర్య ఆరంభం. తర్వాత పత్రికలు చూస్తారు. 9-9:30 నుంచి పార్టీ కార్యాలయంలో సందర్శకులు, పార్టీ నేతలను కలుస్తుంటారు.

## మొండిగా ముందుకు

ఎదుటి వారితో (ముఖ్యంగా కొత్తవారితో) ఎక్కువ సేపు మాట్లాడరంటారు. ప్రత్యర్థుల విమర్శలపై సకాలంలో స్పందించరు. మొండిగా ముందుకు వెళతారనీ, ఎలాంటి ఇబ్బందులు వచ్చినా పంథా మార్చుకోరనీ ప్రతీతి.

## బ్లాక్ టీ..

మితాహారి. బ్లాక్ టీ ఎక్కువగా తీసుకుంటారు. మధ్యాహ్నం ఒకటి రెండు పుల్కాలతో భోజనం పూర్తి. పెరుగు ఇష్టంగా తింటారు. ఆదివారం కుటుంబ సభ్యులతో గడిపేందుకే ఇష్టపడతారు. అత్యవసరమైతే తప్ప ఆ రోజు ఎవరినీ కలవరు, కార్యక్రమాలూ పెట్టుకోరు.

## వైఎస్సార్ పెన్షన్ల పై తొలి సంతకం

నవరత్నాలు హామీలో భాగంగా పెన్షన్లను మూడు వేలకు పెంచుతూ సీఎంగా జగన్ తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 3,648కి.మీ పాదయాత్ర చేసి రాష్ట్రమంతా పర్యటించానని, తన పాదయాత్రలో పేదలు పడిన కష్టాలను చూశానని చెప్పారు.

"ఆ కష్టాల చూసే ఒక ముఖ్యమంత్రిగా ఈ వేదికపై మీ అందరికీ నేను ఉన్నానని మాటిస్తున్నా. అందరి ఆశలు, ఆకాంక్షలు పరిగణనలోకి తీసుకుంటూ, రెండు పేజీలతో మేనిఫెస్టో తీసుకొచ్చాం. అందులో ఉన్న ప్రతి అంశాన్ని సీఎంగా నెరవేర్చుతానని మాట ఇస్తున్నా. నవరత్నాలు హామీలో భాగంగా పెన్షన్లను మూడు వేలకు పెంచుతున్న ఫైల్ మీద తొలి సంతకం పెట్టబోతున్నాను." అని తెలిపారు.

మొదటిగా రూ.2,250లతో పెంచిన పెన్షన్‌ను ప్రారంభించి, వచ్చే ఏడాది రూ.2,500, ఆ తర్వాత రూ.2,750, ఆ తర్వాతి ఏడాది రూ.3000లకు పెంచుతామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను నేరుగా ఇంటింటికి అందించేందుకు కొత్తగా ప్రతీ గ్రామంలో 50 ఇళ్లకు ఒక గ్రామ వాలంటీర్‌ను నియమిస్తామని ప్రకటించారు. ప్రతీ వాలంటీర్‌కు రూ. 5వేలు వేతనంగా ఇస్తామని చెప్పారు. ఆగస్టు 15 వరకు ఈ వ్యవస్థను అమలు చేస్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలు ఎవరికీ అందకపోయినా నేరుగా సీఎం కార్యాలయానికి ఫోన్ చేసి చెప్పేలా కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. లంచాలు లేని పారదర్శక పాలనను తీసుకొస్తామని చెప్పారు.



## ( 37వ, పేజీలోని భాగం తరువాత )

భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రంగా జీవించేందుకు కొన్ని హక్కులుంటాయి. కానీ అనేక సందర్భాల్లో ఆ హక్కులను ఎవరూ గౌరవించడం లేదు. సాటి మనిషిని మనిషిగా కూడా చూడడం లేదు. కొన్ని సందర్భాల్లో సమాజం కూడా ఈ హక్కులను హరించివేస్తోంది. పరువుహత్య, జాతి వివక్ష హత్య, అత్యాచార ఘటనలు.. ఇలా అనేకరకాల వార్తలు మనం చూస్తునే ఉన్నారు.

కొంతమంది మనుషుల్లో ఇంకా జాతి, భాష, కులమతాల జాఢ్యం వీడలేదు. వీటి కారణంగానే మానవ విలువలు అడుగంటిపోతున్నాయి. కొంతమంది సంఘసంస్కర్తల కృషి ఫలితంగా మానవ హక్కులు ఉద్భవించాయి. మనుషుల జీవితాలకు తగిన భద్రత కల్పిచేందుకు 1948 డిసెంబర్‌న ఐక్యరాజ్యసమితి 'విశ్వమానవ హక్కుల ప్రకటన' చేసింది.

సమాజంలోని కొందరు ఉన్నత వర్గీయులు మిగతా వారికన్నా తాము ఎంతో అధికులమనే దురహంకారం, ఆభిజాత్యాలను కలిగి ఉండటం మానవ హక్కుల ఉల్లంఘనకు దారితీస్తోంది. ఈ ఆధిక్యతా వాదమే– బానిసత్వం, అస్పృశ్యత, జాతి, లింగ, మత, భాషాపరమైన అమానుషాలకు కారణమవుతోంది.

1857లో 'డ్రెడ్ స్కాట్ వర్సెస్ శాండ్ ఫోర్డ్' కేసులో అమెరికా సుప్రీంకోర్టు అక్కడి నల్లజాతీయులు దేశ పౌరులు కారని తీర్పు చెప్పిందంటే– జాత్యహంకారం ఎంతగా జీర్ణించుకుపోయిందో అర్థం చేసుకోవచ్చు. తరవాత 1886లో అదే కోర్టు అమెరికా కంపెనీలకు దేశ పౌరసత్వం కల్పించింది.

అమెరికాలో నల్లజాతివారికన్నా ముందుగా కంపెనీలకు పౌరసత్వ హక్కులు లభించాయి. మనుషులకన్నా కంపెనీలే అధికమంటున్న ఆ తీర్పుకన్నా దారుణం మరొకటి ఉండదు. ఇటువంటి దురాగతాలను నివారించడానికి ఐరాస మానవ హక్కుల ప్రకటన మనుషులంతా సమానులేనని ఉద్ఘాటించింది.


మానవ హక్కులు ప్రాథమిక హక్కులే. వాటిని ఎవరూ హరించలేరు. ప్రజాప్రయోజనాల కోసం ఎంతో అవసరమైతే తప్ప ప్రభుత్వాలూ వాటిని సస్పెండ్ చేయలేవు.

ఈ ప్రకటన ప్రధాన ఉద్దేశం ప్రతి ఒక్కరూ ఏ విధమైన వివక్ష లేకుండా ప్రశాంతంగా జీవించాలి. జాతి, మత, రాజకీయ, వ్యక్తిగత కారణాలతో ప్రజలు ఇబ్బందులకు గురి కారాదు.

### మానవహక్కుల ప్రధాన లక్ష్యాలు...

1. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ, ఇతర కారణాలతో వివక్ష లేని జీవనం గడపాలి.
2. చిత్రహింసలు, క్రూరత్వం నుంచి బయటపడడం.
3. వెట్టిచాకిరీ, బానిసత్వం వంటి దురాచారాల నుంచి రక్షణ పొందడం.
4. నిర్బంధం లేని జీవన విధానం ఉండాలి.
5. స్వేచ్ఛగా స్వదేశంలో, విదేశాలలో పర్యటించే హక్కు ఉండాలి.
6. సురక్షిత ప్రాంతాలలో జీవించే హక్కు ఉండాలి.
7. బలవంతపు పనుల నుండి విముక్తి లభించాలి.
8. విద్యా హక్కు ద్వారా పిల్లలకు స్వేచ్ఛ ఉండాలి.
9. భావప్రకటన, స్వాతంత్ర్యపు హక్కు ఉండాలి.
10. ఏ మతాన్నైనా స్వీకరించే హక్కు ఉండాలి.

ఇలాంటి వాటిని ఎవరైనా ఉల్లంఘించి కష్టనష్టాలకు గురి చేసినపుడు బాధితులు ప్రత్యేక కోర్టులు, మానవ హక్కుల కమిషన్‌లను ఆశ్రయించవచ్చు. రాజ్యాంగంలోని నియమ నిబంధనలు మానవ హక్కుల పరిరక్షణకు దోహదపడుతాయి.



# రూ.6 కోట్ల స్వంత డబ్బుతో ప్రభుత్వ బడి కట్టించాడు: శెభాష్ సుభాష్ రెడ్డి

**" నాన్నా... నిజంగా ' శ్రీమంతుడు ' సినిమాలోలా ఉన్నదాంట్లోంచి ఊరికి సాయం చేసేవాళ్లుంటారా? " అన్న కొడుకు ప్రశ్నకు ' అవును ' అంటూ బదులిస్తూనే ఆ పని చేసి చూపించారాయన !**



దాదాపు అక్షరాలా 6 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఆధునిక సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాల కట్టించారు. పూర్వ విద్యార్థులతో కలిసి డబ్బులు సేకరించి స్కూలు బాగోగులూ కూడా చూసుకుంటున్నారు ... కామారెడ్డి జనగామ గ్రామానికి చెందిన తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి.

సుభాష్‌రెడ్డిది తెలంగాణ, బీబీపేట మండలంలోని జనగామ గ్రామం. మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో పుట్టారు. ప్రస్తుతం బిల్డర్‌గా చేస్తూ హైదరాబాద్‌లో స్థిరపడ్డారు.

మూడేళ్లకిందట కుటుంబంతో కలిసి ఓసారి సొంతూరుకు బయలుదేరారు. దారిలో తండ్రీకొడుకులు సరదాగా కబుర్లు చెప్పుకుంటుంటే మధ్యలో ' శ్రీమంతుడు ' సినిమా టాపిక్ వచ్చింది.

" ఆ సినిమాలోని హీరోలా ఎంత డబ్బులున్నా నిజ జీవితంలో ఎవరు సాయం చేస్తారు నాన్నా ? అన్నాడు కొడుకు నిహాంత్. ఆ మాటలు సుభాష్‌రెడ్డిని ఎంతో ఆలోచనలో పడేశాయి. " ఎవరో ఎందుకు ఆ పని నేనే చేయొచ్చుగా ? " అని మనసులో అనుకున్నారు.

అప్పుడే ఓరోజు చిన్ననాటి స్నేహితులతో కలిసి తను చదువుకున్న బీబీపేట ప్రభుత్వ పాఠశాలకు వెళ్లారు. బడి గోడలు పాడుబడి దాదాపుగా శిథిలావస్థకు చేరడం చూశారు.

" అరె మనం చదువుకొనేటప్పుడు వచ్చని చెట్లతో కళకళలాడుతూ ఉండే స్కూలు ఇలా అయ్యిందే. ప్చ్ ... విద్యార్థులకు ఎంత ఇబ్బందో' అని బాధపడ్డారు ! మనసులో చేయాలనుకున్న సాయమేదో తాను చదివిన స్కూలుకే అందించాలని గట్టిగా నిర్ణయించుకున్నారు.

కొత్త పాఠశాల నిర్మాణానికి దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు బడ్జెట్ ఖర్చు పెట్టాలని వేసుకున్నారు.

కానీ అత్యాధునిక సౌకర్యాలూ, కార్పొరేట్ హంగులతో స్కూలు మొత్తాన్ని ఏర్పాటు చేసే సరికి దాదాపు 6 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యింది ... అలా 2020లో పాఠశాల నిర్మాణం మొదలుపెట్టి ఈ ఏడాదే పూర్తి చేశారు.

తెలంగాణ మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డిల చేతుల మీదుగా పాఠశాల భవనాన్ని మొన్నీమధ్యే ప్రారంభించారు కూడా ! ... ఆ కార్యక్రమం అయ్యాక ప్రభుత్వ పాఠశాలను కట్టించిన

" సుభాష్ రెడ్డి "ని మెచ్చుకుంటూ ఆ వేడుకకు సంబంధించిన వీడియోని కేటీఆర్ ట్వీట్ చేశారు.

అది చూసిన సినీ హీరో మహేష్‌బాబు " ఈ స్కూలు వెనక శ్రీమంతుడు సినిమా ప్రేరణ ఉందని తెలిసి ఏం చెప్పాలో తెలియనంతగా కదిలిపోయాను. సుభాష్ రెడ్డి గారూ ... మీరే నిజమైన హీరో. మీలాంటి వ్యక్తుల అవసరం మనకెంతో ఉంది " అంటూ రీ-ట్వీట్ చేశారు !

## స్కూలు ఎలా ఉంటుందంటే ...

" ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల " అన్న ఒక్క బోర్డు తప్పిస్తే అచ్చంగా ఇంటర్నేషనల్ స్కూల్‌లానే ఉంటుందీ బడి. పాత స్కూలు మొత్తాన్ని పడగొట్టి సరికొత్తగా నిర్మించారు. దాదాపు 3 ఎకరాల విస్తీర్ణంలో 32 విశాలమైన గదులతో ఉంటుంది.

చక్కని ఫర్నిచర్ ఉన్న తరగతి గదులతో పాటు నాలుగు ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, మీటింగ్ హాల్, భోజనశాల, గ్రంథాలయం, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా మరుగుదొడ్లు, మంచి నీటి వసతులు ... ఇలా అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయి.

ఇందులో ... మొత్తం 661 మంది విద్యార్థులుండే ఈ బడిలో పిల్లలు హాయిగా చదువుకోవడానికి కావాల్సిన అన్ని రకాల ఏర్పాట్లూ చేశారు !

## ఇదీ సుభాష్ రెడ్డి లక్ష్యం !

తాను పెద్ద చదువులు చదువుకోక పోయినా ఆసక్తి ఉన్న పిల్లలకు సాయం అందించాలనేఉద్దేశంతో సుభాష్ రెడ్డి ఇదివరకే ఊళ్లో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. స్కూలు నిర్మాణం చేసి వదిలిపెట్టకుండా

**( తరువాతి భాగం 47వ, పేజీలో )**

**( 38 వ, పేజీలోని భాగం తరువాత )**

చల్లా సొంత గ్రామము అవుకు పక్కన ఉప్పలపాడు. పక్కనే కొండమనాయిని పల్లె. ఈ పల్లె వాస్తవ్యుడు చెందిన ఆకుల నర్సిరెడ్డికి చిన్నపరెడ్డికి మధ్య కాలక్రమంలో ఆధిపత్య పోరు ఏర్పడింది.

ఇదే క్రమంలో మరోవైపు పక్క ఊరు చెన్నంపల్లికి చెందిన బిజ్జం సత్యంరెడ్డికి చిన్నపరెడ్డికి మధ్య కూడా ఆధిపత్య పోరు నడిచింది .

ఈ పరిస్థితుల్లో అనివార్యంగా అక్కడ ఫ్యాక్షన్ పురుడు పోసుకుంది. కొంతకాలానికి చిన్నపరెడ్డి హత్యలో ప్రత్యక్షంగా పాల్గొన్న ముగ్గురు వ్యక్తులు చంపబడ్డారు. రామకృష్ణారెడ్డి కొద్ది రోజులు జైలుకు వెళ్ళాడు కానీ కేసు నిరూపించబడలేదు.

## రాజకీయరంగంలో

1983లో టీడీపీ ఆవిర్భావం జరిగింది. రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. సీమలో ఆధిపత్య పోరుకి పార్టీలు వేదిక అయ్యాయి. ఈ సమయంలో ప్రత్యర్థి బిజ్జం వర్గం కాంగ్రెసులోనే ఉండటం మూలాన, చల్లా టీడీపీలో చేరారు.

ఇది ప్రత్యక్ష రాజకీయ ప్రవేశం. 1983 – 2020 వరకు మూడు సార్లు ఎమ్మెల్యేగా (1983–1999–2004) వివిధ నియోజక వర్గాల నుండి గెలుపొందారు. మరణించే నాటికి ఎమ్మెల్సీగా కొనసాగారు.

ముఖ్యంగా సీమ ప్రాంతంలో ఎన్నికలు అంటే అది కొదమ సింహాల పోరు! గెలిచినా ఓడినా ఒకటే విలువ! తోడుగా ఫాక్షన్ పంజా. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఓటమి అనేది వెనకడుగు కాదు. ఎవ్వరి బలాబలాలు వాళ్లకి ఉంటాయి.

1983 ఎన్నికల్లో టిడిపి నుండి పోటీచేసి పాణ్యం ఎమ్మెల్యేగా గెలిపొందారు. నిత్యం ప్రజలతో మమేకమై రోడ్లు, తాగునీరు, విద్యుత్ వివిధ అభివృద్ధి

కార్యక్రమాలకు పెద్దఎత్తున శ్రీకారం చుట్టారు.

1989లో డోన్ అసెంబ్లీ స్థానం పోటీ చేసి ఓటమి పాలయ్యారు.అయినప్పటికీ ప్రజల మధ్యే తిరిగారు. 1991లో నంద్యాల పార్లమెంట్ అభ్యర్థిగా టిడిపి నుండి బరిలో నిలిచి, కాంగ్రెస్ అభ్యర్థి గంగుల ప్రతాపరెడ్డి చేతిలో ఓటమి చవిచూశారు.కానీ నిరాశ చెందలేదు.

1994లో కోవెలకుంట్ల అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి సిట్టింగ్ ఎమ్మెల్యే చేతిలో ఓడిపోయారు. 1999ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందారు. 2004 ఎన్నికల్లో కోవెలకుంట్ల నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి విజయం సాధించారు. భారీ మెజార్టీతో విజయం సాధించారు.

2009లో ఓటమి పాలయ్యారు. 2014 ఎన్నికల్లో ప్రధాన పార్టీల నుంచి టికెట్ రాకపోవడంతో టీడీపీలో చేరి ఆ పార్టీ అభ్యర్థి బీసీ జనార్దనరెడ్డిని ఒంటి చేత్తో గెలిపించారు.

ఆ తర్వాత టీడీపీ ప్రభుత్వంలో ఏపీ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేశారు. అనంతరం 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆ పదవికి, పార్టీకి రాజీనామా చేసి.. వైసీపీలో చేరారు.

### జీవిత కల హోంమంత్రి

చల్లా రామకృష్ణారెడ్డి మంచి వాగ్ధాటి ఉన్నవాడు. పంచ్ లతో జనాన్ని ఆకర్శించగలడు. ప్రతి వ్యూహ ప్రతి వ్యూహాలు ప్రదర్శించగలడు. అన్నీ ఉన్నా అమాత్యుడు అనిపించుకోవాలానే తన ఆశయం నెరవేర్చుకోలేక పోయాడు.

రాజకీయాల్లో చెప్పుకోదగిన క్యాబినెట్ పదవులు చేపట్టక పోయినా రాష్ట్ర స్థాయిలో అందరికీ సుపరిచితమైన వ్యక్తి చల్లా. మంత్రి పదవి అతడికో లెక్కకాదు. పదవి లేకపోయినా అంతటి శక్తి ఉన్నవాడే.కానీ రాజకీయ ఎత్తుగడలో అదృష్టమో తెలియదు కానీ, అన్నివిధాలా అర్హుడు అయినప్పటికీ మంత్రి కాలేక పోయాడు.

ఎన్టీఆర్ హయాంలోనే మంత్రి అవుతానని ఆశపడ్డాడు కానీ ఎన్టీఆర్ కర్నూల్ జిల్లా నుండి ఎవరిని మంత్రి వర్గంలోకి తీసుకోలేదు .

### నటుడుగా

చల్లాకు సినిమాలపై విపరీతమైన మక్కువ. 1987లో సీటు రాలేదు. కొంత విరామం దొరికి నట్టయ్యింది. అందుకే తన మక్కువను నెరవేర్చుకునే ప్రయత్నానికి శ్రీకారం చుడుతూ తానే రచయితగా నిర్మాతగా జంద్యాల దర్శకత్వంలో 'సత్యాగ్రహం'. సినిమాలో కథానాయకుడుగా నటించాడు. సరిత కథానాయిక. సినిమాకు పాటలు, శ్రీశ్రీ, వేటూరి రాశారు. సంగీతం రమేష్ నాయుడు సమకూర్చారు.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి మరణం తర్వాత జన్మించిన మహాయోధుడు సై సైరా చిన్నపరెడ్డి. ఈ కథ వెలుగులోకి రావలసిన అవసరం ఉంది.

### జనం కోసం

చల్లా రామకృష్ణారెడ్డి రాజకీయ నాయకుడి హోదాలో మాత్రమే కాదు, వ్యక్తిగతంగా పదవి ఉన్నా లేకపోయినా ప్రజలకు చేదోడు వాదోడుగా ఉన్నాడు.పల్లెల్లో జనాలకు తానో పెద్దమనిషిగా ముందుండి ధైర్యం అందించాడు.తనను నమ్మిన వాళ్ళను బలమై బలగమై నడిపించాడు. నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నాడు.

గుడులు గోపురాలకు స్థల దాతగానే కాదు, గుడి నిర్మాతగా కూడా వ్యవహారించాడు. నేటికీ పండిన పంటలో ఒక వంతు నిరుపేదలకు కేటాయించబడుతుంది. ప్రతి పండుగకు పేదలకు వస్త్ర దానం ఉంటుంది.

కుటుంబం **(10వ, పేజీ తరువాత...)**

చల్లా రామకృష్ణారెడ్డి ఇంట్లో అందరికీ పెద్దన్న. వీళ్ళు మొత్తం నలుగురు అన్నాదమ్ముళ్లు. అందరూ అవుకులోనే నివసిస్తారు. చల్లా సతీమణి శ్రీదేవి. ఈ దంపతులకు ఇద్దరు కొడుకులు.... భగీరథరెడ్డి, విఘ్నేశ్వర్ రెడ్డి. ఇద్దరు కూతుళ్లు..... బృంద, పృథ్వీ.

**శివైక్యం**

డిసెంబర్ 13 వ తేది 2020 న కరోనాతో బాధ పడుతున్న చల్లా... అపోలో ఆస్పత్రిలో చేరారు. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ జనవరి 1,2021 న తెల్లవారు జామున శివైక్యం పొందారు

"జనజీవన సమాజంలో సింహంలా ఒక దశాబ్దం జీవించు చాలు " అని చెప్పుకున్న చల్లా సింహంలాగే జీవించి వెళ్ళిపోయాడు. ❉

## అరుదైన విద్యావేత్త 'కట్టమంచి'

ప్రముఖ విద్యావేత్త... మహావక్త.. విమర్శకుడు... రచయిత.. ఆర్థిక శాస్త్రప్రావీణ్యుడు...రాజనీతి తత్వజ్ఞుడు.... ఎందరో రచయితలను ప్రోత్సహించిన సాహితీ ప్రియుడు... ఆయన ఎవరో కాదు... ఆయనే.... ఆంధ్ర విశ్వ విద్యాలయ నిర్మాత కట్టమంచి రామలింగారెడ్డిగారు. విద్యావ్యాప్తి కోసం... హరిజ నోద్ధరణ కోసం... మహిళా అభ్యుదయం కోసం.... నిబద్ధ రాజకీయాల కోసం... పెత్తందారీ నిర్మూలన కోసం...తన జీవిత కాలాన్నే అంకితం చేసిన మహోన్నతుడాయన... కేంబ్రిడ్జి యూనివర్శిటీలోని 'లిబరల్‌క్లబ్'కు కార్యదర్శిగా ఎన్నికైన తొలి భారతీయుడు కట్టమంచి... బ్రిటీష్‌ప్రభుత్వంచే "సర్" అనే బిరుదుపొందిన జాతీయోద్యమ నాయకులాయన.... 'ముసలమ్మ మరణం' అనే కావ్యాన్ని, 'కవిత్వతత్వ విచారం' అనే విమర్శనా గ్రంథాన్ని అందించిన కళా ప్రపూర్ణుడు కట్టమంచి రామలింగారెడ్డి. ఆయనను అందరూ సర్ సి.ఆర్.రెడ్డి అని పిలుస్తారు.



**45వ, పేజీ తరువాత...)**

నిర్వహణ బాధ్యతలు చేపట్టేందుకు పూర్వ విద్యార్థులను భాగస్వాములను చేస్తూ ' కార్పస్ ఫండ్ ' ఏర్పాటు చేశారు.

ఇప్పటి వరకూ దాదాపు రూ.కోటిన్నర సేకరించారు. ఆ నిధులను బ్యాంకులో స్కూలు పేరుతో జమ చేసి వచ్చే వడ్డీని పాఠశాల బాగోగులకు వెచ్చిస్తారట.

నిరుపేద విద్యార్థుల చదువులకూ వీలైనంత సాయం అందించడానికి మేం ఎప్పుడూ సిద్ధమే అంటున్నారు సుభాష్‌రెడ్డి.

లాక్‌డౌన్ తర్వాత ఇటీవల ఈ స్కూలుకొచ్చిన విద్యార్థుల ఆనందానికి అవధుల్లేవు. ఏడాదిక్రితం పాడుబడిన స్థితిలో ఉన్న తమ పాఠశాల ఇంత కొత్తగా మారిపోవడం చూసి ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు.

ఇరుగూ పొరుగూ అందరూ మారిపోయిన తమ స్కూలు గురించి మాట్లాడుకుంటుంటే చాలా గర్వంగా ఫీలవుతున్నామంటున్నారు ఈ బడి పిల్లలూ, ఉపాధ్యాయులూ ! ❉

| | OC | BC, SC ST |
|---|---|---|
| FATHER'S YEARLY INCOME | 1,00,000 | 1,00,000 |
| STUDIED INTER IN | NARAYANA JUNIOR COLLEGE | NARAYANA JUNIOR COLLEGE |
| EAMCET RANK | 500 | 1,25,000 |

BUT BECAUSE OF RESERVATION THEY BOTH GOT SEAT IN THE SAME COLLEGE IN ENGINEERING

| | | |
|---|---|---|
| GATE RANK | 100 | 5000 |
| CUT OF MARK | 35 | 10 |
| RESULT | NOT QUALIFIED | GOT SEAT IN IIT |

ALTHOUGH BOTH THE STUDENTS STUDIED IN SAME ENGINEERING COLLEGE . WHY SHOULD BE RESERVATION FOR SC ST STUDENTS AGAIN IN GATE ???? R THE OC STUDENTS SO BLESSED WITH EXTRA MONEY AND BRAINS????

# తెలంగాణ సాయుధ పోరాటయోధులు : ఆరుట్ల

ఆరుట్ల రామచంద్రారెడ్డి తెలంగాణ సాయుధ పోరాటయోధులు. ఆయన 1962 లో సి.పి.ఐ పార్టీ తరఫున భువనగిరినియోజక వర్గ ఎమ్.ఎల్.ఎ.గా గెలిచి, ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేశారు.

## జీవిత విశేషాలు

ఆయన 1909లో భువనగిరి తాలూకాలోని కొలనుపాక గ్రామంలో జన్మించారు. హైదరాబాద్‌లోని రెడ్డి హాస్టల్‌లో ఉండి, నాంపల్లి హైస్కూల్‌లో మెట్రిక్ చదివారు. 1930లో జరిగిన "దండి సత్యాగ్రహం" ఉత్తేజితులయ్యారు. గాంధీజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడిచారు. 1931-33లో ఉస్మానియా యూనివర్శిటీలో చదివారు.



జాం ఆంధ్రమహాసభల్లో క్రియాశీలక ప్రతినిధిగా పనిచేశారు. 1945లో పాలకుర్తి కుట్ర కేసులో అరెస్టయి హైదరాబాద్ సెంట్రల్ జైలులో ఒక సంవత్సరం ఉన్నారు. తెలంగాణ పోరాట సమయంలో, 1947లో ఆంధ్ర ప్రాంతంలో జరిగిన మొదటి గెరిల్లా శిక్షణ తరగతికి హాజరయ్యారు.

ఈ శిక్షణ తర్వాత బందూకు పట్టుకొని సాయుధ పోరాటంలో సాగిపోయారు. ఈ పోరాట సమయంలో పోలీసులకు పట్టుబడి 1952 జనవరి వరకు నిర్బంధంలో ఉన్నారు.

1952లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ లిస్టులో పేరు లేకపోవడం వల్ల పార్టీ టికెట్ లభించలేదు. అయినా, నల్లగొండ జిల్లాలోని 14 శాసనసభ స్థానాలకు, 2 పార్లమెంట్ స్థానాలకు సి.పి.ఐ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విశేష కృషి సలిపారు. 1962 లో భువనగిరి శాసనసభ్యునిగా ఎన్నికైనారు.

## జాతీయోద్యమ ప్రభావం

1930 ఏప్రిల్‌లో గాంధీజీ దండి సత్యాగ్రహం ప్రారంభించారు. దేశమంతటా జాతీయ ఉద్యమం వాయువేగంతో విస్తరించింది. విప్లవ వీరులైన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ఉరికంబాలకు ఎక్కి ప్రాణత్యాగం చేశారు. తెలంగాణ ప్రాంతం నుంచి కాంగ్రెసువాద్లు.. రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి కాకినాడ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. బ్రిటిషర్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నాడు స్వదేశీ లీగ్ పేరుతో హైదరాబాద్‌లోని వికాజీ హోటల్ (అబిదాషాపు) ఆవరణలో బహిరంగ సభలు నిర్వహించేవారు.

ఈ జాతీయోద్యమ ప్రభావం రామచంద్రారెడ్డిపై పడింది. కొత్వాల్ రాజా వెంకట్రామారెడ్డి హైదరాబాద్‌లో 'రెడ్డి బాలుర వసతి గృహం' స్థాపించి, ఎంతో అభివృద్ధి చేశారు. ఈయన సహకారంతో రామచంద్రారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు 'బాలికల వసతి గృహం' ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో ఇదే మొట్టమొదటి బాలికల వసతి గృహం.

## ఆంధ్ర మహాసభలు

1931-32లో ఆరుట్ల రామచంద్రారెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేరిన కాలంలోనే ఆర్య సమాజం, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్, ఆంధ్ర మహాసభ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1930లో మెదక్ జిల్లా జోగిపేటలో సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షతన ప్రథమాంధ్ర మహాసభ నిర్వహించారు. రావి నారాయణ రెడ్డి నాయకత్వంలో సైకిల్ యాత్రా దళంలో వలంటీరుగా పాల్గొని ఆరుట్ల రామచంద్రారెడ్డి ఈ సభకు హాజరయ్యారు.

ఆ తర్వాత 1944లో రావి నారాయణ రెడ్డి అధ్యక్షతన భువనగిరిలో 11వ ఆంధ్ర మహాసభ జరిగింది. దీనికి రామచంద్రారెడ్డి ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించి సభను విజయవంతం చేశారు. ఆంధ్ర మహాసభ మితవాద నాయకులైన కొండా వెంకట రంగారెడ్డి, మందుముల నర్సింగరావు భువనగిరి మహాసభను బహిష్కరించారు.

తమదే నిజమైన ఆంధ్ర మహాసభగా పేర్కొంటూ 1945లో వీరు పోటీగా మడికొండలో మరో ఆంధ్ర మహాసభ నిర్వహించారు. 1945లో రావి నారాయణ రెడ్డి అధ్యక్షతన ఖమ్మంలో 12వ ఆంధ్ర మహాసభ జరిగింది. పాలకుర్తి కుట్ర కేసులో ఏడాది పాటు హైదరాబాద్ సెంట్రల్ జైల్లో నిర్బంధంలో ఉండటం వల్ల రామచంద్రారెడ్డి ఈ సభకు హాజరు కాలేకపోయారు.

ఈ సమావేశంలో వెట్టిచాకిరీ రద్దు, రైతులు, హైదరాబాద్ సంస్థానంలో ప్రజారాజ్య స్థాపనకు సంబంధించిన తీర్మానాలు చేశారు. 1946లో నిజాం నవాబు ఆంధ్ర మహాసభలపై నిషేధం విధించాడు. మితవాద నాయకులు జమలాపురం కేశవరావు అధ్యక్షతన 1946లో కందిలో ఆంధ్ర మహాసభ నిర్వహించారు. ఇదే సంవత్సరం హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌పై నిజాం నిషేధం ఎత్తేశాడు. తర్వాత మితవాదుల ఆంధ్ర మహాసభ కాంగ్రెస్ పార్టీలో విలీనమైంది.

## హరిజనులు - దేవాలయ ప్రవేశ హక్కులు

అస్పృశ్యతా నివారణపై ఆంధ్ర మహాసభ వేదికల నుంచి తీర్మానాలు చేశారు. కొన్ని మహాసభల్లో సహపంక్తి భోజనాలు చేసేవారు. ఆ రోజుల్లో హరిజనులకు దేవాలయ ప్రవేశం ఉండేది కాదు. మూడో ఆంధ్ర మహాసభ పులిజాల వెంకట రంగారావు అధ్యక్షతన 1934లో ఖమ్మంలో నిర్వహించారు.

ఈ సభలో పాల్గొన్న ప్రతినిధుల్లో కొందరు సనాతన ధర్మ పారాయణులు ప్రత్యేక వంటలు చేయించుకొని, మడిబట్టలు ధరించి భోజనాలు చేశారు. ఆరుట్ల రామచంద్రారెడ్డి హరిజనులతో యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రవేశం చేయించారు.

భువనగిరి తాలూకాలోని పాముకుంట, జాల, కుర్రారం, నమిలె, బేగంపేట, రాజాపేట, నర్సాపురం, రేణుకుంట మొదలైన సుమారు 35 గ్రామాలకు చెందిన 400 మంది హరిజనులను సమీకరించి దీన్ని నిర్వహించారు.

కుర్రారం రంగారెడ్డి ఈ విషయంలో రామచంద్రారెడ్డికి విశేషంగా సహకరించారు. ఈ హరిజన సమూహాన్ని చూసి దేవాలయ పూజారులు ఎలాంటి అభ్యంతరం తెలపకుండా వారందరికీ తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. తెలంగాణా ప్రజల విముక్తి కోసం ఏవిధంగానైతే ఆరుట్ల రామచంద్ర రెడ్డి ❉

# ఈ సమస్యలే నన్ను చదివించి, ఐఏఎస్ చేశాయి - వేదితా రెడ్డి

ఈ సమస్యలే నన్ను చదివించి...వేదితా రెడ్డి శ్రీకాకుళం జిల్లాకు చెందిన శాంతి కుమార్తె వేదితా రెడ్డి 23 ఏళ్లకే ఐఏఎస్‌కు ఎంపికయ్యారు.

సివిల్స్ ఫలితాల్లో ఈమె 71వ ర్యాంకు సాధించారు. ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ అధికారి రెడ్డి నాగభూషణ్ రెడ్డి శాంతి కుమార్తె వేదితా రెడ్డి.

## చదువు :

తల్లి స్వస్థలం శ్రీకాకుళం. తండ్రి స్వస్థలం విజయనగరం. ఉత్తరాంధ్ర వెనకబాటుతనమే వేదితను సివిల్స్ వైపు అడుగులు వేసేలా చేసింది. దాద్రానగర్‌లో ఆరో తరగతి వరకు చదివిన వేదిత.. ఏడో తరగతి నుంచి 12వ తరగతి వరకు ఢిల్లీలోని సంస్కృతి పాఠశాలలో చదివారు.



నోయిడాలో 2013లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో బీటెక్ పూర్తిచేసి తొలిసారి సివిల్స్ రాసినా ఆశించిన ర్యాంకు రాలేదు.

## ఈ లక్ష్యం కోసం పనిచేస్తా..

“నేరుగా ఐఏఎస్ దక్కడం ఆనందంగా ఉంది. నాకు అమ్మానాన్నలే స్ఫూర్తి. ఏపీ క్యాడర్‌కే మొదటి ఆప్షన్ ఇచ్చా. రాష్ట్రంలో మా ప్రాంతం చాలా వెనకబాటుకు గురైంది.

మహిళల సాధికారత లక్ష్యంగా పనిచేయాల్సి ఉంది. పూర్తిస్థాయి సంతృప్తి ఉంటుంద నే సివిల్స్ లక్ష్యంగా చదివా” అని వేదితా రెడ్డి పేర్కొన్నారు. నన్ను కదిలించిన సమస్యలు ఇవే.. శ్రీకాకుళం జిల్లాలో నలుమూలలా పర్యటించాను..చాలా సమస్యలు కదిలించాయి.. వాటిని పరిష్కరించాలంటే ఐఏఎస్ ఒక్కటే మార్గం అందుకే పక్కా ప్రణాళిక, లక్ష్యంతో చదివాను..విజేతగా నిలిచా.మహిళలను ప్రోత్సహిస్తే అద్భుతాలే..వేదితా రెడ్డి వెల్లడించారు.

## నా లక్ష్యానికి మార్గం..

సివిల్స్.. దేశంలో అత్యున్నత సర్వీస్. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే ఈ పరీక్షకు ఎంతో డిమాండ్ ఉంది. దేశంలో అత్యుత్తమ ఉద్యోగాలు ఈ సర్వీస్‌తోనే సాధ్యం. ప్రజలకు నేరుగా సేవచేసే భాగ్యం దక్కుతుంది. అందుకే చాలామంది యువత సివిల్స్‌లో మెరుగైన ర్యాంకు సాధన కోసం తాపత్రయపడతారు.

రాత్రీపగలు శ్రమిస్తారు. రూ.లక్షల్లో వేతనాలు తీసుకున్న వారు సైతం ఉద్యోగాలు విడిచిపెట్టి సివిల్స్ సాధనకోసం తపిస్తారు. నాకు మాత్రం శ్రీకాకుళం జిల్లాలోని సమస్యలే కదిలించాయి. ఐఏఎస్ సాధనకు ప్రేరణ ఇచ్చాయి. అమ్మ (వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డిశాంతి) ఎంపీగా పోటీ చేసినప్పుడు ఎన్నికల ప్రచారం కోసం జిల్లా నలుమూలలా తిరిగాను. ప్రజలు సమస్యలు తెలుసుకున్నాను.

వారి జీవనాన్ని దగ్గరగా పరిశీలించాను. అలాంటి వారికి ప్రత్యక్షంగా సేవచేయాలంటే ఐఏఎస్ ఒక్కటే మార్గం అనిపించింది. అందుకే రాత్రీపగలు ప్రణాళికా బద్ధంగా చదివాను. అందుకే జాతీయస్థాయిలో71వ ర్యాంకు సాధించగలిగానంటూ రెడ్డివేదిత పేర్కొన్నారు. 23 ఏళ్లకే దేశంలోని అత్యంత

కీలకమైన ఐఏఎస్ బాధ్యతలు చేపట్టనున్న వేదితతో ఒక ప్రముఖ న్యూస్ చానెల్ నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూ..ఆమె మాటల్లోనే...

**ప్రశ్న: సివిల్స్‌లో విజయం సాధించాలంటే ఎటువంటి ప్రణాళిక అవసరం?**

**వేదిత:** ముందుగా సిలబస్, ఇంటర్వ్యూ వంటి పరీక్ష విధానాన్ని పూర్తిస్థాయిలో తెలుసుకోవాలి. విపరీతమైన పోటీ ఉండే పరీక్ష ఇది. ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ విభాగాల్లో ప్రణాళికతో ప్రిపరేషన్ ఉండాలి.

ఇష్టమైన, స్కోర్‌కు అవకాశం ఉన్న సబ్జెక్టును ఆప్షన్‌గా ఎంచుకోవాలి. అప్పుడే విజేతగా నిలవొచ్చు. ఎన్ని గంటలు చదివామన్నది కీలకంకాదు. చిత్త శుద్ధి, ఇష్టంతో చదవాలి. వేగత్వం, కచ్చితత్వం రెండూ విజయంలో కీలకం.

**ప్రశ్న: సివిల్స్‌పై ఎందుకు మీ దృష్టి మళ్లింది?**

**వేదిత:** ఇంజినీరింగ్ పూర్తి చేసిన తరువాత శ్రీకాకుళం జిల్లాలో అమ్మ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాను. గ్రామాల్లో ప్రజలు సమస్యలు ప్రత్యక్షంగా పరిశీలించాను.

ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రవేశపెడుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఆశించిన ప్రయోజనాలు కనిపించటం లేదు. ప్రజలకు ప్రత్యక్షంగా సేవ చేయాలంటే సివిల్స్ ఒక్కటే మార్గం.

అందుకే సివిల్స్‌పై నేను దృష్టి పెట్టాను. మా నాన్న నాగభూషణరావు సైతం ఐఎఫ్ఎస్ అధికారి. ఆ ప్రభావం కూడా నాపై పడింది.

**ప్రశ్న: ప్రస్తుతం మహిళలకు విద్యలో ఎలాంటి ప్రోత్సాహం ఉంది?**

**వేదిత:** నా వరకు తల్లి దండ్రులు విద్యలో పూర్తి స్వేచ్ఛనిచ్చారు. లేకుంటే నేను ఈ స్థాయికి చేరేదాన్ని కాదు. అయితే, మహిళా సాధికారిత కోసం ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రవేశ పెట్టినా ప్రయోజనం లేదు. తల్లి దండ్రులు మహిళా విద్యకు ప్రోత్సహించాలి. తల్లిదండ్రుల్లో మార్పు రావాలి. పురుషులతో సమానంగా చదువుకునే స్వేచ్ఛ ఇవ్వాలి. గ్రామాల్లో ఇప్పటికీ మైనర్ బాలికలకు, చదువులో రాణిస్తున్న వారికి వివాహాలు చేసేస్తున్నారు.

వాళ్ల కాళ్ల మీద వారు నిలబడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. అప్పుడే మహిళలు సైతం సమాజంతో పురుషులతో సమానంగా రాణిస్తారు. మరో పక్క తల్లిదండ్రులు కోరికలు పిల్లపై రుద్దకుండా వారికి నచ్చిన రంగాల్లో వారిని ప్రోత్సహించాలి.

**ప్రశ్న: మీ సివిల్స్ ఇంటర్వ్యూ విశేషాలు?**

**వేదిత:** సివిల్స్ ఇంర్వ్యూలో పనిచేసే సామర్థ్యం, వ్యక్తత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, విషయ పరిజ్ఞానం, ఎంచుకున్న ఆప్షన్ సబ్జెక్టుపై పట్టు, వర్ధమాన విషయాలపై అవగాహన వంటి అనేక అంశాలు బోర్డు సభ్యులు అడిగారు. సూటిగా సమాధానం చెప్పాను.

ఇంజినీరింగ్, ఆంత్రోపాలజీ సబ్జెక్టులకు సంబంధించి ఎక్కువగా ప్రశ్నలు అడిగారు. ప్రస్తుతం కమ్యూనికేషన్ రంగం విస్తరణపై పలు ప్రశ్నలు సంధించారు. ఏపీలో రైతుల సమస్యలు, రాజధాని భూసేకరణ, నక్సలిజం సమస్య వంటి అనేక అంశాలు అడిగారు.

ప్రతి ప్రశ్నలో వ్యక్తిత్వ వికాసాన్ని, అభ్యర్థి నిజాయితీని పరీక్షిస్తారు. మెయిన్స్ రాత పరీక్షతో పోల్చుకుంటే ఇంటర్వ్యూలో నాకు మార్కులు అనుకున్న స్థాయిలో రాలేదు. తొలిసారే 71 ర్యాంకు రావడం ఆనందంగా ఉంది.

**ప్రశ్న: విజయంలో కోచింగ్ సెంటర్ల పాత్ర ఎంతవరకు ఉంటుంది?**

**వేదిత:** సివిల్స్‌లో పోటీ ఎక్కువ. పోటీ పడేవారు

సైతం అందరూ చురుకైన వారే అందుకే. అందుకే కోచింగ్ సెంటర్లు పాత్రకూడా విజయానికి దోహదం చేస్తుంది.


మెయిన్స్‌కు ఢిల్లీలోని శ్రీరాంకోచింగ్ సెంటర్‌లో శిక్షణ తీసుకున్నాను. ఆప్షనల్‌కు సంబంధించి హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ పీవీ లక్ష్మయ్య దగ్గర కోచింగ్ తీసుకున్నాను. ఆన్‌లైన్ పద్ధతిలో తరగతులు విన్నాను. మరోపక్క ఢిల్లీ వచ్చి ఆయన నా సందేహాలను నివృత్తి చేశారు. దీంతో ఆప్షన్ సబ్జెక్టులో మంచి స్కోరు సాధించగలిగాను. మోడల్ ప్రశ్నపత్రాలు సైతం కోచింగ్ సెంటర్ లో ఎక్కువగా చేయడం జరుగుతుంది. తప్పులను విశ్లేషిస్తారు.

దీనివల్ల చేసిన తప్పు మరోసారి చేయకుండా జాగ్రత్తపడే అవకాశం లభిస్తుంది. అయితే, కోచింగ్ తీసుకోకుండా సొంత మెటీరియల్స్‌తో విజయం సాధించేవారూ ఉన్నారు. ❇

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి

తెలంగాణాలో రజాకార్ల నెదిర్చి సాయుధ పోరాటం జరిపిన యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి నల్లగొండ జిల్లా కర్వీకాల కొత్తగూడెం గ్రామంలో 1922 సం॥లో జన్మించాడు. ఆయన తండ్రి రామిరెడ్డి, తల్లి చొక్కమ్మ.

నరసింహారెడ్డి ధనిక భూస్వామ్య కుటుంబంలో జన్మించాడు. ప్రాథమిక విద్యాభ్యాసం తన స్వగ్రాములోనే. నాల్గవ ఫారం నుండి సూర్యాపేటలో చదివాడు.



1938లో నల్గొండలో చదువుతూ వందేమాతర ఉద్యమములో చేరి ఇండ్లు, హర్తాలు చేశాడు. 10వ తరగతి హైదరాబాదులో చదివాడు. గ్రామాలలో భూస్వాములకు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలను, పేద రైతాంగానిని కూడగడుతున్న రావి నారాయణరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు జరువుతున్న కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాల వల్ల ఆకర్షితుడైనాడు.

1942, 1943, 1944 సం?లలో జరిగిన నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభలలో పాల్గొన్నాడు. ఆంధ్రమహాసభకు కార్యవర్గ కమిటీ సభ్యుడుగా ఎన్నికైనాడు. కమ్యూనిస్టు భావాలవైపు మొగ్గ చూపి పార్టీ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించాడు. తొలి తరం కమ్యూనిస్టు ముఖ్యనాయకులలో ఒకరైనాడు. ఈయనను కమ్యూనిస్టు నాయకులంతా బి.ఎన్ అనేవారు. బి.ఎన్. దేవరుప్పల గ్రామంలో యువకులకు సాయుధ శిక్షణనివ్వటానికి ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశాడు.

భూస్వాములను, రజాకార్లను ఎదుర్కొవాలంటే సాయుధ విప్లవమే తగు మార్గమని నమ్మి దళాలను ఏర్పాటు చేసుకున్నాడు. బి.ఎన్. తెలంగాణా సాయుధ పోరాటంలో మొదటి తుపాకీ వ్యక్తి అని,

**( తరువాతి భాగం 58 వ, పేజీలో )**

# సాయుధ పోరాటంలో రెడ్లు

**" భూదాన్ రామచంద్రా రెడ్డి "**

రామచంద్రారెడ్డి నల్లగొండ జిల్లా భువనగిరి తాలూకా పోచంపల్లిలో జన్మించాడు. తండ్రి నరసింహారెడ్డి. తండ్రి పెద్ద భూస్వామి. అభ్యుదయవాది. కర్షక పక్షపాతి. రామచంద్రారెడ్డి పూనాలో ఫెర్గూసన్ కాలేజిలో లా డిగ్రీ చదివి, పట్టా పొంది ప్లీడరీ వృత్తిలో రాణించాడు. పబ్లిక్ ప్రాసిక్యూటరుగా కూడ పనిచేశాడు. రైతు పక్షపాతి.

తెలంగాణా ప్రాంతంలో విప్లవజ్వాలలు రగులుకున్నాయి. కమ్యూనిస్టుల అధ్వర్యంలో రైతుల తిరుగుబాటు మొదలైంది.

వినోభాభావే భూదానోద్యమానికి అంకురార్పణ జరిగింది రామచంద్రారెడ్డితోనే. 1961లో గాంధేయవాది వినోభా భావే ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చాడు.

రామచంద్రా రెడ్డి గ్రామమైన పోచంపల్లిలో ఒక సమావేశంలో హరిజనుల నుద్దేశించి "మీలో అశాంతికి కారణమేమిటి" అనడిగాడు. మాక్వెరికీ ఒక్క ఎకరం భూమి కూడ లేదు, ఇతర జీవనాధారం లేదని దీనంగా పలికారు.

అంతట వినోబా వేదిక మీదున్న ప్రముఖులు, సభలోనున్న ప్రముఖలతో "మీరు వీరికి 80 ఎకరాల భూమి ఇవ్వలేరా" అని అడుగగా, వెంటనే రామచంద్రా రెడ్డి లేచి తాను 100 ఎకరాల భూమిని ఇస్తున్నట్లు ప్రకటించి, ఇచ్చారు. భారతదేశంలో "భూదానోద్యమం"కు రామచంద్రారెడ్డితో అంకు రార్పణ జరిగింది.

రామచంద్రారెడ్డి ఆంధ్రుడు కావటం, రెడ్డి కావటం, దేశచరిత్రలోనే కాక రెడ్డి చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగిన విషయం. వెనువెంటనే భూదాన పత్రాలను తయారు చేయించి రిజిష్టరు చేయించి చట్ట ప్రకారంగా హరిజనులకు ఆ భూమిపై హక్కులను కల్పించాడు. దేవునికి ఆ భూమిని సమర్పిస్తున్న ఆనందానిని రామచంద్రారెడ్డి పొందాడు.

అంతటితో ఆగక తదుపరి 8 దఫాలుగా 351 ఎకరాల భూమిని భూములు లేని పేదలకు దానం చేశాడు. భూములు దానం తీసుకున్న వారికి సేద్యం వగైరా వ్యవసాయ అవసరాలకు ఆర్థిక సహాయం కూడ అందించాడు. అంతటితో కూడ అగక భూములు పొందిన వారికి సహకారంగా వుండుటకు పోచంపల్లిలో వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు చేశాడు.

భూదానోద్యమ తత్వానిని ప్రచారం చేస్తూ గ్రంధాలను వెలువరించి పలు గ్రామాలలో ప్రచారం చేశాడు. రామచంద్రారెడ్డి, అరవిందయోగి తత్వాభిమాని. పలుసార్లు అరవిందాశ్రమానిని దర్శించుకున్నాడు. అంతేకాక అరవింద మహర్షి మరియు అరవిందాశ్రమ మాతృశ్రీ (మదర్) రచించిన గ్రంధాలను ఉర్దూలోకి అనువదించాడు.

స్థానిక పిన్న, పెద్దలెల్లరకు, రామచంద్రారెడ్డి



"అన్న'గా భాసించాడు. వినోభా దేశవ్యాప్త భూదాన ఉద్యమానికి మూలపురుషుడైతే, నాంది ప్రస్తావన చేసిన పురుషుడు రెడ్డియైన రామచంద్రారెడ్డి సంస్కారం, సభ్యత, ప్రజాశ్రేయస్సు, త్యాగం మూర్తీభవించిన రామచంద్రారెడ్డిని, రెడ్డి కులానికి ఘనకీర్తిని తెచ్చిన రామచంద్రారెడ్డిని మరవటానికి వీల్లేని మనిషిగా అంగీకరించాల్సిందే.

సంస్థానాధికారిపై తిరుపతి కవుల గ్రంథం ఈ సంస్థానాన్ని తిరుపతి కవులు సందర్శించారు. ఇక్కడి ప్రభువులను కలుసుకోవాలనే వారి కోరికకు ధర్మాధికారిగా పనిచేసే ఒక పండితకవి అడ్డుతగిలాడు. వారికి వీరికి వాదన జరిగింది. పండితకవి ప్రభువులకు చాడీలు చెప్పి, వీరికి ప్రభువుల సత్కారాన్ని దూరం చేశాడు. దీనితో ఆగ్రహించిన జంటకవులు ఆ అధికారిని అధికంఅరి అని చమత్కరిస్తూ, అన్యాపదేశంగా నిందిస్తూ 27 పద్యాలతో కూడిన లఘుకృతిని రచించారు. దీనికి శనిగ్రహం అని పేరు పెట్టారు. అందులో ఒక పద్యం...

ధరణీ నాయకుడుత్తముండవని నిన్ ధర్మాధికారమ్మునం
దు రహిన్నిల్పుట తుచ్ఛ బుద్ధివయి క్రిందున్ మీదునుం
గాన కె
ల్లరి కార్యమ్ములు పాడుసేయుటకె? నీ లక్ష్యమ్ము మా
బోటు తెం
చరు చండాల! శనిగ్రహంబ! యిక మా సామర్థ్య
ముంజూడుమా! -బావమరుదులు.

రామచంద్రారెడ్డి చెల్లెలు సీతాదేవిని రావి నారాయణరెడ్డి వివాహం చేసుకున్నారు. ఇద్దరూ ప్రజాసేవ కోసం పాటుపడటం విశేషం.

ఈ సాయుధ రైతాంగ పోరాటంలో భూమిని సేకరించి, నిరు పేదలకు పంచాలనే సంకల్పం ఊపిరి పోసుకుంది. సామరస్యంగా శాంతియుతంగా , భూస్వాముల నుండి భూమిని సేకరించి పంచడం భూదాన ఉద్యమం.

భుదానోద్యమం : మొత్తం భారతదేశంలోనే తొలిసారిగా తెలంగాణ ప్రాంతంలో ఆచార్య వినోభాభావే ప్రారంభించిన భూదాన్ ఉద్యమంలో భాగంగా 1951 వ సంవత్సరంలో నిరుపేదలకు భూమిని దానం చేసిన మొదటి భూస్వామి వేదిరే రామచంద్రారెడ్డి.

చరిత్రలో వీరి పేరు చెరగని సంతకం 1951 ఏప్రిల్ 18 న తన మహాత్మాగాంధీ మార్గ దర్శకత్వంలో శాంతి పర్యటనలో భాగంగా నల్గొండ జిల్లా పోచంపల్లి మండలంలో ఆచార్య వినోబాభావే ప్రవేశించారు.

ఈ ఊరు చేనేత పరిశ్రమకు పుట్టినిల్లు. గామస్తులు అతడిని ఒక సంఘసేవకుడిగా ప్రజా బంధువుగా స్వాగతించారు. కొంత కాలం అతడు పోచంపల్లిలోనే ఉన్నాడు. ప్రజల కష్ట సుఖాలను క్షుణ్ణంగా అద్యయనం చేసాడు.

ఈ క్రమంలో పోచంపల్లికి సమీపంలోని హరిపురం గ్రామంలోని 40 మంది హరిజన కుటుంబాలను వినోభాభావే కలుసుకన్నాడు. వారి కష్టాలను తెలుసుకున్నాడు. కష్టాలకు కారణం భూమి లేకపోవడనే అని గ్రహించాడు.

కాగా వారికి భూములు ఇప్పించడం సులువు కాదు, అయినప్పటికీ ప్రయత్నం చేసాడు. మరుసటి రోజే సమావేశం ఏర్పాటు చేసాడు. సగం తరి (తడి) భూములు మరియు ఇంకో సగం షెలక (పొడి ) భూములు కావాలని ఆ గ్రామస్థులు కోరారు.

ఇందులో భాగంగా మొదటి ప్రయత్నంగా వెదిరె రామచంద్రారెడ్డిని నిరుపేదల కోసం 80 ఎకరాల భూమి అవసరం అవుతుందని, పెద్ద మనసుతో భూమిని దానం చేయమని అభ్యర్థించాడు.ఆయన అడగ్గానే స్పందించిన

వెదిరె రామచంద్రారెడ్డి లేచి తన తండ్రి నరసారెడ్డి జ్ఞాపకార్థం వందెకరాల భూమిని దానంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్టు సభా ముఖంగా ప్రకటించారు.

మాట ఇవ్వడం వరకే కాదు, వెంటనే స్వదస్తూరితో దాన పత్రం రాసి ఇచ్చారడు .భూస్వామి రామచంద్రారెడ్డి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయానికి.... స్పందనకు..... వినోభాభావే సైతం ఆశ్చర్యపోయాడు .

ఈ విధంగా భూదానోద్యమ ఆవిర్భవించడానికి బీజం పడింది. భూదానోద్యమ పితగా ఆచార్య వినోభాబవే ప్రథమ భూదాతగా వెదిరె రామచంద్రారెడ్డి చరిత్ర పుటల్లో నిలిచారు.

## భూదాన్ బిరుదు

భూదాన్ ఉద్యమం అంతటితో ఆగిపోలేదు. భూసంస్కరణకు నాంది పలుకుతూ తెలంగాణలో పేదరిక నిర్మూలన కోసం విస్తరించింది. స్వాతంత్ర్య భారతదేశంలో 1 మిలియన్ ఎకరాల భూమిని దానం చేసి పేదలకు పంపిణీ చేశారు. ఇందులో భాగస్వామ్యం వహించిన విదిరే రామచంద్రారెడ్డి తన మొదటి విడత 100 ఎకరాల భూమితో సరిపెట్టుకోలేదు. రెండవ విడతగా 800 ఎకరాల భూమిని విరాళం ఇచ్చారు.

1000 ఎకరాలతో భూదానోద్యమానికి సంపూర్ణంగా సహకరించిన వెదిరె రామచంద్రారెడ్డి గురించి " రెడ్డీ అనే ఒక సామాజిక కార్యకర్త ,పేదరికం వెనకబాటుతనం క్రమంగా దూరం కావడం కోసం తన స్వంత భూమిని దానం చేసి భూదాన్ గా చెప్పబడుతున్నాడు అని ప్రశంశించబడ్డాడు.ఆనాటి నుండి విదిరే రామచంద్రారెడ్డి, భూదాన్ రామచంద్రారెడ్డిగా పిలవవడ్డాడు.

## అడుగుజాడల్లో

భూదానం చేసే నాటికి రామచంద్రారెడ్డి 46 ఏళ్ళు. దాన గుణము గుండె నిండగా కర్మభూమిని కనికరించి న రామచంద్రారెడ్డి పేరు పల్లె పల్లెన మారు మోగింది.

ఇట్లాంటి నిర్ణయాలు భారతదేశంలో వేళ్ళూనుకు పోయిన భూ సమస్యను పరిష్కరిస్తాయని...ఇది భూస్వాముల దానగుణ సామర్థ్యం మీద అనివార్యంగా అధారపడి ఉంటుందని ..... ఇందుకు రామచంద్రారెడ్డిని మిగతా భూస్వాములు ఆదర్శంగా తీసుకోవాలని వినోభా భావించి ప్రకటించాడు.

అనుకున్నట్టుగానే మరెందరో భూస్వాములకు రామచంద్రారెడ్డి మేలుకొలుపుతూ ప్రేరణగా నిలిచాడు. ఈ విధంగా వారు దేశంలోనే కొత్త అధ్యయనానికి బాటలు వేసాడు.

## భూదాన్ పోచంపల్లి

విదిరే రామచంద్రారెడ్డి సహాయ సహకారాలు కారణంగా మొట్టమొదటి సారి 'భూదాన్ ఉద్యమం ఇక్కడే నుండే ప్రారంభించబడింది కాబట్టి దీనికి 'భూదాన్ పోచంపల్లి' అని పిలుస్తారు. గ్రామంలో 75% కంటే ఎక్కువ మంది భూమిలేని పేదలు రామచంద్రారెడ్డి కారణంగా బాగు పడ్డారు.

స్థిరాస్తుల్లో భూమిది మొదటి స్థానం ! భూదానాలు ఎంత ఖ్యాతిని అర్జించి పెడుతాయో....భూ తగాదాలు అంతే శత్రుత్వానికి కారకం అవ్వుతుంటాయి. భూమి ఒక అండ...ఆసరా..భరోసా...భవిత...అన్నీకూడా ! ఇట్లాంటి భూమిని ఒక సాధారణ వ్యక్తి దానధర్మాల్లో భాగంగా ఉపయోగించడం అంటే అది కోటి గుండె కాయల ధీమా..ధైర్యం !

ఈ ధైర్యాన్ని సమున్నతంగా ప్రదర్శించిన రామచంద్రారెడ్డి పేరును పోచంపల్లి పల్లి ప్రజలు మరిచిపోలేరు.

## విగ్రహం

కలియుగ దానకర్ణుడు విదిరే రామచంద్రారెడ్డి డిసెంబర్ 9, 1986 న మరణించారు. ఆ తర్వాత

భూధానంతో తన సేవా నిరతిని మానవీయతను చాటుకున్న రామచంద్రారెడ్డి విగ్రహాన్ని ప్రజలు కొండత అభిమానంతో ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

2006లో రామచంద్రారెడ్డి విగ్రహం పోచంపల్లి నడిబొడ్డున ప్రతిష్టించబడింది.

వినోభా తమ గ్రామనికి చేసిన మేలును
మరువని ప్రజలు ...ఆయన స్మృతిగా వినోభా
నిలయాన్ని ...విగ్రహాన్ని.. ఏర్పాటు చేసుకున్నారు.
బతుకు వందేళ్ళు... వర్ధిల్లు వెయ్యేళ్ళు....

## రెడ్డి సామాజికవర్గంలో 8ఉప వర్గాలు

రెడ్డి సామాజికవర్గంలో కేవలం 8 ఉప వర్గాలు మాత్రమే ఉన్నాయని నేను అనుకోవడం లేదు. ఏది ఏమైనా నా రాష్ట్రమైన తెలంగాణను పరిగణనలోకి తీసుకున్నంత వరకు ఉన్నాయి. మోటాటి రెడ్డి – అటువంటి వర్గం క్రింద " వనపర్తి" , " గోపాల్‌పేట్ " సంస్థం పాలకులు ప్రసిద్ధి చెందారు .

పాకనాటి రెడ్డి – ఈ ఉపవర్గం రెడ్డిలు రాయలసీమ (పాకనాడు ప్రాంతం) పరిసర ప్రాంతం నుండి తెలంగాణకు వలస వచ్చినట్లు చెబుతారు. వారిలో " గద్వాల్", "దోమకొండ", "పాపన్నపేట", "ఆత్మకూర్-అమర్చింత""బోరవెల్లి" సంస్థానం పాలకులు ప్రసిద్ధి చెందారు .

చౌదరి రెడ్డి(సౌదరి రెడ్డి ) – "చౌదరి/చౌదరి" వంటి బిరుదులను ఇచ్చిన తెలంగాణ ఇస్లామిక్ పాలన సమయంలో ఇతరులతో పోలిస్తే ఈ వర్గం చాలా ఆలస్యంగా జోడించబడిందని భావించబడుతుంది . కోమటి వర్గాన్ని షావుకార్లుగా పిలిచినట్లే తెలంగాణలో స్థానికంగా కొన్ని సార్లు రెడ్డిలను సౌదార్లు అని పిలిచేవారు.

దేశ్‌ముఖ్ రెడ్డి – "దేశ్‌ముఖ్" కూడా జమీందారీ కుటుంబాలకు ఇచ్చిన బిరుదు కాబట్టి ఈ వర్గం కూడా ఇస్లామిక్ పాలన యొక్క ఆవిష్కరణ. ప్రత్యేక ఉప కేటగిరీ కాకుండా దేశ్‌ముఖ్ టైటిల్ పైన 3 ఉప వర్గాలకు కూడా ఇవ్వబడింది.

గుడాటి రెడ్డి – నేను విన్నంత వరకు పైన పేర్కొన్న 4 వర్గాలు కూడా గుడాటి రెడ్డిలు ఎక్కువగా భూములను కలిగి ఉన్న భూములను కలిగి ఉండటమే కాకుండా సంప్రదాయబద్ధంగా పాలించేవారు. కాబట్టి వారిని ఎక్కువగా పటేల్ అని పిలుస్తారు, అక్కడ ఇతర 4 వర్గాలను డోరా (లార్డ్) దిగువ చివర పటేల్ అని పిలుస్తారు మరియు వారు ఏదైనా సమస్థానాలను కలిగి ఉన్నట్లయితే రాజా కూడా ఉన్నత స్థాయిలో ఉన్నారు.

రెడ్డి గాండ్ల – ఈ సంఘం రెడ్డిని బిరుదుగా పెట్టినా . వారిని సాంప్రదాయ రెడ్డి సామాజికవర్గంలో భాగంగా చూడలేదు. వారి ప్రధాన వృత్తి " గానుగ " అంటే చమురు సంబంధిత పని.

ఇవి కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో మనం కనుగొనగలిగేవి కూడా ఉండవచ్చు

పంతా రెడ్డి – వారిలో రెడ్డి రాజవంశానికి చెందిన రాజ కుటుంబం ప్రసిద్ధి చెందింది .

పెదకంటి రెడ్డి, భూమంచి రెడ్డి, దేశేటి రెడ్డి

పలనాటి రెడ్డి (పలనాడు ప్రాంతానికి చెందిన వారు)

వెలనాటి రెడ్డి (వెలనాడు ప్రాంతానికి చెందిన వారు)

ప్రసిద్ధ వ్యక్తుల గురించి నాకు ఖచ్చితంగా తెలియదు. వారు లింగాయత్ సూత్రాలకు కట్టుబడి ఉంటారు అంటే జానేయు/జంధ్యం ధరించడంశాఖాహార ఆహారాన్ని అనుసరిస్తారు.

# రెడ్డి జాతి ఆత్మబంధువుకు జన్మదిన శుభాకాంక్షలు

పేద రెడ్ల సంక్షేమ హక్కుల సాధన కోసం నేను స్థాపించిన రెడ్డి జాగృతి ప్రతీ అడుగులో వెన్నుదన్నుగా నిలచి , రెడ్డి సంక్షేమ హక్కుల సాధనలో నా స్ఫూర్తి ప్రధాత. నిరంతర రెడ్డి జాతి సంక్షేమ శ్రామికుడు, చెర్లపల్లి జైలు మాజీ ఎస్పీ , రెడ్డి హెల్ప్ లైన్ , RBN ( రెడ్డి బిజినెస్ నెట్‌వర్క్) ఫౌండర్ , రెడ్డి జాగృతి మాజీ జాతీయ అధ్యక్షుడు రెడ్డి జె ఏ సి జనరల్ సెక్రెటరి శ్రీ కేవీ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు...




నాకు 2009లో తెలంగాణ ఉద్యమంలో చెంచల్ల గూడా జైల్ అధికారిగా పరిచయమైన నాటి నుంచి నేటి రెడ్డి హక్కుల కోసం నిరంతరం అలుపెరుగని పోరాటం సాగిస్తున్న రెడ్డి జాగృతి సేవా భావానికి స్ఫూర్తిని అందించి, నిరుపేద రెడ్డి బిడ్డల సంక్షేమం కోసం, రెడ్డి హెల్ప్ లైన్ స్థాపించి ఎందరో రెడ్డి బంధువులకు నేనున్నాననే భరోసా కల్పించారు కేవీ రెడ్డి గారు...

2009 లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన పోరాటంలో తనదైన ముద్ర వేయడమే కాదు... ప్రతిభావంతులైన రెడ్డి బిడ్డలకు పేదరికం వారి ప్రగతికి అడ్డు కాకూడదనే ఉద్దేశంతో ఉచితంగా కాంపిటేటివ్ పరీక్షలకు కోచింగ్, వసతి కల్పించి...ప్రగతి శిఖరాలకు చేర్చారు.

రెడ్డి బంధువులు వ్యాపార రంగంలోకి ప్రవేశించడానికి అవసరం అయిన మెలుకువలు, వారికి కావలసిన శిక్షణ, బిజినెస్ రంగంలో ప్రగతి పథంలో దూసుకుపోతున్న వారికి కావలసిన సలహాలు, సూచనలు అందించడానికి వర్క్ షాప్స్, సెమినార్స్ నిర్వహించి, రెడ్డి బిజినెస్ నెట్వర్క్ స్థాపించి, యువ రెడ్డి పారిశ్రామిక వేత్తలకు వెన్నుదన్నుగా మారారు.

రెడ్డి హక్కుల సాధన కోసం...రెడ్డి జాగృతి , ఈడబ్ల్యూఎస్ ఫెడరేషన్ చేసిన ప్రతీ పోరాటంలో, నేనున్నానని మా వెన్నుతట్టి, స్ఫూర్తిగా నిలచి రాష్ట్ర ప్రభుత్వం సైతం EWS రిజర్వేషన్ ఉత్తర్వు వచ్చే వరకు పోరాడి సాధించుకున్న ఈ విజయాన్ని మీకు అంకితమిస్తూ, రెడ్డి కార్పోరేషన్ సాధన దిశగా పునరంకితమవుతున్న ఈ వేళ, ప్రతీ రెడ్డి బిడ్డ మీకు ఋణపడి ఉంటాడు.

మున్ముందు పోరాటంలో కూడా మీ పూర్తి సహకారాన్ని కోరుకుంటుంది మీ రెడ్డి జాగృతి. ❇


**URMILA CHANDRASEKHAR REDDY**
**1936 - 2016**

- Urmila Chandrasekhar Reddy was deeply involved in social service and led by example.
- She donated a building worth ₹2 crore for a vocational training institute, and helped victims of tragedies.
- For her service, she was awarded 18 medals.

( 52 వ, పేజీ తరువాత )

ఆయనను తెలంగాణా కార్టోగా భావించారు.

బి.ఎన్., ఆయన దళము అంటే రజాకార్లు పోలీసులు గడగడలాడేవారు. ఆయన సోదరి మల్లు స్వరాజ్యం ఆయనకు అండ. 1947లో కోటపాడు కోటపై దండయాత్ర బి.ఎన్.కు పెద్ద గుర్తింపు తెచ్చింది. రజాకార్లు శిబిరాలు ఏర్పాటు చేసుకుని రైతుల, ఎల్లల, స్త్రీల ధన మాన ప్రాణాలను దోచుకుంటున్నారని తెలిసి 19-5-1948న వరంగల్ జిల్లా కొడకండ్లలో రజాకార్ల శిబిరంపై సాయుధ దాడిచేసి కొందరిని మట్టుబెట్టాడు.

పాలకుర్తిలో జరిగిన సభకు రజాకార్లు పోలీసుల నుండి గట్టి ప్రతిఘటన ఎదురైంది. చాకలి ఐలమ్మ ఇల్లు, పొలంపై ఐడి కుటుంబసభ్యులను రజాకార్లు, భూస్వాములు కొట్టి వంటను దోచుకొనిపోయి తప్పుడు కేసు పెట్టినవుడు బి.ఎన్., తన దళసభ్యులు పాలకుర్తికి పోయి ఐలమ్మకు రక్షణగా నిలిచి ఆమెపొలంలోని వంటను తిరిగి ఆమెకు చేర్చారు.

అవుడు పోలీసులు దేశముఖ్ గూండాలు బి.ఎన్.ను అరెస్టు చేసి చెప్పటానికి అలవిగాని అవమానం చేశారు.

1946లో బి.ఎన్. అజ్ఞాతంలోకి పోయి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా నిర్బంధ ధాన్యం లేవీ వసూళ్ళను వ్యతిరేకిస్తూ అనేక గ్రామాలలో ఉద్యమాన్ని నిర్మిస్తూ, నిజాం సాయుధ గూండాల పోలీసు దాడులను వ్యతిరేకిస్తూ యువకులకు సాయుధ శిక్షణ నిచ్చాడు.

తుంగతుర్తి, ఆలేరు, నోముల గ్రామాలలో రజాకార్లపై సాయుధ దాడులను చేశాడు. రజాకార్లపై దాడులకు గెరిల్లా దళాలను నిర్మించాడు. దున్నేవాడిదే భూమి కార్యక్రమాన్ని, భూమి పంపకం కార్యక్రమానిని బి.ఎన్. దేవులపల్లి వెంకటేశ్వరరావుతో కలిసి చేపట్టాడు. దాదాపు మూడు వేల గ్రామాలలో పది లక్షల ఎకరాల భూమిని తెలంగాణా ప్రజలు గ్రామ కమిటీల నాయకత్వంలో స్వాధీనం చేసుకొని పంచుకున్నారు.

దాదాపు మూడువేల గ్రామాలలో నిజాం ప్రభుత్వానిని స్తంభింపజేసి ప్రజారాజ్యాలను స్థాపించారు. నిజాం ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తూ ముందుకు సాగారు.

చెరువుల్లో పూడికలు తీస్తూ అధిక ఆహారోత్పత్తులను సాధించారు. యూనియన్ సైన్యాలు కూడ ప్రవేశించినందున బి.ఎన్. సైన్యం అజ్ఞాత ప్రాంతాలకు చేరుకున్నారు.

20-10-1961న పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్యగారలు బి.ఎన్.తో చర్చించకుండానే తెలంగాణా సాయుధ పోరాట విరమణ నిర్ణయం తీసుకున్నారు. దీనిని బి.ఎన్. వ్యతిరేకించాడు. చర్చలు జరిగాయి. కొంతకాలం సాయుధ పోరాట విరమణ తీసుకొని ఎన్నికలలోకి ప్రవేశించారు.

తెలంగాణా సాయుధ పోరాట విరమణానంతరం, బి.ఎన్. 1954 వరకు అజ్ఞాతంలో వుండి అరెస్టు కాబడి 1957 ఎన్నికలలో సూర్యాపేట శాసనసభకు ఎన్నికైనాడు. తరువాత 1967లో కూడ శాసనసభకు ఎన్నికైనాడు. ఆ తరువాత మూడుసార్లు మిర్యాలగూడ నియోజకవర్గం నుండి పార్లమెంటుకు కమ్యూనిస్టు పార్టీ తరవునే ఎన్నికైనాడు.


నల్లగొండ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా, రైతుసంఘం అధ్యక్షుడుగా, జాతీయ జలవనరుల స్థాయీసంఘం సభ్యునిగా ప్రజాసేవే పరమావధిగా

( తరువాతి భాగం 65 వ, పేజీలో )

# కోవిడ్-ఓమిక్రాన్ వేరియంట్ గురించి..

కొంతకాలం పాటు సద్దుమణిగినట్లు అనిపించినా ప్రస్తుతం కరోనా వైరస్ ఓ కొత్త వేరియెంట్ 'ఒమిక్రాన్' రూపంతో మళ్లీ ప్రపంచం ముందుకు వచ్చింది.

దాంతో ఇప్పుడిప్పుడే ఊపిరిపీల్చుకుంటున్న ప్రజలంతా మళ్లీ బెంబేలెత్తడం మొదలుపెట్టారు. అసలీ 'ఒమిక్రాన్' అనే వేరియెంట్ ఏమిటి? దాని కథాకమామిషూ, ఇతర వివరాలను సమగ్రంగా తెలుసుకుందాం.



హాంగ్‌కాంగ్‌లో క్వారంటైన్ కోసమే ఉద్దేశించిన ఓ హోటల్‌లో ఒక రూమ్‌లోని ఓ వ్యక్తికి కొత్త వేరియెంట్ 'ఒమిక్రాన్' వచ్చి ఉంది. ఆయన దక్షిణాఫ్రికా నుంచి వచ్చినవాడు. ఎందుకైనా మంచిదనే ఉద్దేశంతో... ఎదుటి రూమ్‌లో ఉన్న దక్షిణాఫ్రికా నుంచి రాని వ్యక్తికి కూడా (ఒమిక్రాన్‌ను తెలుసుకునేందుకు జన్యుసంబంధింత) పరీక్ష చేయించారు.

ఆశ్చర్యం !... ఎదుటి రూమ్ వ్యక్తికీ 'ఒమిక్రాన్'!! ఈ ఇద్దరు వ్యక్తులు కూడా రెండు డోసుల వ్యాక్సిన్ వేయించుకున్నవారే. ఈ ఇద్దరు వ్యక్తులు కూడా రెండు డోసుల వ్యాక్సిన్ వేయించుకున్న వారే...కానీ...

ఇక్కడో విషయం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ఓ వ్యక్తి దగ్గర్నుంచి ఎదుటి గదిలో ఉన్న వ్యక్తికి కూడా 'డెల్టా' వేరియెంట్ కన్నా అత్యంత వేగంగా వ్యాపించడం ప్రపంచవ్యాప్తంగా అందర్నీ ఆందోళనపరుస్తోంది.

ఆమె ఒక 30 ఏళ్ల మహిళ. బెల్జియం నుంచి ఈజిప్ట్‌కి వెళ్ళింది. ఆమె కరోనా వ్యాక్సిన్ ను తీసుకోలేదు. వెనక్కి బెల్జియం తిరిగి వచ్చిన తర్వాత ఆవిడకి పరీక్ష చేసినప్పుడు ఆమెకి ఒమిక్రాన్ వేరియంట్ ఉందని తేలింది. అసలు దక్షిణాఫ్రికాకు గాని అక్కడికి దగ్గరలోని దేశాలకు గాని వెళ్లని ఈమెకు ఒమిక్రాన్ వేరియంట్ ఏ విధంగా వచ్చింది అన్న విషయంలో ఇంకా స్పష్టత రాలేదు.

ఒకింత ఆశ్చర్యం కలిగిస్తున్న విషయం ఏమిటంటే...? కరోనా వైరస్‌కి కొత్త కొత్త వేరియంట్లు రావడం సహజమే అన్నది తెలిసిందే. అయితే ఇలా కొత్త వేరియంట్లు వస్తున్నప్పుడు వాటి గురించి అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు గతంలో చెప్పారు.

కానీ ఇప్పుడు కొత్తగా వస్తున్న ఈ 'ఒమిక్రాన్ వేరియంట్' గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రజలూ, ప్రభుత్వాలూ హడలిపోవడం ఒకింత ఆశ్చర్యం కలిగిస్తున్న విషయం. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) దీన్ని 'వేరియంట్ ఆఫ్ కన్సర్న్'గా ప్రకటించింది. బాగా ప్రాచుర్యంలోకి వచ్చిన తర్వాతే డెల్టాను 'వేరియంట్ ఆఫ్ కన్సర్న్'గా పేర్కొన్నారు.

ఇంత వేగంగా ప్రపంచ దేశాలన్నీ.. ఒమిక్రాన్ విషయంలో మాత్రం కేవలం వంద మందికి సోకగానే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ వేరియంట్ విస్తృతంగా ఉన్న సౌత్ ఆఫ్రికా నుంచి విమానాలను అనేక దేశాలు ఇప్పటికే నిషేధించాయి. దీని విషయంలో అప్రమత్తంగా ఉండాలంటూ మనదేశం కూడా హెచ్చరికలు జారీ చేసింది.

ప్రధాని మోదీ సైతం ఈ వైరస్ విషయంలో అప్రమత్తంగానూ, సర్వసన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇంత వేగంగా ప్రపంచ దేశాలన్నీ ప్రతిస్పందించడానికి కారణాలేమిటో చూద్దాం. ఓ కొత్త వేరియంట్ రావాలి అంటే వైరస్‌లో కొన్ని జన్యు ఉత్పరివర్తనాలు కలగాలి.

### రారాజు లాంటిది..

ఆ జన్యు ఉత్పరివర్తనాలు ఒక మేరకు మించి జరిగినప్పుడు అది అంతకుముందున్న వేరియంట్ కంటే పూర్తిగా భిన్నమైనదని శాస్త్రవేత్తలు భావించినప్పుడు... దాన్ని 'కొత్త వేరియంట్'గా పిలుస్తారు. ఇప్పటివరకు కరోనా వైరస్‌లో వచ్చిన వేరియంట్లలో అన్నిటికన్నా ఎక్కువగా జన్యు ఉత్పరివర్తనలు జరిగిన వేరియంట్ ఒమిక్రాన్.

కరోనాకి సంబంధించిన వేరియంట్లలో ఉత్పరివర్తనాల విషయంలో ఇది రారాజు లాంటిది. ఇప్పటి వరకు 50కి పైగా కొత్త జన్యు ఉత్పరివర్తనాలు ఈ వేరియంట్లో శాస్త్రవేత్తలు గుర్తించారు.

అంతేకాకుండా వీటిలో సుమారుగా 32 ఉత్పరివర్తనాలు... ఒక్క దాని స్పైక్ ప్రోటీన్‌లోనే ఉండటాన్ని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. అందులో కూడా ఫ్యూరీన్ క్లీవేజ్ సైట్ అనే భాగంలో మూడు ఉత్పరివర్తనాలు ఉండటం గమనించారు. ఇందువల్ల ఈ వైరస్‌కి యాంటీబాడీస్‌ను బైపాస్ చేసుకునే లక్షణం వస్తుందనేది శాస్త్రవేత్తల అంచనా. ఎందుకంటే కరోనా వైరస్ మానవ శరీరంలో ప్రవేశించాలంటే దాని స్పైక్ ప్రోటీన్‌ను... మన కణజాలంలోకి చొప్పించాల్సిన అవసరం ఉంటుంది. అందుకని స్పైక్ ప్రోటీన్‌ని శాస్త్రవేత్తలందరూ ఒక టార్గెట్ గా భావించారు.

వాక్సిన్లను మన శరీరంలోకి ప్రవేశపెట్టాక... యాంటీబాడీస్ తయారుచేయడానికీ, వ్యాక్సిన్‌లను రూపొందించడానికీ, మందుల తయారీకీ శాస్త్రవేత్తలు స్పైక్ ప్రోటీన్‌ని ఒక లక్ష్యంగా చేసుకున్నారు. ఇప్పుడు... ఎప్పుడైతే స్పైక్ ప్రోటీన్లో ఎక్కువగా ఉత్పరివర్తనాలు జరుగుతున్నాయో అప్పుడు అనేక రకాలైన మార్పులు వచ్చే అవకాశం ఉంటుంది. దీనిలో ముఖ్యంగా కరోనా వైరస్ మన శరీర కణాలలోకి చొచ్చుకుపోయే విషయంలో ఇంకా వేగవంతమయ్యే అవకాశం ఉంటుంది.

రెండవది... మనం తయారుచేసుకున్న వాక్సిన్లను మన శరీరంలోకి ప్రవేశపెట్టాక... అక్కడ అవి ఉత్పత్తి చేసే యాంటీబాడీస్... ఈ వైరస్‌ని గుర్తించలేకపోవచ్చు.

మూడవది... మనం తయారుచేసుకున్న యాంటీవైరల్ మందులు ఈ వేరియంట్ పైన పని చేయకపోవచ్చు. నాలుగోది... మనం తయారుచేసుకున్న సింథటిక్ యాంటీబాడీస్ ఈ వైరస్‌ని ప్రభావితం చేయలేకపోవచ్చు. ఈ కారణాలను బట్టి ఈ ఒమిక్రాన్ వేరియంట్‌కి కొన్ని 'సూపర్ పవర్స్' ఉన్నాయని చెప్పుకోవచ్చు.

ఏదైనా ఒకదాన్ని 'వేరియంట్ ఆఫ్ కన్సర్న్'గా గుర్తించాలంటే ఈ కింద చెప్పిన మూడింట్లో ఏదో ఒక విషయంలో అది మిగతా వేరియంట్ల కన్నా భిన్నంగా

ఉండాలి.

వీటిలో మొదటిదీ, ముఖ్యమైనదీ...ఎక్కువ వేగంగా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే సామర్థ్యం. రెండోది... ఎక్కువమందిని ప్రాణాపాయానికి గురిచేసే అవకాశం.

మూడోది... ఇప్పుడు ఉన్న వ్యాక్సిన్స్... అలాగే సహజంగా ఇన్ఫెక్షన్ తర్వాత దేహంలో ఉత్పన్నమయ్యే యాంటీబాడీలను సమర్థంగా ఎదుర్కొని రోగుల మీద దాడి చేయగలిగే సామర్థ్యం. ఒమిక్రాన్ విషయంలో... పైన పేర్కొన్న ఏ ఒక్క దానిలోనూ అది ప్రమాదకరమైన అంశమని పూర్తిగా రుజువు కాలేదు. అయితే ఇది ఒక మనిషి నుంచి ఇంకొక మనిషికి వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందనడానికి కొన్ని ఆధారాలున్నాయి. ముఖ్యంగా దక్షిణాఫ్రికాలో ఈ వేరియంట్, ఎంతో వేగంగా వ్యాప్తి చెందగలదని మనం అనుకుంటున్న డెల్టా వైరస్ కన్నా వేగంగా వ్యాప్తి చెందుతోంది.

రెండోది... ఈ వైరస్ సౌత్ ఆఫ్రికా నుంచి హాంకాంగ్ కి చేరుకున్న తర్వాత అక్కడ క్వారంటైన్‌లో ఉన్న ఒక వ్యక్తి నుంచి ఇంకొక వ్యక్తికి చాలా తేలికగా సోకింది. బెల్జియం, ఇజ్రాయిల్ మొదలైన దేశాలకు కూడా ఈ వేరియంట్ ఇప్పటికే పాకటం విశేషం.

మొట్టమొదటగా ఈ వేరియంట్‌ని బోట్స్‌వానా, దక్షిణాఫ్రికాలలో గుర్తించారు. అక్కడ్నుంచి ఇది హాంకాంగ్, బెల్జియం, ఇజ్రాయెల్ కు పాకింది. ఇంకా అనేక దేశాల్లో ఈ వేరియంట్ ఇప్పటికే విస్తరించి ఉ ండే అవకాశం లేకపోలేదు.

ఈ వైరస్‌ని ముందుగా బి.1.1.529 అని పిలిచారు. డబ్ల్యూహెచ్ఓ దీన్ని 'వేరియంట్ ఆఫ్ కన్సర్న్'గా గుర్తించగానే దీనికి గ్రీక్ ఆల్ఫాబెట్ లో 15వ అక్షరమైన 'ఒమిక్రాన్' అనే పేరు పెట్టారు.

ఒమిక్రాన్ విషయంలో ఇప్పటికి భయపడాల్సిన అవసరమైతే కనిపించడం లేదు. ఎందుకంటే ఇప్పటివరకు మనకున్న వ్యాక్సిన్స్ దీనికి వ్యతిరేకంగా కొంతమేరకైనా ఖచ్చితంగా పని చేసే అవకాశం

ఉంటుంది. అదేవిధంగా మన దగ్గర ఉన్న కరోనా వైరస్ మందులు కూడా కొంతమేరకు ఈ వేరియంట్‌పై పనిచేసే అవకాశం ఉంది.

ఈ వేరియంట్ ప్రాణాపాయం అధికంగా కలిగించగలదని చెప్పడానికి ఇప్పటిదాకా ఎటువంటి ఆధారాలూ లేవు. మనం ఇప్పటి వరకు పాటిస్తూ వచ్చిన కోవిడ్ జాగ్రత్తలు (కోవిడ్ అప్రాప్రియేట్ బిహేవియర్) ఈ వేరియంట్‌ను సమర్థంగా కట్టడి చేయగలవు. ముఖ్యంగా ఇది మనం ధరించే మాస్కును దాటి లోనికి ప్రవేశించే అవకాశమైతే పెద్దగా కనిపించడం లేదు.

ఒమిక్రాన్ విషయంలో..అప్రమత్తత అత్యవసరం... పూర్తిగా భయపడాల్సిన అవసరం లేనప్పటికీ ఒమిక్రాన్ విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం మాత్రం స్పష్టంగా కనబడుతోంది.

ఇది మనిషి నుంచి మనిషికి చాలా వేగంగా వ్యాప్తి చెందే విషయం గనక నిజమైతే... వాటిని నివారించే చర్యలు ఇప్పటినుంచే ప్రభుత్వాలు చేపట్టాల్సిన అవసరమూ ఉంది. మొదటి డోసు మాత్రమే వేసుకుని రెండో డోసు వేసుకోని వారందరికీ చాలా వేగంగా రెండో డోసుని ఇవ్వాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా చిన్నపిల్లల వ్యాక్సినేషన్ విషయంలో కూడా ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# రెడ్ల పాలనలో దోమకొండ సంస్థాన చరిత్ర

తెలంగాణాలోని ప్రాచీన సంస్థానాల్లో పేరెన్నికగన్న సంస్థానం. దోమకొండ, కామారెడ్డి జిల్లాలో ఉన్నది. పాకనాటి రెడ్డశాఖకు చెందిన కామినేని వంశస్థులు ఈ సంస్థానాధీశులు. ఈ సంస్థానానికి బిక్కనవోలు (మెదక్ జిల్లా) సంస్థానమని కూడా నామాంతరం కలదు.

ఈ సంస్థానాధీశులు తొలుత గోల్కొండ సుల్తానులకు, ఆ తరువాత అసఫ్‌జాహీలకు సామంతులుగా, దోమకొండ కేంద్రంగా కాసాపురం, సంగమేశ్వరం, మహ్మదాపురం, విస్సన్నపల్లి, బాగోత్‌పల్లి, కుందారం, పాల్వంచ, దేవునిపల్లి వంటి నలభై గ్రామాలను పాలించారు.

19వ శతాబ్దంలో ఈ సంస్థానపు సంవత్సర ఆదాయం రెండు లక్షల రూపాయలు. అందుకే దోమకొండ కోశాగారానికి కాపలాగా ఇరవై మంది అరబ్బులు ఉండేవారట. వీరు రెడ్డిదొరలైనప్పటికీ నిజాం ప్రభువులు వీరికి రావుబహద్దూర్ అనే బిరుదు ఇవ్వడంతో కొంతమంది పాలకులు పేరు చివర రావు అన్న పేరుతో చలామణీ అయ్యారు.

1636లో అబ్దుల్ హుస్సేన్ కుతుబ్ షా కామారెడ్డికి ఈ సంస్థానాన్ని ఇచ్చాడు. ఈ ప్రాంతంలోని అనేక గ్రామాలు వారి వంశీయుల పేర్లయిన కామారెడ్డి, సంగారెడ్డి, ఎల్లారెడ్డి, మాచారెడ్డి, సదాశివనగర్, పద్మాజివాడి, తుక్కోజివాడి, తిమ్మోజివాడిల మీదనే వెలిశాయి.

ఈ వంశానికి చెందిన రాజన్న చౌదరి 1760 కాలంలో రాజధానిని బిక్కనవోలు నుండి కామారెడ్డిపేటకు, ఇతని కుమారుదు రాజేశ్వరరావు కాలంలో కామారెడ్డి పేట నుండి దోమకొండకు మారినది. అప్పటి నుండి దోమకొండ సంస్థానంగా ప్రసిద్ధి చెందింది. %ళ2ఠ% సంస్థానంలోని కట్టడాలు శిల్పకళా సంపదను సాక్షాత్కరిస్తాయి.

కోట, అద్దాల బంగళా, రాజుగారి భనాలు, అశ్వగజ శాలలు, కుడ్యాలు, బురుజులు, కందకం పర్యాటకులకు ప్రధాన ఆకర్షణ. ఈ అద్దాల మేడలోనే కామినేని వంశీయులు సాంస్కృతిక కార్యక్రమాలు జరిపించేవారు. పురావస్తుశాఖ ఆధ్వర్యంలో పునర్నిర్మాణ పనులు జరగడంతో చారిత్రక సంపదను



కాపాడుకున్నట్లయింది.

## కామినేని వంశం

కామినేని వంశానికి ఆద్యుడైన కామినేని చౌదరి తరువాత 15వ తరానికి చెందిన ఉమాపతిరావుకు రామేశ్వరరావు, రామచంద్రరావు, రాజేశ్వరరావు, సోమేశ్వరరావు, రాఘవేంద్రరావు అనే అయిదుగురు సంతానం. ఇందులో సోమేశ్వరరావుకు రెండవ ఉమాపతిరావు, అన్నారెడ్డి, రాజేశ్వరరావు అనే కొడుకులు కలిగారు.

ఇందులో రెండవ ఉమాపతిరావుకు మూడవ రాజేశ్వరరావు, రామచంద్రరావు, వెంకటేశ్వరరావు అనే పుత్రులు కలిగారు. మరోవైపు రాజేశ్వరరావుకు రామేశ్వరరావు అనే ఏకైక కొడుకు కలిగాడు.

రాజా రాజేశ్వరరావు దాదాపు 30 సంవత్సరాలు ఈ సంస్థానాన్ని పాలించాడు. అతడి సోదరుడైన రాజా రామచంద్రరావు ఎక్కువ కాలం పరిపాలించలేకపోయాడు. మూడవవాడైన వెంకటేశ్వరరావును రాఘవేంద్రరావు కొడుకైన సదాశివరెడ్డి దత్తత తీసుకోవడంతో, రామచంద్రరావు తరువాత సంస్థానాధికారం గురించి సోమేశ్వరరావుతో గొడవలు ఆరంభమై కోర్టు వరకు వెళ్లాయి.

కోర్టు తీర్పు ప్రకారం సోమేశ్వరరావుకు పరిపాలనాధికారం లభించింది కానీ ఆయన కూడా ఎక్కువ కాలం అధికారం చేయలేకపోయాడు.

ఓ రోజు గంగిరెద్దులవాడు అడుక్కోవడానికి గడీలోకి వచ్చి సోమేశ్వరరావు దొర దగ్గర రకరకాల విన్యాసాలు చేయించాడు. చివరగా అయ్యగారికి దండం పెట్టు అని ఎద్దుకు చెప్పగానే సోమేశ్వరరావు కాళ్ల దగ్గర ముందుకాళ్ళు వంచి దండం పెట్టే సమయంలో దాన్నోట్లోంచి కారిన సొంగ సోమేశ్వరరావు చేతులపై పడిందట.

అది సహించలేని సోమేశ్వరరావు ఆవేశంతో గంగిరెద్దులవాడ్ని కొట్టి చంపేశాడట. పెద్ద సంచలనం సృష్టించిన ఈ ఘటనతో ప్రభుత్వం అతడికి ఆరు సంవత్సరాలు హైదరాబాదు విడిచి వెళ్లరాదని శిక్ష విధించారని స్థానిక గ్రామస్తుల కథనం.

## దోమకొండ కోట

దోమకొండ కోటలోని వెంకటభవనం యొక్క ముందుభాగంలోని శిల్పకళ – అండకారపు పాలరాతి ఫలకంపై ఉర్దూలో, తెలుగులో వెంకటభవనం వ్రాసి ఉండటం గమనించవచ్చు.

దోమకొండ కోట (స్థానికులు దీన్ని దోమకొండ గడీ అని వ్యవహరిస్తారు) నలభై ఎకరాల విస్తీర్ణంలో చుట్టూ రాతి కట్టడంతో కూడిన ప్రహరీగోడతో పాటు బయటివైపు నుంచి శత్రువులు రాకుండా ఉండేందుకు నిజాం రాజుల కోటలాగా మొత్తం గోడ చుట్టూ అతి పెద్ద నీటి కందకం కూడా ఉన్నది. తెలంగాణ జిల్లాల్లోని మరే గడీ (సంస్థానాధీశుల మహల్లను గడీలంటారు. ఇవి నిజమైన కోటల్లాగా రక్షణకి కాక కేవలం అధికార ఠీవీని ప్రకటించే భవనాలు) చుట్టూ ఇలాంటి నీటి కందకం లేదు. కోటలో ప్రవేశించేందుకు పడమర వైపు ఒక పెద్ద కమాన్, తూర్పు వైపు మరొకటి ఉన్నాయి.

విశాలమైన ప్రాంగణం మధ్యలో సంస్థానాధీశుల ప్రధాన నివాసం వెంకట భవనం ఏపుగా పెరిగిన కొబ్బరిచెట్లు, పూలమొక్కల మధ్యన రాజసం ఉట్టిపడేలా కనిపిస్తుంది.

భవనం పైభాగంలోని పాలరాతి ఫలకంపై వెంకట భవనం అని తెలుగులో, ఉర్దూలో రాసి ఉంది. ఆ కాలంలోనే ఈ భవనంపై పిడుగులు పడకుండా నిరోధించే పరికరాన్ని (ఎర్తింగ్) బిగించారు.

కోట నలభై ఎకరాల చుట్టూ నీటి కందకంతో పాటు కామినేని వంశస్థులే ఎత్తయిన రాతి గోడను నిర్మించారనీ కొందరంటే, కాకతీయులు ఆ గోడను నిర్మించగా సంస్థానాధీశులు అందులో భవనాలు కట్టుకున్నారని కొందరంటారు.

కోటలోని మహదేవుని (శివుడు) ఆలయం ఉండడమే కాకతీయుల నిర్మించారనటానికి తార్కాణమని భావిస్తారు. దోమకొండ సంస్థానాధీశులు మొదట బికనూర్ (నిజామాబాద్ జిల్లా) సంస్థానాధిపతులనీ, బికనూర్ పక్కనే సైనికులు, కాశీ యాత్రికులు రాకపోకలు సాగించే 'దండు రాస్తా' ఉన్నందువల్ల ఇబ్బందిగా భావించి దోమకొండకు వచ్చారనీ, అప్పటికే దోమకొండలో కాకతీయులు ప్రహరీగోడ, మహదేవుని ఆలయం నిర్మించారనీ కొందరి అభిప్రాయం.

నగారా భవంతి - కోటలో నగారాను వినిపించడం కోసం ప్రత్యేకంగా ఒక భవంతిని నిర్మించారు. ఆ భవంతిపైన ఒక నీటి తొట్టెను ఏర్పరచి, దాంట్లో ఒక గిన్నెకి రంధ్రం చేసి ఉంచేవారట. తొట్టిలోని నీరు గిన్నెలోకి నిదానంగా చేరి మునిగిపోయేది.

దీని ఆధారంగా సమయాన్ని చెప్పేవారట. తెల్లవారు ఝామున నాలుగు గంటల నుండి నగారా మోగించేవారట. ఇది కూడా శుక్ర, ఆదివారాల్లో ప్రతి మూడు గంటలకొకసారి, మిగతా రోజుల్లో ఆరు నుండి పన్నెండు గంటలకొకసారి నగారా మోగించేవారట.

రాజ దర్బార్ - కోటలో నగారా భవంతికెదురుగా అతిపెద్ద రాతిగోడలు, వాటి చివర్లో ఎత్తయిన బురుజులు ఉన్నాయి. గోడకు ఉన్న అతి పెద్ద దర్వాజాకు శత్రువులు ఏనుగులపై వస్తే వాటిని అడ్డుకోవడానికి అనేకమైన ఇనుప శూలాలను బిగించారు. అలాగే దర్వాజాపైన గల రంధ్రాల్లోంచి సలసల కాగే నూనెను పోసే ఏర్పాటు కూడా చేసుకున్నారు.

దర్వాజా దాటి లోపలికి వెళ్తే వచ్చే అందమైన భవంతే రాజ దర్బారు. అందులోనే హరికథలు, పురాణాలు, కవితాగానాలు, నృత్యాలు రోజంతా జరిగేవట. ఆ భవంతిపైన దాసీలు నృత్యం చేయడానికి జిట్రేగి కట్టెలతో చేసిన వేదిక కూడా ఉంది. ఈ కోటలో కూడా దాసీ వ్యవస్థ

ఉండేదట. అద్దాల మేడ ముందు నీళ్లని ఎగజిమ్మే ఫౌంటెన్‌లను ఏర్పరిచారు. దీని పక్కనే రాణీమహలు ఉన్నప్పటికీ అది పూర్తిగా శిథిలమైపోయింది.

### కళాపోషణ

కామినేని వంశంలో అయిదవవాడైన మొదటి ఎల్లారెడ్డి కాలం నుండి సంస్థానంలో సాహితీ వికాసం జరిగింది. ఇతని కాలంలో సంస్థానంలో పలువురు కవులు ఉండేవారు. మొదటి ఎల్లారెడ్డి మనుమడైన రెండవ కాచిరెడ్డి కాలాన్ని సాహితీ స్వర్ణయుగంగా పేర్కొంటారు.

మూడవ కాచిరెడ్డి కుమారుడైన మల్లారెడ్డి స్వయంగా కవియే కాకుండా పద్మపురాణోపరి భాగాన్ని అనువదించారు. మల్లారెడ్డి సోదరుడైన


రెండవ ఎల్లారెడ్డి కూడా వాసిష్టము, లింగపురాణం అనే గ్రంథాలు రాసినట్టు చెబుతారు.

బహుభాషా విద్వాంసులైన మూడవ రాజేశ్వరరావు ఉర్దూ, పార్సీ, అరబ్బీ భాషల్లో చిరస్థాయిగా నిలిచే రచనలెన్నో చేశారు. ఈయన ఆధ్వర్యంలో పలు నిఘంటువులు, సంకలన గ్రంథాలు కూడా వెలువడ్డాయి.

## స్వాతంత్ర్యానంతరం

దోమకొండ సంస్థానాధీశుల పాలనకు మెచ్చి నైజాం రాజు హైదరాబాదులోని నాంపల్లి దగ్గర ఉమాబాగ్ అనే 30 ఎకరాలు ఇనాంగా ఇచ్చారు. సోమేశ్వరరావు పాలన సాగుతున్నప్పుడు తెలంగాణ భారత సమాఖ్యలో కలిసిపోవడంతో సంస్థానం రద్దయింది. దాంతో కామినేని వంశస్థులు హైదరాబాదులో స్థిరపడ్డారు.

1954 నుంచి ఆరేళ్లపాటు దోమకొండ కోటలో జనతా కాలేజీ నడిచింది. తర్వాత దాన్ని పాలెంకు తరలించారు. ❊




( 58 వ, పేజీ తరువాత )

భావించి జీవితాన్ని కర్పూరంగా కరిగించారు.

కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు దళితులకు న్యాయం జరగటం లేదని భావించి ఆ పార్టీ నుండి బయటకు వచ్చి సొంతంగా కమ్యూనిస్ట్ పార్టీని ఏర్పాటు చేసుకొని తిరిగి దానిని సి.పి.ఐ.(యం)లోనే విలీనం చేసి చివరి నిముషం వరకు కమ్యూనిస్టుగానే వున్నాడు.

బి.ఎన్. సంస్కరణవాదిగా కూడ ప్రసిద్ధుడు. వితంతువు సరోజినిని పెండ్లి చేసుకున్నాడు. తన సొంత భూమిని పేదలకు పంచాడు.

తోబుట్టువులంతా పోరాటయోధులే. దాయం శశిరేఖ, మల్లుస్వరాజ్యం, సరస్వతి, కుశలవరెడ్డి ఉద్యమాలలో ఉన్నారు. శిక్షలు అనుభవించారు. తెలంగాణా చరిత్రలో ఏడు దశాబ్దాలు బి.ఎన్. నిర్వహించిన పాత్ర అజరామరం.

రైతులు, భూమి, వ్యవసాయ కూలీలు, బి.ఎన్.కు ప్రాణం. భూస్వాముల బానిసతనాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. నిజాం ప్రభుత్వాన్ని, రజాకార్లను, నిజాం పోలీసులను ఎప్పుడూ ఎదిరిస్తూనే జీవించాడు. భూమి, భుక్తి కోసం జరిగిన తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచం గర్వించదగ్గ పెద్ద ప్రజాయుద్ధం.

రెండువందల ఎకరాల కామందుల ఇంట పుట్టినా భూస్వామిక వ్యవస నుంచి, వెట్టినుంచి సమాజాన్ని విముక్తం చేయటానికి తుపాకీ పట్టి అగ్రభాగాన నిలిచిన బి.ఎన్. రాజకీయ స్ఫూర్తి, పోరాట స్ఫూర్తి, నిరాడంబరత, నిస్వార్థ జీవనం, అంకిత భావం నేటి తరానికి మార్గదర్శకం. ఇట్టి రెడ్డి యోధుని చరిత్ర సువరాక్షరాలతో లిఖించవలసిందే. ❊

# రెడ్డి జాగృతి – చందా వివరాలు

రెడ్డి సామాజిక వర్గానికి చారిత్రక, వర్తమాన విషయాలకు... రాబోవు భవిష్యత్తుకు ఉపయోగపడే సమాచార వారధి...లాభాపేక్షను పక్కన పెట్టి రెడ్ల ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటుతూనే, మన రెడ్ల అభివృద్ధికి దోహదమయ్యే ప్రతి అంశాన్ని సృజిస్తూ...మీ ఇంట అడుగుపెట్టిన రెడ్డి జాగృతి మానస పుత్రిక మన రెడ్డి జాగృతి. మీకు చేరువ అవుతున్న రెడ్డి తేజం పత్రిక చందాదారులుగా చేరండి. చేర్పించండి. రెడ్ల ఐక్యతను చాటుకుందాం.

1 సంవత్సరం – రూ. 400/– 3 సంవత్సరాలు – రూ. 1000/–(పోస్టల్ ఛార్జీలు )

మరింత సమాచారం కోసం సంప్రదించండి. ఫోన్ : 9533099999 వాట్సాప్ : 9290906777

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు : REDDY JAGRUTHI SEVA SANGAM

A/C No : 0439104000126090, IFSC Code : IBKL0000439

ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా, మనీ ట్రాన్స్‌ఫర్ యాప్ ద్వారా కూడా చందాదారులుగా చేరవచ్చు. మా గూగుల్‌పే ద్వారా 93909 06777 కి చందా పంపించిన తరువాత, ఆ స్క్రీన్‌షాట్‌తో సహా, మీ పూర్తి పోస్టల్ చిరునామాను టైప్ చేసి 9290906777 కి పంపగలరు. ❈

# రచనలకు ఆహ్వానం :

రెడ్ల సామాజిక, సాహిత్య, చారిత్రక, వారసత్వ సంపదల గురించిన ప్రతీ అంశాన్ని ప్రాంతీయ, రాజకీయ, భౌగోళిక అంశాలకు అతీతంగా ఉన్న రెడ్డి బంధువులకు చేరవేసేందుకు వస్తున్న “ రెడ్డి జాగృతి ” మాసపత్రిక రచనలకు ఇదే మా ఆహ్వానం.

## రచయితలకు సూచనలు :

1. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రచనలు, ప్రస్తుత, చారిత్రక అంశాలను ప్రతిబింబించే విధంగా ఇతివృత్తం ఉండాలి. మరి ఏ ఇతర వర్గాన్ని కించపరచకుండా...అగౌరవ పదాలను ఉపయోగించకుండా ఉండాలి.


2. మీ స్వంత రచన అని హామీ పత్రాన్ని మీ రచనతో పాటు జతపరచాలి. ఇతివృత్తం...తక్కువ నిడివిలో, ఎక్కువ అంశాన్ని చెప్పే విధంగా ఉండాలి.

3. రెడ్డి సామాజిక వర్గానికి నవఉత్తేజాన్ని కలిగించే విధంగా రచనలు ఉండాలి. యువతకు దారిచూపే విధంగా ఉండాలి. ఎటువంటి నెగటివ్ కోణాలను, నిరుత్సాహపరచే విధంగా ఉండే రచనలు స్వీకరించబడవు.


4. ఇంతకు ముందు మీరు పంపిన రచనలు ఎక్కడా ప్రచురితం కానివై ఉండాలి. బ్లాగులు, వెబ్‌పేజీలు మినహాయింపు. రెడ్డి రచయితలు వ్రాసిన పాత సాహిత్యం, రెడ్డి చారిత్రక అంశాలతో సంబంధించిన స్థలాల గురించి మాకు తెలియజేయండి.

5. మీ రచనలు చేతిరాతతో, యూనికోడ్ ఫార్మేట్‌లో (ఫోన్ తెలుగు టైపింగ్), అనూస్క్రిప్ట్ మేనేజర్ (డీటీపీ ప్రతులు), పీడీఎఫ్, వర్డ్ ఫార్మేట్, పేపర్స్ అయితే స్కాన్ కాపీ ద్వారా...మా మెయిల్ ఐడీకి పంపవచ్చు. పరిశీలించిన తరువాత, ఎడిటర్ నిర్ణయం మేరకు ప్రచురింపబడుతాయి. ❈

మీ రచనలు పంపవలసిన మెయిల్ ఐడి : editorreddyjagruthi@gmail.com



# మహాప్రస్థానంలో
# మైలురాళ్లు




RNI No.TELTEL/2017/73529 REDDY JAGRUTHI Monthly, Postal Date : 14th & 15th Every Month, Publishing on Every Month 7th, Dec 2021

# తెలంగాణ రాష్ట్ర సమితి తరపున
# ఎమ్మెల్సీలుగా గెలుపొందిన రెడ్డి బంధువులకు


పాడి కౌశిక్ రెడ్డి


పారుపాటి వెంకట్రామా రెడ్డి


గుత్తా సుఖేందర్ రెడ్డి


కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి


పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి


పట్నం మహేందర్ రెడ్డి


మంకెన కోటి రెడ్డి


యాదవ రెడ్డి


కసిరెడ్డి నారాయణ రెడ్డి

## రెడ్డి జాగృతి
# శుభాభినందనలు



## బుట్టెంగారి మాధవ రెడ్డి
### రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు

Reddyjagruthi
www.reddyjagruthi.org.in reddyjagruthi9@gmail.com
Contact No. 95330 99999, WhatsApp No. 92909 06777